సంపుటి 59 సంచిక 138 మే 2021

పూని ఏదైనా ఒక మేలు చేసి జనులకు చూపవోయి



**పదకవితా పితామహుడు-అన్నమయ్య**

## విషయ సూచిక


**సంపాదకీయం – విజయ మాధవి గొల్లపూడి**......................................................................................1

సెక్రెటరీ రిపోర్ట్ – **అపర్ణ సుసర్ల**..... ......................................................................................................2


## శీర్షికలు


శ్రీమద్భగవద్గీత – రంగారావు పెయ్యేటి ..........................................................................................5

గృహలక్ష్మి పుట్టినరోజు - రంగారావు పెయ్యేటి ..........................................................................11

ధీరవీర వనిత- విజయ చావలి ........................................................................................................18

గోతిలో పడ్డ వరల్డ్ ఫేమస్ ఎన్నారై-చిట్టెన్ రాజు వంగూరి..............................................................21

కందిపప్పు కావాలా బాబూ!-కమల పరచ........................................................................................25

సంగీత నాదామృతం __ కృతి- డా.పద్మ మల్లెల............................................................................29

శిథిల నగరం – 2 - జి.వి.సోమనాధ శాస్త్రి.......................................................................................31

ఓ అమ్మకథ- శ్రీదేవి పెయ్యేటి ........................................................................................................38

మహిమ – డి. కామేశ్వరి...................................................................................................................47

పాట నేర్చుకుందామా/పాడుకుందామా..........................................................................................54

నల్లచీర – విజయ గొల్లపూడి...........................................................................................................55

బాలవాహిని .....................................................................................................................................59

మనసుకవి........................................................................................................................................61

Telugu Association Inc.
PO Box -1382, Parramatta, NSW 2124
ABN : 56 303 933 034
www.sydneytelugu.org
పూని ఏదైనా ఒక మేలు చేసి జనులకు చూపవోయి!

email: vahini@sydneytelugu.org

| ఎడిటర్ | అసోసియేట్ ఎడిటర్ | కో-ఆర్డినేటర్ |
|---|---|---|
| విజయ మాధవి గొల్లపూడి | సాయి లక్ష్మీనారాయణ గొల్లపూడి | ప్రసాద్ రాంబొట్ల |

# సంపాదకీయం

మే నెల తెలుగు వాహిని పాఠకులకు సవినయ నమస్సులతో మాసపత్రిక పఠనానికి ఆహ్వానం. తెలుగువారందరికీ గర్వకారణమైన శ్రీ త్యాగరాజస్వామివారు మరియు వాగ్గేయకారుడు అన్నమయ్య జయంతి వైశాఖమాసంలో విశేషం. అన్నమయ్య, శ్రీవేంకటేశ్వరుని బాలునిగా తన కుంచెలో సృష్టించిన బాపుగారి అపురూప కళాఖండాన్ని వాహిని ముఖచిత్రంగా అందిస్తున్నాము.

తెలుగు వనితా మండలి నిర్వహిస్తున్న బిగ్ మార్నింగ్ టీ ఆరోగ్యపరమైన విషయ సమాచారంతో, వైద్య నిపుణుల ప్రసంగాలతో, ఇంకా ఆకర్షణీయమైన అంశాలతో నిర్వహించనున్నారు. వివరాలు ముందు పేజీలో చూడండి.

మన ఆస్ట్రేలియాలో నిబంధనలు సడలించి, జనులంతా సామాన్య పరిస్థితికి తిరిగి వచ్చి ఊపిరి పీల్చుకుంటున్నారు. కానీ మరో ప్రక్క మాతృదేశమైన మన భారతదేశంలో కరోనా ఉధృతి తీవ్రంగా ప్రబలిపోతూండటం మన అందరినీ ఆందోళనకు గురి చేస్తోంది. లాక్ డౌన్ నిబంధనలతో పరిస్థితిని అదుపులోకి తేవడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది.

బాధాతప్తహృదయులు త్వరగా కోలుకోవాలని భగవంతుని ప్రార్థించడం తప్ప మరేమి చేయలేని నిస్సహాయ స్థితి.

శరీరంలో ఏ భాగానికి గాయమైనా వైద్యులు మందులు, శస్త్రచికిత్స ద్వారా నయం చేద్దామని ప్రయత్నిస్తారు. ఐతే మనస్సుకు గాయం తగిలితే అది అంత త్వరగా మానదు. ఎవరికి వారు మెదడుకు స్వయంగా ఆటో సజెషన్స్ ద్వారా బ్రెయిన్ కు ట్రైనింగ్ ఇచ్చుకోవాలి. ఇవి ఏ విశ్వవిద్యాలయాలలోను బోధించరు. శ్రీకృష్ణ భగవానుని భగవద్గీత జీవితంలో ప్రతి దశలోను ఎదురయ్యే సమస్యలకు సమాధానం ఇస్తుంది. కాని ఆ పవిత్ర గ్రంధాన్ని చదువుతూ నిత్యజీవితంలో ఆచరణలో పెట్టేవారు బహు కొద్దిమంది మాత్రమే. జీవితకాలంలో మెదడుకు పదును పెడుతూ, శక్తియుక్తులను పూర్తిగా వినియోగించుకోగలగటం సామాన్యమైన విషయం కాదు. టెక్నాలజీ ద్వారా సామాజిక మాధ్యమాలలో కుమ్మరించే అవసర, అనవసరమైన విషయాలు కలగలిపి, ఆ సమాచారాన్ని మెదడు ప్రోసెసింగ్ చేయలేక సగటు మనిషిని అయోమయంలో పడేస్తోంది. దానికి తోడు ప్రతి సెకనుకు వచ్చే నోటిఫికేషన్స్ సంఖ్య కూడా వందలు, వేలలోనే. ప్రపంచంలో ఈ సమస్య ఒక్క పెద్దలకే కాదు. పిల్లలు, యువత కూడా ఇదే బాటలో ప్రయాణిస్తున్నారు. టెక్నాలజీని, మెదడును సమన్వయం చేసుకుంటూ సరైన రీతిలో వినియోగించుకున్ననాడు సమయం భారం కాదు. ఆందోళనలు అధికం కావు.

వాహిని పత్రిక లో పుటలు తిరగేస్తూ ఉండండి. పూర్తిగా చదివి మీ స్పందనను తెలియచేయండి. మీరంతా ఆనందంగా, ఆహ్లాదంగా, సంతోషంగా ఉండాలని కోరుకుంటూ..................

**మీ శ్రేయోభిలాషి**

**విజయ గొల్లపూడి**

**0438293687**

**vahini@sydneytelugu.org**

## ఎక్జిక్యుటివ్ కమిటీ


ప్రెసిడెంట్: మధు బైరెడ్డి
0425 209 397


వైస్ ప్రెసిడెంట్: మోహన్ కుమార్ పరసు
0419 219 526


సెక్రెటరీ: : అపర్ణ సుసర్ల
0424 558 371


ట్రెసరర్: హరిబాబు కొల్లూరి
0425 291 032


కమిటీ మెంబర్: వీర్రాజు గున్నం
0431 714 501


కమిటీ మెంబర్: కామేశ్వరి ఉడత
0424 937 166


కమిటీ మెంబర్: ప్రసూన కంభంమెట్టు
0405 445 662

## సబ్ కమిటీలు


తెలుగు వాణి కన్వీనర్ :
రాజా తల్లాప్రగడ
0422 953 668


తెలుగు వాహిని ఎడిటర్:
విజయ గొల్లపూడి 0438 293 687


తెలుగు బడి కోఆర్డినేటర్
రావు పెద్దాడ 0456 226 000


వనితా మండలి కోఆర్డినేటర్
శోభ వెన్నలకంటి - 8901 3636


వెబ్ అడ్మిన్ : అపర్ణ సుసర్ల
0424 558 371


సిడ్నీ తెలుగు సీనియర్స్ కోఆర్డినేటర్
రవి సీతంరాజు

## ఆఫీసర్స్


మూర్తి పోతుకూచి-రిటర్నింగ్ ఆఫీసర్


ఆడిటర్
మధు వెన్నెలకంటి


పబ్లిక్ ఆఫీసర్
రవి సీతంరాజు

# SECRETARY REPORT

Dear Members,

A very warm Greetings from EC!
The crisis in India and the devastating scenes we see unfolding daily are unsettling and depressing. Our thoughts are with our community members who lost near and dear ones due to COVID-19.

A big thank you to all the committee members and volunteers for helping at the Ugadi 2021 event. A great deal of effort and time is involved in organising STA events so please show your community spirit, enthusiasm, and support by coming along to the events!

Due to COVID restrictions we could accommodate only 200 guests for the event. We followed a stringent covid safety plan. Due to overseas travel restrictions, we could not invite any overseas artists but, we took this opportunity to explore local talents and engaged with local performing arts schools to showcase music, dance and drama.

The EC has been working closely with sub-committees and the summary of activities are shared below:

- Telugu Seniors Group has organised a discussion on "Housing for Retirement "on 1 May 2021.The session was well organised by Telugu Seniors team lead by Dr. Ravi Seethamraju. The session was extremely useful in terms of establishing the key objectives of the Telugu Seniors group and the future activities to be undertaken.

- STA Vanitha Mandali and Executive team are closely monitoring the NSW COVID restrictions and public health guidelines issued by the NSW Government.
  If the COVID restrictions continue and does not permit us to hold an On-Premise event, then the Team are all prepared to transition the NSW Cancer Council Fundraising event (Australia's Biggest Morning Tea) to "PLAN B" that will be a Virtual Event on Sunday 23 May 2021.

- Telugu Badi is organising 'Schools Annual Day' on 27 Jun 2021 at Durga Devi Temple Auditorium.

- STA EC team are organising a Youth Networking Session in August, the details of the event will be shared soon.

EC welcomes the life members to our STA family.

Ms.Samhitha Thommandru
Mr.Sundeep Garla
Mrs.Sunitha Anugu
Dr. Krishna Tallapragada
Mr. Rao Abhineni
Mr.Teja Cherukuri
Mr.Kushal Alavelu
Mr.Sumanth Devathi
Mr.Krishna Teja Motamarri
Ms.Suchithra Varadaraju
Ms.Sreelekha Varadaraju

We are grateful to all our sponsors for the continued support during these pandemic times and looking forward to the same support in future.

Best Regards,
Aparna Susarla,
Secretary Sydney Telugu Association.


తెలుగు అసోసియేషన్
సిడ్నీ ఆస్ట్రేలియా
Ugadi Vedukalu 2021
Telugu New Year Celebrations on 18 Apr 2021 at Rosellea Community Hall, NSW.
-Telugu Association Inc.
WEL-COME

**Vahini**

**వాహినికి మీ రచనలు పంపడానికి, సూచనలు, స్పందనలు తెలుపడానికి మీరు పంపవలసిన మా చిరునామా - vahini@sydneytelugu.org**

Newsletter of Telugu Association Inc., Sydney published in

*Telugu*,

The second largest language spoken in India

Please visit sydneytelugu.org and subscribe to Vahini monthly magazine to receive by e-mail.

❖❖❖❖❖

**విజ్ఞప్తి**

మీ శీర్షికలు, వాణిజ్య ప్రకటనలు వాహిని పత్రికలో ప్రచురించడానికి, విజయ మాధవి గొల్లపూడి vahini@sydneytelugu.org ద్వారా సంప్రదించగలరు. మీ ప్రచురణలు ప్రతి నెల 25వ తారీఖు లోపల పంపవలసినదిగా విజ్ఞప్తి. మీ రచనలతో పాటు ధ్రువీకరణ పత్రము, వాహినిలో ప్రచురించుటకు అంగీకార పత్రము జతపరచగలరు.

Disclaimer: It may be that this magazine uses some freely available content and material from web purely for informative purposes.

❖❖❖❖❖

భాష్యం: శ్రీ పెయ్యేటి రంగారావు, హైద్రాబాద్



**అథ ద్వితీయోధ్యాయః - సాంఖ్యయోగః**

(రెండవ అధ్యాయము - సాంఖ్యయోగము)

36.

అవాచ్యవాదాంశ్చ బహూన్ వదిష్యంతి తవాహితాః |

నిందంతస్తవ సామర్థ్యం తతో దుఃఖతరం ను కిమ్ || 36 ||

తవ = నీ యొక్క

అహితాః = శత్రువులు

తవ = నీ

సామర్థ్యమ్ = సామర్థ్యమును

నిందంతః = నిందించుచు

బహూన్ = అనేకములైన

అవాచ్యవాదాన్ = అనరాని మాటలను గూడ

వదిష్యంతి = పలికెదరు.

తతః = అంతకంటెను

దుఃఖతరమ్ = అధికమైన దుఃఖము

కిమ్, ను = ఇంక ఏమి యుండును?

ఓ అర్జునా! నీ శత్రువులు నీ శక్తిసామర్థ్యాలను నిందిస్తూ, నిన్ను గురించి అనేకమైన అనరాని మాటలను అంటారు. అంతకంటే విచారకరమైన విషయమేముంటుంది?

అపకీర్తి అన్నింటికంటె ఎక్కువ దుఃఖాన్ని కలిగిస్తుంది. (ఆత్మీయుల వియోగం దుఃఖాన్ని కలిగిస్తుంది. అంతకన్న ఆకలిబాధ ఎక్కువ దుఃఖాన్ని కలిగిస్తుంది. దానికన్న అపకీర్తి మిక్కిలి దుఃఖాన్ని కలిగిస్తుంది.) అందువల్ల నీవు ఇటువంటి యోచనలు మానుకొని యుద్ధానికి సన్నద్ధుడవు కావాలి సుమా అని శ్రీకృష్ణపరమాత్మ అర్జునునికి బోధిస్తున్నాడు.

ఓం నమో భగవతే వాసుదేవాయ!

37.

హతో వా ప్రాప్స్యసి స్వర్గం జిత్వా వా భోక్ష్యసే మహీమ్ |

తస్మాదుత్తిష్ఠ కౌంతేయ యుద్ధాయ కృతనిశ్చయః || 37 ||

వా = ఒకవేళ

హతః = (నీవు) చంపబడినచో

స్వర్గమ్ = స్వర్గమును

ప్రాప్స్యసి = పొందగలవు.

వా = లేక (అట్లుగాక)

జిత్వా = (నీవు యుద్ధమున) గెలిచినచో

మహీమ్ = భూమండల రాజ్యమును

భోక్ష్యసే = అనుభవించెదవు.

తస్మాత్ = అందువలన

కౌంతేయ = ఓ కుంతీకుమారా (అర్జునా)

యుద్ధాయ = యుద్ధము చేయుట కొఱకు

కృతనిశ్చయః = తిరుగులేని నిశ్చయము కలవాడవై

ఉత్తిష్ఠ = లెమ్ము.

ఓ అర్జునా! ఒకవేళ రణరంగమునందు నీవు నిహతుడవైనచో స్వర్గమును పొందెదవు. అట్లుకాక గెలిచినచో నీవు ఈ ధరిత్రిపై రాజ్యభోగములను అనుభవింప గలవు. కనుక దృఢనిశ్చయముతో యుద్ధము చేయుటకు లేచిరమ్ము.

కౌంతేయ అన్న సంబోధన వలన, నీవు గొప్పవంశములో జన్మించినవాడవు, యుద్ధానికి సన్నద్ధుడవై వచ్చిన క్షత్రియుడవు. అటువంటిది ఇప్పుడు నీ స్వధర్మమైన క్షాత్రధర్మాన్ని నిర్వర్తించకుండా, యుద్ధం చెయ్యలేనడం సమంజసం కాదు సుమా! అని హెచ్చరించినట్లయింది.

యుద్ధమునందు మరణించిన వానికే స్వర్గప్రాప్తి శ్రూయమాణ మగుట జేసి జయించి జీవించియున్న వానికి స్వర్గాదులు లేవను శంకను 'హతో వా' అను శ్లోకముచే తొలగించుచున్నాడు. యుద్ధమునందు మృతునకు స్వారాజ్యము (స్వర్గలోకపు దొరతనము), జీవించియున్న వానికి సామ్రాజ్యము ప్రాప్తించును. కాన నుభయథా ఫలప్రాప్తి యగునని అర్థము.

ఈ శ్లోకంలోని అంతరార్థాన్ని పరిశీలిద్దాము. అవిద్యతో (మాయతో) చేసే యుద్ధంలో, ఆత్మానాత్మ సంగ్రామంలో సాధకుడు విజయాన్ని పొందినట్లయితే మోక్షాన్ని పొందగలడు. అట్లా కాక, ఆధ్యాత్మిక సాధన పూర్తి కాకముందే ముముక్షువుకు ఒకవేళ మరణం సంభవించినట్లయితె, ఉత్తమగతిని పొంది, సుఖాలను అనుభవించి, తిరిగి భూలోకంలో ఉత్తమమైన జన్మను పొంది,

తాను ఇదివరకు అసంపూర్తిగా వదిలిపేసిన సాధనను తిరిగి కొనసాగించగలడు.  అందువలన ముముక్షువు కృతనిశ్చయంతో తన సాధనను కొనసాగించాలి.

38.

సుఖదుఃఖే సమే కృత్వా లాభాలాభౌ జయాజయౌ |

తతో యుద్ధాయ యుజ్యస్వ నైవం పాపమవాప్స్యసి || 38 ||

జయాజయౌ = జయాపజయములను

లాభాలాభౌ =లాభనష్టములను

సుఖదుఃఖే = సుఖదుఃఖములను

సమే = సమనమైన వానిగా

కృత్వా = భావించి

తతః = అనంతరము

యుద్ధాయ = యుద్ధము (చేయుట) కొఱకై

యుజ్యస్వ = సన్నద్ధుడవు కమ్ము.

ఏవమ్ = ఈ విధముగా (యుద్ధము చేయుట వలన)

పాపమ్ = పాపమును

న, అవాప్స్యసి = (నీవు) పొందసే పొందవు.

జయాపజయములను, లాభనష్టములను, సుఖదుఃఖములను సమానముగా భావించి, యుద్ధసన్నద్ధుడవు కమ్ము.  అప్పుడు నీకు పాపములు అంటనే అంటవు.

సమబుద్ధితో కర్మలనాచరించినట్లయితే వాటి తాలూకు పుణ్యపాపాలు అంటవు.  తతో యుద్ధాయ యుజ్యస్వ అని పరమాత్మ సెలవిచ్చారు.  అంటే ఆ తర్వాత యుద్ధము చేయుము అని.  అంటే సుఖదుఃఖాదులందు సమదృష్టిని అలవర్చుకున్న తర్వాత అని అర్థం.

'అర్జునా!  సుఖమునందును, తత్కారణమగు లాభమునందును, తత్కారణమగు జయమునందును రాగమును చేయక, అదే విధమున దుఃఖమునందును, తత్కారణమగు అలాభమునందును, తద్ధేతువగు పరాజయము నందును ద్వేషమును చేయక యుద్ధము కొఱకు సన్నద్ధుడవగుము.  ఈ విధమున సుఖకామనను, దుఃఖనివృత్తి కామనను విడచి, స్వధర్మము అనెడి బుద్ధిచే యుద్ధము చేయు నీవు గురుబ్రాహ్మణాది వధ నిమిత్తమగు పాపమును, నిత్యకర్మను చేయకపోవుట వలన ప్రాప్తించెడి పాపమును పొందవు.  ఎవడు యుద్ధమును ఫలకామనచే నాచరించునో వాడు గురుబ్రాహ్మణవధ వలన పాపమును పొందును.

యుద్ధము, ప్రజాపాలనము, దానము - వీనిని కోరికతో ఆచరించినట్లయితే అవి స్వర్గాదిఫలాలను ఇస్తాయి.  కోరికలు లేకుండా ఆచరించినట్లయితే చిత్తశుద్ధిని కలిగిస్తాయి.  అందువలన అర్జునా!  నీవు మనసులో ఏ కోరికలు లేకుండా, ఈశ్వరార్పణబుద్ధితో ఈ యుద్ధాన్ని చెయ్యి.'

39.

ఏషా తేఽ భిహిత సాంఖ్యే బుద్ధిర్యోగే త్విమాం శృణు |

బుద్ధ్యా యుక్తో యయా పార్థ కర్మబంధం ప్రహాస్యసి || 39 ||

పార్థ! = ఓ అర్జునా!

ఏషా. బుద్ధిః = ఈ సమత్వబుద్ధి

తే = నీకు

సాంఖ్యే = జ్ఞానయోగ విషయమునందు

అభిహితా = చెప్పబడినది.

తు ఇమామ్ = అయితే దీనిని

యోగే = కర్మయోగ విషయముననూ

శృణు = వినుము

యయా = ఏ (ఆ)

బుద్ధ్యా = బుద్ధితో

యుక్తః = కూడినవాడవై

కర్మబంధమ్ = కర్మబంధమును

ప్రహాస్యసి = పారద్రోలగలవు.

ఓ పార్థా! ఈ (సమత్వ) బుద్ధిని ఇంతవఱకును జ్ఞానయోగదృష్టితో తెల్పితిని. ఇప్పుడు దానినే కర్మయోగదృష్టితో వివరించెదను. వినుము. దానిని ఆకళింపు చేసికొని ఆచరించినచో కర్మబంధముల నుండి నీవు విముక్తుడవయ్యెదవు.

కర్మ చేసినా బంధింపబడకుండా వుండాలంటే ఆ కర్మ ఎలా చెయ్యాలో దానిని గూర్చిన వివేకం అవసరం. ఆ వివేకాన్నే ఈ శ్లోకంలో 'బుద్ధి' అని చెప్పడం జరిగింది. అటువంటి బుద్ధితో గనక కర్మను ఆచరించినట్లయితే కర్మబంధంలో జీవుడు తగులుకోడు. ఆ బుద్ధి గురించే ఇప్పుడు పరమాత్మ చెప్పబోతున్నాడు.

యోగే అన్నాడు. అంటే చిత్తవృత్తినిరోధమని అర్థం కాదు. యోగం రెండు రకాలు. ఒకటి ఈశ్వరార్పణముగ కర్మలనాచరించడం. రెండవది సమాధి. ఈ రెండు చిత్తశుద్ధిద్వారమున జ్ఞానప్రాప్త్యుపాయములు. అట్టి జ్ఞానప్రాప్త్యుపాయమగు కర్మయోగము యొక్కయు, సమాధియోగము యొక్కయు బుద్ధి గురించి చెప్పబోతున్నాడు.

కర్మయోగమనగా ఈశ్వరార్పణముగ జేయు కర్మలయొక్క అనుష్ఠానము. అట్టి కర్మయోగము వలన ఈశ్వరానుగ్రహము ప్రవృద్ధమై దానివలన జ్ఞానము కలిగి జ్ఞానము వలన కర్మబంధమునకు కారణమగు అజ్ఞానము తొలగి కర్మబంధము నుండి విముక్తుడగునని యాశయము.

'ఏషా', 'న త్వేవాహం' అను శ్లోకములు మొదలు ఇరువదియొక్క శ్లోకముచే నీకొఱకభిహితమగు 'సాంఖ్యే = సమ్యక్ ఖ్యాయతే సర్వోపాధిశూన్యతయా ప్రతిపాద్యతే పరమాత్మ తత్త్వమనయేతి సాంఖ్యోపనిషత్; తయైవ తాత్పర్యపరిసమాప్త్యా ప్రతిపాద్యతే య స్స స్సాంఖ్య ఔపనిషదః పురుషః' - ఏ యుపనిషత్తుచే లెస్సగ సర్వోపాధిశూన్యమగు పరమాత్మ తత్త్వము చెప్పబడునో యట్టి యుపనిషత్తు 'సంఖ్యా' అని యనబడును. అట్టి యుపనిషత్తుచే తాత్పర్యపరిసమాప్తిద్వారమున నెవడు చెప్పబడునో, అట్టి యుపనిషత్ప్రతిపాద్యుడగు పురుషుడు సాంఖ్యుడనబడును. అట్టి పరమాత్మమాత్రవిషయకము, సర్వానర్థనివృత్తి కారణము నగు జ్ఞానము నీ కొఱకు నాచే జెప్పబడెను.

40.

నేహాభిక్రమనాశోఽస్తి ప్రత్యవాయో న విద్యతే |

స్వల్పమప్యస్య ధర్మస్య త్రాయతే మహతో భయాత్ || 40 ||

ఇహ = ఈ కర్మయోగము నందు

అభిక్రమనాశః = ఆరంభ (బీజ) నాశము

న, అస్తి = ఉండదు.

ప్రత్యవాయః = (మఱియు దీనికి) విపరీత ఫలరూప దోషము గూడ

న, విద్యతే = (ఏ మాత్రము) వుండదు.

అస్య = ఈ (కర్మయోగ రూపమైన)

ధర్మస్య = ధర్మము యొక్క

స్వల్పమ్, అపి = ఏ కొంచెము సాధన యైనను

మహతః భయాత్ = (జన్మమృత్యురూపమైన) గొప్ప భయము నుండి

త్రాయతే = కాపాడును.

ఈ (నిష్కామ) కర్మయోగమును ప్రారంభించినచో దీనికి ఎన్నటికిని బీజనాశము లేదు. దీనికి విపరీత ఫలితములే యుండవు. పైగా ఈ (నిష్కామ) కర్మయోగమును ఏ కొంచెము సాధన చేసినను అది జన్మమృత్యురూప మహాభయము నుండి కాపాడును.

ఈ కర్మయోగము ప్రారంభింపబడినది నిష్ఫలమెన్నటికిని కానేరదు. పూర్తి యగుటకు ముందుగా ఏ కారణము చేతనైనను మధ్యలో నిలచిపోయినను దోషము లేదు. ఈ కర్మయోగానుష్ఠానమను ధర్మము ఒకింతైనను గొప్పదైన (జననమరణ ప్రవాహరూపమైన) సంసారభయమునుండి రక్షించుచున్నది.

'త్రాయతే మహతో భయాత్' వివేకముతో కూడిన ఈ నిష్కామకర్మయోగము కొద్దిగా ఆచరించినను జననమరణరూప సంసారభయము నుండి రక్షించును.

కర్మయోగము వలన జ్ఞానము, జ్ఞానము వలన మోక్షము ప్రాప్తించును.

ఓం నమో భగవతే వాసుదేవాయ!

❖❖❖❖❖

**Sydney Telugu Seniors Event**









❖❖❖❖❖

Telugu Association Inc.

# VANITHA MANDALI

## HOSTING

## NSW CANCER COUNCIL FUNDRAISING EVENT

Australia's BIGGEST MORNING TEA

# Sunday, May 23 2021

## Roselea Community Hall

## 10.30 AM - 4.00 PM

https://www.biggestmorningtea.com.au/fundraisers/STAVanitha/nsw

## BUY TICKETS WITH BANK TRANSFER

FAMILY OF 4- $50
CHILDREN (UNDER 5YRS FREE)
ADULT: $15 (18+)
CHILD: $10

ACCOUNT NAME: TELUGU ASSOCIATION INCORPORATED
BANK NAME: COMMONWEALTH BANK OF AUSTRALIA
BRANCH-BSB: 062 223
ACCOUNT NUMBER: 1120 7061
PAYMENT DESCRIPTION : VMCC2021

## For more details Contact Us

SHOBA VENNELAKANTI
CO-ORDINATOR
0409420097
VANITHA@SYDNEYTELUGU.ORG

APARNA SUSARLA
SECRETARY
0424558371
SECRETARY@SYDNEYTELUGU.ORG

## VM TEAM

| | | | | |
|---|---|---|---|---|
| Vani Motamarri 0418184111 | Neeraja Namburi 0406284318 | Jyothi Voleti 0411 887 462 | Sasikala Raghavulu 0413328763 | Susheela Ayalasomayajula 0423684465 |
| Lakshmi Theertham 0402345007 | Sangita Sagi 0421640719 | Malathi Pola 0469304247 | Latha Paramatmuni 0402356505 | EC@SYDNEYTELUGU.ORG |

DO IT FOR CANCER

EVERY DOLLAR RAISED HELPS SUPPORT THOSE IMPACTED BY CANCER

STA Vanitha
*Royal Tea Member*

# గృహలక్ష్మి పుట్టినరోజు

శ్రీ పెయ్యేటి రంగారావు, హైద్రాబాద్

ఉదయం అయిదుగంటలయింది. ఇంకా తెల్లవారలేదు. బాగా చలిగా వుంది. కామేశ్వరి లేచి మంగళసూత్రాలు కళ్లకద్దుకుంది. ఏమిటో! యుగయుగాలుగా, తరతరాలుగా ఒక స్త్రీ నుంచి మరొక స్త్రీకి అంటుకున్న పాతివ్రత్యవిశేషం ఇది. లేవగానే భారతదేశంలోని ప్రతి సుమంగళి అసంకల్పితంగా, అనాలోచితంగా చేసే సంప్రదాయబద్ధమైన పని ఇది. కామేశ్వరికి నవ్వు వచ్చింది. 'మనం లేవగానే మొగుళ్ళ పాదాలకు మొక్కాలి. తాళిబొట్లు కళ్ళకద్దుకోవాలి. వరలక్ష్మీవ్రతాలు చెయ్యాలి. శ్రావణమంగళవారాలు, నోములు సంవత్సరాల తరబడి నోచుకుంటూ వుండాలి. ఇంకా చాలా వ్రతాలు, నోములు చేసుకుంటూ వుండాలి. వాటి పరమార్థం జన్మరాహిత్యం కలగాలని కాని, మోక్షం లభించాలని కాదు. మనకి జీవితాలలో ఒకటే కోరిక వుండాలి. అది ఐదవతనం!! మొగుళ్ళు దీర్ఘాయురారోగ్యాలతో విలసిల్లాలి. లేకపోతే మన బ్రతుకులకి పట్టుచీరలుండవు, పేరంటాలుండవు, ఆఖరికి మొహాలకి బొట్లు కూడా వుండవు."

కామేశ్వరికి ఒళ్ళంతా నెప్పులుగా వుంది. రాత్రి అసలు సరిగా నిద్ర పోలేదు. కాని తనకోసం ఉదయం వాయిదా పడదుగా! తెల్లారిపోతోంది. లేవాలి! లేచి తీరాలి! తను లేవకపోతే ఎవరికీ తెల్లవారదు. ఈ గృహసీమకు తాను, తాను మాత్రమే 'కోడి, కుంపటి!'.

అలా ఆలోచించుకుంటూంటే, చటుక్కున ఒక దారుణమైన నిజం గొంతుకడ్డం పడింది. ఏమిటది? కామేశ్వరికి ఆ రోజు చాలా భయంకరమైన రోజని గుర్తుకు వచ్చింది. గుండె గుభేలుమంది! "శ్రీరామచంద్రా! మా మొహాలకి ఇలాంటి పండగని ఎందుకు ఏర్పాటు చేసావయ్యా?" కామేశ్వరికి నవ్వు వచ్చింది. మళ్ళీ ఒక మగమహారాజునే తను వేడుకుంటోంది! అవును, ఆయననే వేడుకోవాలి! సీతమ్మతల్లిని వేడుకుంటే ఉపయోగమేముంటుంది? నగా నట్రా విసర్జించి, నారచీరలు కట్టుకుని వనవాసానికి పొమ్మని సలహా ఇస్తుంది! అసలు మనం ఎప్పుడూ అనసూయ, అరుంధతి, సుమతి, స్వాహాదేవి వంటి మహాపతివ్రతల అడుగుజాడలలోనే నడవాలి! స్వాహాదేవి! ఎంత గొప్ప నారీమణి! ఋషులు యజ్ఞం చేస్తుంటే వారి భార్యలను చూసి తన భర్త అయిన అగ్నిదేవుడు మోహించాడు. అందువలన ఆయన కోరిక తీర్చడం తన ధర్మం కనుక, ఆవిడ ఒక్కరిని మాత్రం వదిలి (ఆవిడ పతివ్రతలలో మళ్ళీ మహాపతివ్రత అట! అందుకని ఆవిడ జోలికి వెళ్ళకూడదట!) మిగిలిన అందరి రూపాలను ధరించి, తన భర్తను సంతృప్తి పరచిందట! ఆహా! స్వాహా! నీ జన్మ ధన్యం తల్లీ! అలాగే సతీ సుమతి.......!! ఎంత గొప్ప పతివ్రత! కుష్ఠురోగి అయిన భర్తని బండిమీద కూర్చోపెట్టి లాక్కుంటూ ఇంకో స్త్రీ దగ్గరకు తీసుకు వెళ్ళింది!"

కామేశ్వరికి చికాకేసింది. ఏమిటి, పొద్దున్నే తన ఆలోచనలు ఇలా పెడదార్లు తొక్కుతున్నాయి? "రామచంద్రా! నన్ను క్షమించు తండ్రీ! శ్రీరామ, శ్రీరామ, శ్రీరామ!"

************

కామేశ్వరికి తన ప్రతి పుట్టినరోజు ఎలా గడుస్తుందో గుర్తుకు వచ్చింది.........................

ఇప్పటికే చాలా ఆలస్యమై పోయింది. గబగబా రెండు చెంబుల నీళ్ళలో మునిగి, స్టౌ వెలిగించి, కాస్త ఉప్మాయో, ఇడ్లీలో రెడీ చెయ్యాలి. ఫిల్టర్ లో కాఫీ డికాక్షన్ రెడీ చెయ్యాలి. ఫ్రిజ్ లోంచి పాలపేకెట్టుని తీసి, దానిలో తన మగమహారాజును ఊహించుకుంటూ, పొట్ట చీల్చి, పాలు గిన్నెలో పోసి వేడి చెయ్యాలి. కామేశ్వరి హడావిడిగా ఇంటిపనుల్లో ములిగిపోయింది.

ఒక గంట గడిచింది. పడకగదిలోంచి తన భర్త పెన్‌డ్రైవ్ లో వింటున్న పాట గాలిలో తేలుతూ, సయ్యాటలాడుతూ తన చెవులదాకా వచ్చింది. "ఆలయాన వెలసిన ఆ దేవుని రీతి.....ఇల్లాలే ఈ జగతికి జీవనజ్యోతి......!" ఆహా! ఎంత గొప్పపాట! స్వాహాదేవి, సుమతిలలాగే అజరామరంగా నిలిచిపోయే గొప్పపాట! "పతిదేవుని మురిపించే వలపుల వీణ!" భర్త లేవగానే ఆయనకు టూత్ బ్రష్ మీద పేస్ట్ వేసి చేతికి అందించాలి. లేకపోతే ఆయనకు ఎంత శ్రమ! ఆ సుకుమారుడు కందిపోడూ! ఓ దర్శకుడూ! ఈ పాటను నువ్వు చిత్రీకరించిన తీరు అద్భుతమయ్యా! నీకు 'పురుషోత్తముడు' అని బిరుదు ఇవ్వాలి! "జీవితమే పండించే నవ్వుల వాన!" మొగుడు గారు బ్రష్ చేసుకోవడం పూర్తి కాగానే ఆయన మొహం తుడుచుకోవడం కోసం ఉతికిన తువ్వాలు తెచ్చి ఆయన బుజం మీద వేసి, ఆయన జీవితం పండించడానికి తాను చిరునవ్వుల వాన కురిపించాలి! "కష్టసుఖాలలో తోడు నీడగా ......" వేడినీళ్ళలో చన్నీళ్ళు తొరిపి, ఆ బకెట్టు స్నానాలగదిలో ఉంచి, చిరునవ్వుల వాన కురిపిస్తూ, తన భర్తను స్నానాలగదిలోకి తొయ్యాలి! "తల్లిని మరిపించే ఇల్లాలి ఆదరణ...." ఆయన స్నానం చేసి బయటకు రాగానే "భోజ్యేషు మాతా!" తల్లిలా ఆయనను ఆదరిస్తూ ఉపాహారం నోటికి అందిస్తూ తినిపించాలి. "మగువేగా మగవానికి మధురభావన....." తరవాత ఆయన బూట్లు పాలిష్ చెయ్యాలి. ఆయన తల దువ్వాలి, ఆయనకు దుస్తులు అందించాలి. ఆయనకు బూట్లు తొడగాలి! "సతియే గృహసీమను గాచే దేవతగా.....సృష్టించెను ఆ దేవుడు తనకు మారుగా........" ఆడదాని జీవితానికి ఇంతకన్నా పరమార్థం ఏముంటుంది? ప్రత్యక్షదైవం సేవ చేసుకుంటుంటే జీవితం ధన్యమై పోదూ! మళ్ళీ మళ్ళీ ఎన్ని జన్మలకైనా తాను ఆడదానిగానే పుట్టాలని, ఆయనే తనకు పతిగా దొరికేట్లు చెయ్యమని ప్రార్థించుకోవాలి!

మరొక గంట గడిచింది! ఇంట్లో అందరూ లేచేసారు! "పదిమందిని ఆదరించు కల్పవల్లిగా.............." గబగబా కామేశ్వరి వాళ్ళకి కావలసినవన్నీ అందించడంలో నిమగ్నమై పోయింది.

పడకగదిలోంచి మొగుడు గారి కేక వినిపించింది! "కాముడూ.....! ఓయ్, కాముడూ............!"

కామేశ్వరి హడావుడిగా పడకగదిలోకి వెళ్ళింది. భర్త చిద్విలాసం ఆమెను 'ప్రేమగా' దగ్గరకు తీసుకుని, నాభిలోంచి వస్తున్న స్వరంతో అన్నాడు, "నా జీవనజ్యోతీ! నీకు పుట్టినరోజు శుభాకాంక్షలోయ్! నువ్వు నిండు నూరేళ్ళు ఆనందంగా, హాయిగా (నా సేవలు చేసుకుంటూ, తరించిపోతూ, "కార్యేషు దాసీ...............ఇంట్లో అందరికీ అడ్డమైన ఊడిగాలు చేస్తూ............, "కరణేషు మంత్రీ..........." నాకు సమయానికి డయాబెటిస్ కి, బి.పి. కి మందులిస్తూ................. భోజ్యేషు మాతా.........." నవకాయ పిండివంటలతో నాకు షడ్రసోపేతమైన భోజనం తినిపిస్తూ...............శయనేషు....................) జీవించాలని మనసారా కోరుకుంటున్నానోయ్! విష్ యూ ఏ వెరీ హ్యాపీ బర్త్ డే! మెనీ మెనీ హ్యాపీ రిటర్న్స్ ఆఫ్ ది డే!"

కామేశ్వరి ఆలోచనలన్నీ పక్కకి నెట్టేసి, ఆనందంగా, సంతోషంగా, ఆయన పాదాలకి నమస్కారం చేసుకుంటూ అంది, "థాంక్యూ వెరీ మచ్ అండీ!"

వెంటనే చిద్విలాసం అడిగాడు, "అవునూ, కాముడూ! ఇవాళ నీ పుట్టినరోజు స్పెషల్స్ ఏం చేస్తున్నావు?" తీపి తిని చాలారోజులయిందోయ్! నాకు గులాబ్ జాం తినాలనుంది. సుగర్ ఫ్రీ పౌడర్ తో నాకు వేరేగా గులాబ్ జామ్ చేసిపెట్టు. మిగిలినవాళ్ళకి మామూలుగా పంచదారతో చేసేద్దూగాని. నీక్కూడా గులాబ్ జామ్ అంటే ఇష్టమేగా?"

("గాడిదగుడ్డు! నా ఇష్టానిష్టాల గురించి నువ్వెప్పుడన్నా పట్టించుకున్నావా ముగుడూ? నాకు రసగుల్లా అంటే ఇష్టం. బజారు నించి ఏ హల్దీరామ్ రసగుల్లాల డబ్బాయో తెచ్చి నా మొహాన్న పడేయొచ్చుగా? ఇప్పుడు గులాబ్ జాముల కోసం పిండి కలిపి, మళ్ళీ రెండురకాలుగా తయారుచెయ్యాలి. అంతేగాని నువ్వు ప్రేమగా బజారునించి తెచ్చిన, లేక నువ్వు స్వయంగా వండిన రసగుల్లా హాలులో కుర్చీలో కాలు మీద కాలేసుకుని, టి.వి.లో ఇష్టమైన వంటల కార్యక్రమం చూస్తూ, (టి.వి.లో కూడా మా ఆడవాళ్ళకి వంటల కార్యక్రమాలే చూడాలని వుంటుంది. ఏమిటో, ఈ పిచ్చి!) ఒక్కొక్క రసగుల్లాని గుటుక్కుమనిపిస్తుంటే........ఓహ్! స్వర్గం అంటే అదే కదా!

కామేశ్వరి దీర్ఘంగా నిట్టూర్చింది. ఏ ఆడదానికీ ఇది తీరని కోరికే. "నా పుట్టిన రోజొహోయ్! అందుకని మీ అందరికీ రకరకాల స్వీట్లు, హాట్లు, పులిహోర, చక్రపొంగలి, దధ్యోజనం, కట్టెపొంగలి, అరటికాయ నిలువుగా తరిగి వేసిన బజ్జీలు, పెద్దమిరపకాయలలో మధ్యన మసాలా కూరి వండిన వేడి వేడి బజ్జీలు, అన్నం లోకి మామిడికాయపప్పు, అందులో నంచుకోవడానికి ఊరుమిరపకాయలు, గుత్తివంకాయ కూర, గోంగూర పచ్చడి, ధప్పళం, అందులోకి నంచుకోవడానికి ఇంట్లో వత్తిన అప్పడాలు, గడ్డపెరుగు ఇవన్నీ నేనే, ఆహా, నా ఆడజన్మ ఎంత ధన్యమైనది, ఇవాళ నా పుట్టినరోజు నేను ఎంత ఘనంగా జరుపుకుంటున్నాను అని ఆనందంగా కూనిరాగాలు తీసుకుంటూ వండి రెడీగా వుంచాలి. ఇంట్లోవాళ్ళందరి భోజనాలు అయినాక అప్పుడు ఆ మిగుళ్ళూ, బొగుళ్ళూ నేను మింగాలి. అప్పుడు నాకు భోజనంలోనికి కూర మిగిలక పోవచ్చు, పప్పు లేకపోవచ్చు. పులుసు నిండుకుని వుండవచ్చు. పెరుగు గిన్నెలో పల్చటి నీళ్ళు మాత్రం మిగిలివుండ వచ్చును. ఆ నీళ్ళే మిగిలిన ఆ కాస్త అన్నంలోకి వంపుకుని, కాస్త పచ్చడి నంచుకుంటూ అమ్మయ్య, భోజనం అయిందనిపించి, కాస్త నడుం వాలుద్దామంటే......................

మళ్ళీ సాయంత్రం స్నాక్స్ టైము అయిపోతుందిగా. అందుకని అందరికీ వేడివేడి పకోడీలు, కాఫీలు అందించాలి.

మళ్ళీ రాత్రి డిన్నర్‌కి నిలువైన (అడ్డమైన వంటలూ చేస్తే ఎవరూ తినకపోగా, తననే తిట్టిపోస్తారు!) వంటలన్నీ చేసి, ఇంటిల్లిపాదినీ సంతృప్తి పరచాలి. ఆ తర్వాత అన్నం తినీ, తినకా, ఎందుకంటే ఒళ్ళు హూనమై పోయాక అన్నం తినాలనే యావ గాని, హితవు గాని వుండదు, వంటిల్లంతా కడుక్కుని, గట్టు, గ్యాస్ స్టౌ శుభ్రం చేసుకుని, ................. శ్రీరామచంద్రా! ఐ కాల్ ఇట్ ఏ డే! అని విరక్తిగా మంచంమీదకు చేరుకుంటే, అక్కడ హోరి నా మగడా! ఇంకా నిద్రపోలేదా? పోవులే, ఎందుకు పోతావు? ఇంకా నిన్ను నిద్రపుచ్చాలిగా! ఛీ, ఛీ. నేను నాకోసం బతకలేను. నా మనసు నాది కాదు. నా శరీరం నాది కాదు. భర్తోపకారార్థం ఇదం శరీరం!

వద్దు! వద్దేవద్దు! ఏ ఆడదానికీ పుట్టినరోజు పండుగలొద్దు. పుట్టడమే ఎందుకు పుట్టానురా అని ఏడుస్తూంటే, మళ్ళీ దానికి ఓ పుట్టినరోజు పండగొకటా!! వద్దు, శ్రీరామచంద్రప్రభూ! నాకు, ఈ ఆడదానికి ఏ పుట్టినరోజు పండగలూ వద్దు!

కామేశ్వరికి తన ఆలోచనలు తనకే వెగటనిపించాయి. ఇంక నిద్ర చాలనుకుని కళ్ళు తెరిచింది. బద్ధకంగా ఒళ్ళు విరుచుకుని మంచం మీంచి లేచింది. టైము చూస్తే ఏడుగంటలయింది! అయ్యో, ఏమిటివాళ తానింత మొద్దు నిద్రపోయింది! తన పుట్టినరోజని ఎప్పటిలాగే సిటీలోనే వుంటున్న తన కూతుళ్ళిద్దరూ, కొడుకులిద్దరూ, మనవలు, మనవరాళ్ళు అందరూ వచ్చారాయె! అత్తగారు కూడ ప్రస్తుతం తమతోనే వుంది. పండగెళ్ళాక తన పెద్దకొడుకు దగ్గరకెడుతుంది.

'హోరి దేవుడా! ఎప్పుడు పాలు కాచను, ఎప్పుడు కాఫీలు తయారుచెయ్యను? ఎప్పుడు ఇంటిల్లిపాదికీ కాఫీలు ఇచ్చి, స్నానం చేసి, కాస్త ఆ శ్రీరామచంద్రుడి పాదాలకి మొక్కి, దీపారాధన చేసి, ఇవాళ నా పుట్టినరోజు కనక నవకాయపిండివంటలతో షడ్రసోపేతమైన భోజనం వండి అందరికీ ఆకుల్లో వడ్డించి, వారు తిన్న తరువాత, ఈ జగతికే జీవనజ్యోతి అయిన తాను, ఒక ఇల్లాలిని, అడుగు, బొడుగు మింగి, ఒక కునుకన్నా తీసీ తియ్యకుండా, మళ్ళీ అందరికీ సాయంత్రపు చిరుతిళ్ళు తయారుచేసి తినిపించి, కాఫీలిచ్చి, తిరిగి రాత్రికి పొద్దుటి కూరలు, పచ్చళ్ళు కాక వేరే తాజాగా ఇంకో కూరలు, పచ్చళ్ళు చేసి, (ఎందుకంటే తన భర్తకు పొద్దున్న చేసిన కూర రాత్రికి వడ్డించకూడదు, అలాగే వరసగా ఒకే పప్పు, ఒకే కూర, ఒకే పచ్చడి రెండుగాని, మూడుగాని రోజులపాటు వండకూడదు), అందరికీ తినిపించి, తరువాత వంటిల్లంతా కడుక్కుని, పొయ్యి గట్టు శుభ్రం చేసుకుని, రిఫ్రిజిరేటర్ లో అన్నీ సర్ది, తన భర్తకు రాగి ఫ్లాస్క్ లో మంచినీళ్ళు పోసి పడకగదిలో ఆయన పడుకునే వైపు ప్రక్కన టీపాయ్ మీద పెట్టి, ఆయన ఇంకా అప్పటికి గ్యారంటీగా పడుకోడు కనక, ఆయన బాగు ఓగులని చూసుకుని, అప్పుడు "శ్రీరామచంద్రా! ఇవాల్టికి ఈ రోజు అయిందనిపించావయ్యా." అని దీర్ఘంగా నిట్టూర్చి, రేపు కూడా ఇవాళ్టిలాగే తెల్లవారుతుంది, రేపుకూడా ఇలాగే చాకిరీ చెయ్యాలి, ఎల్లుండి, ఆ పై ఎల్లుండి.............ఇలా తన కట్టెలో ఆఖరిశ్వాస వున్నంతవరకూ ఆలయాన వెలసిన ఆ దేవునిరీతి, ఇల్లాలిగా నా జీవితాన్ని సార్థకం చేసుకుని, అప్పుడు ఎప్పుడో, ఒకనాడు, ఆ భగవంతుడికి దయకలిగి, నా ఈ ఆడజీవితానికి మోక్షానికి ప్రసాదించే రోజు వచ్చిననాడు, ఆఖరిశ్వాస 'అమ్మయ్య' అనుకుంటూ విడవాలి!

గబగబా మొహం కడుక్కుని, అందరికీ కాఫీలు చెయ్యడానికి వంటింట్లోకి పరిగెత్తింది. రెఫ్రిజిరేటరు తెరిచి చూస్తే పాలపేకెట్టు లేదు! హోరి భగవంతుడా, ఇంకా పాలు రాలేదా? అని కంగారు పడుతూంటే హాలులో తన భర్త కాఫీ చప్పరిస్తూ పేపరు తిరగెయ్యడం కనిపించింది. అదేమిటి, ఈ ముగుడుగారు తన చేతితో తాను ఏమీ చేసుకోడు కదా? ఆఖరికి మంచినీళ్ళ బాటిలు ఖాళీ అయిపోతే తిరిగి అందులో మంచినీళ్ళు నింపి ఫ్రిజ్ లో కూడా పెట్టడు కదా? కాఫీ ఎలా లాగిస్తున్నాడు? తన పిల్లల్లో ఎవ్వరూ, ఏనాడూ వంటింట్లోకి అడుగుపెట్టరు కదా? ఇంక ఆయన పెదవులదాక కాఫీ ఎలా వెళ్ళింది అని ఆలోచిస్తూంటే, డైనింగ్ టేబులు మీద ఫ్లాస్కు, దాని పక్కనే ఒక ఖాళీ కప్పు, సాసరు కనిపించాయి? ఇదేమిటి, కొత్తగా వుందే? అని అనుకుంటూ ఫ్లాస్కు తెరిచి చూస్తే అందులో నిండుగా కాఫీ కనిపించింది. తన ఆలోచనలకి స్వస్తి చెప్పి, కాస్త కాఫీ కప్పులోకి వంచుకుని, హాల్లోకి వెళ్ళి, భర్త పక్కన కూర్చుని, ఒక చుక్క కాఫీ గొంతులోకి వంపుకుంది.

భర్త తన రాకని కూడా గమనించకుండా దీర్ఘంగా పేపరు చదివేస్తున్నాడు. ఇంట్లో ఎక్కడా అలికిడి లేదు. ఇంటిల్లిపాదీ ఎక్కడున్నారో, ఏం చేస్తున్నారో తెలియటల్లేదు. వాతావరణమంతా కొత్తగా కనిపిస్తోంది. ఈ ముగుడు గారికి తను ఆలస్యంగా లేచినందుకు తిక్కవచ్చి, కాఫీ తనే కలిపేసుకున్నాడా? తనకి శిక్ష విధించాలన్న కక్షతో ఫ్లాస్క్ లో కాఫీ పోసి తనకోసం వుంచాడా? 'శ్రీరామచంద్రా! ఇవాళ నాకేమి రాసిపెట్టావు తండ్రీ? ఇవాళ నా ఈ పుట్టినరోజు దం (పం) డగ ఎల్లా గడుస్తుంది రామచంద్రాయ జనకరాజజా మనోహరాయా?' అని దడదడలాడుతున్న గుండెతో కాఫీ ఎలాగో తాగిందనిపించింది.

కాఫీ కప్పు టీపాయ్ మీద పెడుతూండగా, ఒక్కసారిగా సునామీ వచ్చినట్లుగా, ఇంటిల్లిపాదీ, తన భర్తతో సహా అందరూ తన చుట్టూ మూగేసి, "మా బంగారు అమ్మకి, మా బంగారు కోడలికి, మా బంగారు అమ్మమ్మకి, మా బంగారు బామ్మకి, నా బంగారు కాముడికి.............. పుట్టినరోజు జేజేలు అంటూ అందరూ కోరస్ లో పాడుతూ చప్పట్లు కొడుతూంటే, ఉక్కిరిబిక్కిరైపోయి, ఊపిరాడక, నిశ్చేష్టంగా నిలబడిపోయింది కామేశ్వరి.

తన భర్త అయిన చిద్విలాసం ప్రేమగా తన చేతుల్లో కంచిపట్టుచీర పేకెట్టు వుంచి, తన చేయి అందుకుని ఎంతో ప్రేమగా "నువ్వు నిండునూరేళ్ళు ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలి కాముడూ!' అని ఆశీర్వదిస్తూంటే, కళ్ళనించి జలజలమంటూ నీళ్ళు రాలిపోతుంటే, వంగి ఆయన పాదాలకి నమస్కరించింది. ఇంతలో అందరూ ఒక్కొక్కరే తన వద్దకు వచ్చి, తమకు తోచిన కానుకలు ఆమె చేతిలో వుంచి శుభాకాంక్షలు తెలుపుతూ, ఆమె పాదాలకి నమస్కరించ సాగారు. కామేశ్వరికి చాలా సంభ్రమంగా వుంది. 'ఏమిటీ, ఈ రోజు ఇలా తెల్లవారింది? ఇది నిజమా, కలా?' అనుకోసాగింది.

తను కాఫీ తాగి టీపాయ్ మీద వుంచిన ఖాళీ కప్పు, సాసరు తన భర్త తీసుకెళ్ళి వంటింట్లో సింక్ లో పడేసి వచ్చాడు. ఇంతలో హాలు మధ్యలో అందరూ కలిసి ఒక స్టూలు వేసి దానిమీద పువ్వుల దుప్పటి పరిచి తనని కూర్చోపెట్టారు. కామేశ్వరికి చాలా సిగ్గుగా వుంది అందరూ తనని అలా కూర్చోపెట్టేసరికి. ఆమెకి తాను పెద్దమనిషయినప్పుడు జరిగిన పేరంటం వేడుక గుర్తుకు వచ్చి చాలా సిగ్గేసింది. అప్పుడు ఆమె ముసలి అత్తగారు వచ్చి మాడుకు నూనె పెట్టి ఆశీర్వదించింది. తరువాత ఆమె భర్త చిద్విలాసం వచ్చి నూనె పెట్టి ఆశీర్వదించాడు. తరువాత ఆమె పిల్లలు, మనుమలు అందరూ కలిసి ఆమెకు హారతి ఇచ్చారు. ఆ తరువాత అత్తగారు ఆమె వంటికి నూనె రాసి, సున్నిపిండితో నలుగు పెట్టి చక్కగా అభ్యంగనస్నానం చేయించింది.

కామేశ్వరికి అంతా ఏమిటో కలలాగా వుంది. తన ఇన్నేళ్ళ జీవితంలో ఏ పుట్టినరోజూ ఇలా జరగలేదు. కాని ఇవాళ ఏమిటిది? అందరూ ఇలా మారిపోయారేమిటి? స్నానం అయిన తరువాత కామేశ్వరి కొత్త పట్టుచీర కట్టుకుని దేవుడి గదిలోకి వెళ్ళి అగరువత్తి వెలిగించి, రామరక్షాస్తోత్రం చదువుకుని, రాములవారి పటానికి హారతి ఇచ్చింది. హారతి ఇస్తూండగా అందరూ దేవుడి గదిలోకి వచ్చారు. తన పెద్దకూతురు మైసూరుపాకం బిళ్ళలు పళ్ళెం నిండుగా పెట్టి తీసుకువచ్చింది. కామేశ్వరి ఆ మైసూరుపాకం బిళ్ళలు దేముడికి నైవేద్యం పెట్టి ముందు తన అత్తగారికి ఒకటి ఇచ్చింది. అత్తగారు, 'నాకు సుగర్ కదమ్మా, నా వాటా కూడా నువ్వే తినెయ్యి.' అంటూ బలవంతంగా ఆ మైసూరుపాక్ బిళ్ళని కామేశ్వరి నోట్లో కుక్కింది. తరువాత అందరూ హాలులోకి వచ్చారు. అప్పుడు కామేశ్వరి సంతోషంగా అంది, "మీరంతా హాలులో కబుర్లు చెప్పుకుంటూ వుండండి. నేను క్షణాల్లో వంట చేసేస్తాను."

అత్తగారు కామేశ్వరిని వారిస్తూ అంది, 'పిల్లా, నథింగ్ డూయింగ్. ఇవాళ నీకు వంటింట్లోకి ప్రవేశం లేదు. నువ్వు హాలులోనే టి.వి. చూస్తూ కూర్చో. నేను వంట చేసేస్తాను.'

కామేశ్వరి పిల్లలు అన్నారు, 'బామ్మా! నీకా శ్రమ అక్కర్లేదు. మేము వంట సంగతి చూసుకుంటాం. నువ్వు కూడా కృష్ణా రామా అనుకుంటూ హాలులోనే కూర్చో.'

మధ్యాహ్నం అందరూ కలిసి కూర్చుని కులాసాగా కబుర్లు చెప్పుకుంటూ భోజనాలు చేసారు.

ఎన్నడూ లేనిది, ఆ రోజున కామేశ్వరి భోజనం తరువాత ఒళ్ళు తెలియకుండా నిద్ర పోయింది. తిరిగి ఆమె లేచేసరికి ఆమె దగ్గరకి రసగుల్లాల డబ్బా, వేడి వేడి ఆలూబజ్జీలు, పొగలు కక్కుతున్న కాఫీ వచ్చాయి. ఆమె మొహమాట పడుతూనే ఫలహారం ముగించి కాఫీ త్రాగింది.

రాత్రి డిన్నర్ కూడా అందరూ కలిసి చక్కగా కబుర్లు చెప్పుకుంటూ చేసారు. ఆరోజు కామేశ్వరిని ఒక్క పనికూడా చెయ్యనివ్వకుండా అందరూ కట్టడి చేసారు. భోజనాలయ్యాక కామేశ్వరి పడకగదిలోకి వెళ్ళింది. అక్కడ చిద్విలాసం కుర్చీలో కూర్చుని భగవద్గీత చదువుకుంటున్నాడు. కామేశ్వరి రావడం చూసి భగవద్గీత మూసేసాడు.

కామేశ్వరి ఆయన దగ్గరకు వెళ్ళి అడిగింది, 'ఏమిటి, ఇవాళ సూర్యుడు పడమర ఉదయించాడు?'

చిద్విలాసం నవ్వుతూ అన్నాడు, 'అవును. సూర్యుడు ఇవాళ పడమట ఉదయించాలని నిన్నరాత్రే నిర్ణయం తీసుకున్నాడు.'

కామేశ్వరి కనుబొమలు చిట్లించి అడిగింది, 'ఎందుకలాగ?'

చిద్విలాసం అన్నాడు, 'అవును. నిన్నరాత్రి నేను టి.వి. కాసేపు చూసి పడకగదిలోకి వచ్చేసరికి అప్పటికే నువ్వు ఫేను కూడా వేసుకోకుండా మంచి నిద్రలోకి జారుకున్నావు. నేను ఫేన్ వేసి నీ దగ్గరకి వచ్చి నీ మొహం చూసేసరికి నాకు కొద్దికొద్దిగా జ్ఞానోదయం కాసాగింది.'

కామేశ్వరి తెల్లబోతూ అడిగింది, 'అదేమిటి? నా మొహం అంత ఘోరంగా వుందా?'

చిద్విలాసం అన్నాడు, 'నీ నుదురు మీద కొద్దిగా చెమట బిందువులు మెరుస్తున్నాయి. నీ గుండెల్లోని బాధ కన్నీళ్ళ రూపంలో నీ కన్నుల నుంచి జాలువారుతోంది. నేనెప్పుడూ చూడని నీ రూపం అది. నీ బుజాల మీద చెయ్యి వెయ్యబోయాను. కాని నువ్వు నిద్రలో పలవరిస్తున్నావు.'

'ఏమని?'

'నాకే పండగలూ, పుట్టినరోజులూ వద్దు. నేనింక ఈ చాకిరీ చెయ్యలేను. నన్ను వదిలెయ్యండి.' అంటూ కన్నీళ్ళు కారుస్తున్నావు. అప్పుడు నాకు అర్థం అయింది. ఇన్ని సంవత్సరాలుగా నువ్వు కొవ్వొత్తిలా ఎలా మండుతున్నావో తెలుసుకున్నాను. ఇన్నాళ్ళూ నీనుంచి పొందడమే గాని, నీకు ఏమీ ఇవ్వని నా స్వార్థానికి నామీద నాకే అసహ్యం వేసింది. వెంటనే పడకగదిలోంచి బయటకు వచ్చి, హాల్లో టి.వి. చూస్తున్న అందరినీ సమావేశ పరిచాను. అప్పుడే అందరం కలిసి నిర్ణయం తీసుకున్నాము.'

కామేశ్వరి నిట్టూరుస్తూ అంది, 'పెళ్ళయిన తర్వాత మొదటిసారిగా నా పుట్టినరోజు ఇలా జరిగింది. నాకు ఏం మాట్లాడాలో కూడా తెలియటల్లేదు.'

చిద్విలాసం ప్రేమగా ఆమెను దగ్గరకు తీసుకుంటూ అన్నాడు. 'నువ్వేం మాట్లాడనక్కర్లేదు కామూ! ఇవాళే కాదు, ఇకనుంచి ప్రతిరోజూ నువ్వు మన ఇంట్లో వచ్చిన మార్పుని గమనిస్తావు. నువ్వు వంటింట్లో మగ్గిపోతుంటే మేమందరం

హాల్లో కూచును సంబరాలు చేసుకోవడం ఇకనుంచి మానేస్తున్నాం. వంటపనిలో అందరూ తలో చెయ్యి వేసి నీకు సాయం చేస్తారు. అలాగే భోజనాలు అందరం కలిసి చేద్దాం. ఇవాళ నీ పుట్టినరోజని అందరూ వచ్చారు. పెద్దపండగ వెళ్ళగానే వాళ్ళూ వెళిపోతారు. మా అమ్మ కూడా అన్నయ్య ఇంటికి వెళ్తానంటోంది. అప్పుడు మనమిద్దరమే మిగులుతాం. అప్పుడు నేను కూడ నీకు అన్ని పనులలో సాయం చేస్తాను.'

కామేశ్వరి గాబరాగా అంది, 'వద్దు వద్దు. మీరు మీరుగానే వుండండి. నాకు మీరేమీ సాయం చెయ్యక్కర్లేదు.'

చిద్విలాసం అన్నాడు, 'అదుగో, అక్కడే వస్తోంది చిక్కంతా. మీ ఆడవాళ్ళు మొగుళ్ళని పైస్థానంలో కూర్చోబెడతారు. మేము ఒకవేళ వంటింట్లోకి వస్తే మమ్మల్ని బలవంతంగా బైటికి గెంటేస్తారు. పనిమనిషి రానప్పుడు ఒకవేళ నేను చీపురు పట్టుకుంటే నువ్వు ఆవేశంగా వచ్చి నా చేతుల్లోంచి చీపురు లాగేసుకుని, నన్ను కొట్టినంత పనిచేస్తావు. ఎందుకలాగ? మన ఖర్మకాలి, మనది పురుషస్వామ్యవ్యవస్థ కాబట్టి, ఆడది అంటే వంటింటికి పరిమితమవాలని నిర్ణయం అయిపోయింది. అలాగే ఉద్యోగం పురుషలక్షణం అన్నారు. అందుకనే మగవాడు మహారాజులా కులుకుతున్నాడు. ఆడది వంటింటి కుందేలుగా మిగిలిపోయి వంట్లో బాగుండకపోయినా ఇంటిపనంతా తనే మౌనంగా చేసుకుపోతోంది. కాని ఇప్పుడు రోజులు మారిపోయాయి కదా? బ్యాంకుల్లో గాని, మరి ఇంకా చాలా కార్యాలయాల్లో గాని ఎక్కువగా స్త్రీలే ఉద్యోగాలు చేస్తూ కనిపిస్తున్నారు. అందువలన ఉద్యోగం ఇప్పుడు పురుషలక్షణం కాదు. అది స్త్రీపురుషులిద్దరికీ జీవితావసరం. అలాగే స్త్రీ మాత్రమే వంటపనులు, ఇంటిపనులు చెయ్యాలనుకోవడం కూడా ఇప్పుడు సరికాదు. ఇతరదేశాలలో మగవారు ఇంటిపనులలో ఆడవాళ్ళకి సాయం చేస్తూ వుంటారు కదా? అలాగే మన దేశంలో కూడా ఇకనించి మగవారు, ఆడువారు కలిసి ఇంటిపనులు, వంటపనులు చేసుకోవాలి. బయటికెళ్ళి ఉద్యోగాలూ చెయ్యా;లి. అందుకని ఇకనుంచీ నువ్వు కూడా అమాయకంగా సెంటిమెంటల్ గా వుండకుండా, నాకు కూడా నీకు సాయం చేయడానికి వీలు కల్పించు. మనిద్దరం కలిసి సరదాగా అన్ని పనులు చేసుకుంటూంటే అందులో కలిగే ఆనందమేమిటో అప్పుడు నీకే అనుభవంలోకి వస్తుంది. సరేనా?'


కామేశ్వరికి గుండె చెమరించింది. కన్నీళ్ళు ఉబికి ఉబికి వస్తూంటే, భర్త గుండెల మీద వాలిపోయింది.

❖❖❖❖❖



# ధీరవీర వనిత

శ్రీమతి విజయ చావలి, సిడ్నీ



ఆ.తనువు కష్టపడిన తల్లి మనసు ముందు
తనయు సేమమునకు తపన చెందు
తల్లి మమత తెలియు తరచి చూడంగను
వెలుగు చూపు ధీరవీర వనిత

ఆ..ప్రసవ సమయమందు పడతి పడును పాట్లు
తల్లియైన క్షణము తనువు మరచు
ఏడ్చు బిడ్డ సాకు యేమి తెలియకున్న
వెలుగు చూపు ధీర వీర వనిత

ఆ. సృష్టి చూడ తెలియు స్త్రీయె సుందరమని

తిరుగు లేదు వనిత తీరు చూడ
విద్య తోడి కూడ వినయమున్నను చాలు
వెలుగు చూపు ధీర వీర వనిత

ఆ. నుదుట తిలకమున్న నుతికెక్కు జగతిన
భారతీయ పడతి భాగ్యమిదియె
చీర కట్టు స్త్రీకి చేయెత్తి వందనం
వెలుగు చూపు ధీర వీర వనిత

ఆ.. ఓర్పు నెంతో చూపి వూడిగమును జేయు
తల్లి ప్రేమ తెలియు తరచి చూడ
భవిత తలిచి నేర్ప బాధ్యత నెంతయు
వెలుగు చూపు ధీర వీర వనిత

ఆ..సున్నితముగ చెప్పు. సుందరాంగులకును
ఎదురు నిల్చి చెప్పు నేడ్పు లేక
మంచి మాటగాను మగవారి గేలికిన్

వెరపు లేక దారి వెతుకు వనిత

ఆ. ప్రేమ యనుచు తిరుగు పేలేటి వున్మాది
ఆడపిల్ల వెంట ఆకతాయి
ముదిరి బాధ గురికిమునుపే మేలుకో
పెరపు లేక దారి పెతుకు వనిత

ఆ..నిరతి తోడ నిశిన నిర్భయ చట్టము
ఆదు కొనుచు నను చు యదుపు లేక
తిరుగ వొంటి నడక, ధీరత్వమును సాగు
పెరపు లేక దారి పెతుకు వనిత

ఆ..అబల బేల యనుచు ఆర్త నాదములందు
ఆదుకొనక రాడు యాత్మ బంధు
నిర్భయముగ నింక నేర్పు కరాటెల
పెరపు లేక దారి పెతుకు వనిత

ఆ..అందమున్నదంటు యమ్మడి యందాల
అమ్మకముల వెంట యంత చూప
నిర్భయముగ వద్దని నిలిచితెల్పగ
పెరపు లేక దారి పెతుకు వనిత

❖❖❖❖❖

## వాహిని పాఠకుల స్పందన

వాహిని సంచిక ఎప్పట్లాగే చాలా బాగుంది. పెయ్యేటి శ్రీదేవి గారి కథ అష్ట లక్ష్మి కుబేర యంత్రం బాగుంది. కళ్ళెదురుగా జరుగుతున్నట్లుగా అనిపించింది. కరోనాతో కనిపించని 2020 సంవత్సరం వివరాలు ఎంతో నిజం.

వాహిని సంపాదకులకు శుభాభినందనలు.


**శ్రీమతి విజయ చావలి, సిడ్నీ**

*********

మన వాహినిమాసపత్రికకు ప్రోత్సాహాన్నిచ్చే శ్రీమతి పామీరు జానకీదేవిగారికి పుత్రికావియోగం కలగటం ఎంతో బాధాకరం. వారి కుటుంబానికి 'తెలుగు వాహిని' ప్రగాఢ సానుభూతిని తెలుపుతోంది.

❖❖❖❖❖





తెలుగు బడి
Telugu Association Inc Sydney
Telugu Language School, Telugu Badi
An initiative of Telugu Association Inc.
JOIN
TELUGU BADI
For Enrolment forms visit
Term Starting from Sunday 31 Jan 2021
www.sydneytelugubadi.org
Email: school@sydneytelugu.org
COVID SAFE PLAN
Telugu School Locations
Strathfield South
Kellyville
Wentworthville
Eastwood
Quakers Hill
Online Classes
TEACH YOUR CHILD TELUGU
SUNDAY CLASSES 10AM-12 PM
NSW Community Language Certified Teachers
+150 Students
+6 Locations
Locally Developed New Curricullum
Early Stage 1
Early Stage 2
Level 1
Level 2
Level 3
Co-Curricular Activities
Operated in Association with
NSW Federation of Community Languages
NSW Department of Education
Department of Social Service
Made with PosterMyWall.com




Sweet UTSAV
When Only The Best Will Do
6/17 Brumby Street, Seven Hills, NSW, 2147 Tel: (02) 8608 7146 Mob: 0450 740 277

# గోతిలో పడ్డ వరల్డ్ ఫేమస్ ఎన్నారై

శ్రీ వంగూరి చిట్టెన్ రాజు, హ్యూస్టన్, టెక్సస్

అప్పుడెప్పుడో ఏ ముహూర్తాన "అమెరికాకు టోయుట" కథ వ్రాశానో తెలియదు కానీ ఆ మహా యోగం మూడు వారాలక్రితం నేను ఇండియా వెళ్ళినప్పుడూ, తిరిగి వెనక్కి వచ్చాక మా హ్యూస్టన్ లోనూ కొనసాగుతూనే ఉంది. ఆ వివరాలలోకి వెళ్ళే ముందు ముందు అమెరికాకినాడ స్మార్ట్ సిటీ గురించి నాలుగు మాటలు చెప్పుకోవాలి. గత ఏడాదిగా మా కాకినాడ వాళ్ళని ఎవరిని పలకరించినా ఆ నగరం స్మార్ట్ సిటీ గా మోడీ గారు, చంద్రబాబు గారు గుర్తించినట్టు గొప్పలు చెప్పుకుంటున్నారు. అంటే అలా గుర్తించే వరకూ కాకినాడ దద్దమ్మల నగరం అనీ ఇప్పుడు అక్కడ ఎవరిని చూసినా ఐఫోన్లు, చెవుల్లోంచి వేళ్ళాడుతున్న వైర్లతో కాకినాడ వారు చెవిలో పువ్వు పెట్టించుకున్నారు అని నాకు అర్థం అయింది. అందుకు ఉదాహరణగా నేను ఆ నగర సమీపంలో కి కారు లో వెళ్తుండగా ఇందుతో జత పరిచిన ఫోటోయే సాక్ష్యం. ఈ ఫోటోలో విశేషం ఏమిటంటే స్మార్ట్ సిటీ ని ఔట్ స్మార్ట్ చేసిన మహానుభావుడి పెద్ద సన్మానం సభ ఆహ్వానం.

ఈ రెండు ఆహ్వానాలూ అందుకుని ఏ విధమైన ఆహ్వానమూ అఖ్ఖర లేని గాంధీ నగరం లో మా ఇంటికి చేరుకున్నాను. అదేమిటో తెలియదు కానీ నాకు ఎప్పుడు కాకినాడ వెళ్ళినా అర్జంటుగా మా చిన్నప్పటి 'సంగు" కిళ్ళీ కొట్టుకి వెళ్లి ఓ గోలీ సోడా తాగి మహానందం పడాలి అనిపిస్తుంది. గొప్ప 'పెద కాపు ఫుట్ బాల్ ఆటగాడు అయిన ఆ సంగూ,,ఆ నాటి కుర్ర కారుకి అయస్కాంతం అయిన అతని కూతురూ ఇప్పుడు లేరు కానీ ఆ స్థానంలోనే వెలిసిన మరో కొట్టులో కాయ్ సోడా తాగుతూ అచ్చం చిన్నప్పటి లాగానే మహానందం పడుతున్న ఫోటో ఇక్కడ జతపరుస్తున్నాను. ఆ తతంగం అయ్యాక ఓ ఫర్లాంగు దూరం ...ఈ నాటి భాషలో చెప్పాలంటే అర కిలో మీటర్ దూరం లో ఉన్న మా ఇంటికి వెళ్ళిపోయాను. మనలో మన మాట...మా ఇల్లు అంటే మనకేం ఇల్లూ, గిల్లూ లేదు. మా అన్నయ్యలూ, మా తమ్ముడూ కట్టుకున్న ఇళ్లే నేను సొంతం చేసుకుని నా ఇల్లు లాగానే ఫీల్ అయిపోతూ ఉంటాను. వాళ్ళు మటుకు ఇంకోలా ఫీల్ అయిపోయి "నువ్వు రావడం భలేగా ఉందిరా...ఏమిటి ఓ వారం ఉంటావా, లేక పోతే ఎల్లుండే వెళ్లి పోతున్నావా?" అని ఆప్యాయంగా పలకరించి వాళ్ళ పనులు చేసుకోడానికి పారిపోతారు. నేను ఒక్కడినీ మా మామిడి చెట్టు క్రిందన మకాం వేసి, యాభై ఏళ్ళు వెనక్కి వెళ్లి పోతాను. పొద్దున్న లేచి బయటకి రాగానే మా ఇళ్ళ ముందర ఎంతో కలకలంగా ఉంది. ఎక్కడి నుంచో ట్రాక్టర్ లు, ఆటోలు, లాగుడు బండి వగైరాల మీద సిమెంట్ బస్తాలు, ఇసక, పెద్ద గులక రాళ్ళూ రోడ్డు వేపు ఉన్న మా రెండు ఇళ్ళ ముందూ..అంటే సుమారు వంద అడుగులు గుట్టలు, గుట్టలుగా పోసేసి ఉన్నాయి. పొద్దున్న పదింటి కల్లా నలుగురైదుగురు మనుషులు చిన్నా, పెద్దా పారలతో వచ్చేసి మొత్తం అంతా తవ్వి పారేశారు. వారి తవ్వక ప్రతిభకి ముచ్చటేసి, ఆ నలుగురికీ నాలుగు కాయ్ సోడాలు తెప్పించాను. వాళ్ళు అవి చూసి, నన్ను చూసి నవ్వేసి, వాళ్ళ సంచీలలోంచి కోకోకోలా, పెప్సీ లాంటి ద్రావకాలు తీసుకుని "మీరు తాగండి సార్" అని ఆ గోలీ సోడాలు మళ్ళీ తాగి మహానందం పడే అవకాశం కలిగించారు. సరిగ్గా మూడో సోడా తాగుతుండగా నాకు జరుగుతున్న ఘోరం గుర్తుకొచ్చింది. అనగా వాళ్ళు మా గోడ పొడుగునా తవ్విన గొయ్యి నాలుగు అడుగుల లోతు, రెండు అడుగుల వెడల్పు ఉన్నాయి. అనగా నేను ఇంట్లోంచి రోడ్డు మీదకి రావాలంటే వీర హనుమాన్ అవతారం ఎత్తాలి. అప్పుడు సడెన్ గా ఒక ఐడియా వచ్చింది. ఎంతయినా బ్రిలియంట్ ఫెలో ని కదా! వెంటనే ఆ గోతులు తవ్వుతున్న కుర్రాళ్ళలో ఒకడిని "మిమ్మల్ని ఈ గోతులు తవ్వమని ఎవ్వరు చెప్పారూ?" అని అడిగాను.

"ఎవరేటండీ..మా కాంట్రాక్టర్ బాబే నండి. అదేదో జనమ బూమిటండి..ఆ య్" అన్నాడు.

జనమ బూమి అనగానే దీనికి ఎక్కడో నాయుడు గారికీ, అమెరికాకీ సంబంధం ఉంటుంది అని నా బుర్రలో వెలిగి "ఆయన నెంబర్ ఇస్తావా?" అని అడగగానే క్రింద గోతులో ఉన్న వాడు జేబులోంచి సరికొత్త సెల్ ఫోన్ తీసి, మట్టి అంటకుండా వేళ్ళకి

భుజం మీద ఉన్న ఎర్ర తువ్వాలు చుట్టేసి, "ఏడూ, అరూ, మళ్ళీ ఏడూ' అని ఏడుస్తూ, అరుస్తూ నెంబర్ చెప్పగానే, నేను ఇండియాలో కూడా పని చేసే నా సెల్ ఫోన్ తీసి వాడు చెప్పినట్టే ఆ నెంబరు నొక్కి ఏడిచాను.

"హలో" అని ఓ మందు గొంతుక విసుక్కుంది.

"నేను ఫలానా, మందు గారూ. మా ఇంటి ముందు నన్ను బయటకి వెళ్ళకుండా మీ వాళ్ళు గోతులు తవ్వేశారు. ఇప్పుడెలా?" అని అడిగాను.

"ఎలాగేటీ? ఓ సెక్క ముక్కో, తాటి సెట్టు పట్టో ...అదేసుకుని నడిసేయ్" అన్నాడు.

"అది కాదు. ఇలా ముందు నోటిసు ఇవ్వకుండా, దారి విడవకుండా గోతులు తవ్వడం తప్పు కదా" అన్నాను.

ఇది విన్న ఆ సెల్ ఫోన్ గాడు నాకేసి అదోలా చూసి ఆ గోతిని మరో రెండు అడుగుల లోతూ, వెడల్పూ చేసేశాడు. అప్పుడు నేను మా ఇంట్లోంచి బయటకి రావడానికి ఎటువంటి చిన్న ప్రయత్నం చేసినా ఆ గోతిలో నిలువుగానో, అడ్డంగానో పడడం ఖాయం అని తెలిసిపోయింది. ఆ నిస్సహాయ స్థితిలో..ముఖ్యంగా గోతిలో అడ్డంగా పడి ఉన్న నా శరీరాన్ని ఊహించుకోగానే నా మనోభావాలు విపరీతంగా దెబ్బతిన్నాయి. అదే విషయాన్ని ఆ మందు బాబు కి విన్నవించి, సిక్క ముక్కలూ, తాటి మట్టల మీద నడవడంలో నాకు బొత్తిగా ప్రాక్టీసు లేదు కాబట్టి ఈ సమస్యా పరిష్కార మార్గం అడిగాను. అంతే కాక వెంటనే ఆ తవ్వుడు ఆపకపోతే జరిగే తీవ్ర పరిణామాలకి అతని మందే బాధ్యత వహించాలని హెచ్చరించాను.

"ఆయన్నీ మాకు తెలవ్వు". ఎక్కువ డబ్బు కి తవ్వుడు కాంట్రాక్టు టెండర్ యేసి తడుపుడు సేసి మేనేజ్ సేసాం. మధ్యలో నీ గోలేటి?" కావాలంటే మేయరోడి దగ్గరకెల్లి సెప్పుకో" అని ఆ జనము బూమి ఓ స్మార్ట్ ఐడియా ఇచ్చాడు.

'ఇదేదో బాగానే ఉందే' అనుకుని నేను వెంటనే కాకినాడ మేయర్ గారి ఆఫీసుకు ఫోన్ చేశాను. ఫోన్ ఎత్తినాయన "ఎవరు కావాలండీ…ఇది స్మార్ట్ సిటీ కాకినాడ మేయర్ ఆఫీసు" అన్నాడు. ఆ గొంతుకు వినగానే నా కెందుకో నా ప్రవర చెప్పుకోవాలి అనిపించి "నేను ఫలానా, అమెరికా నుంచి వచ్చాను. " అని చెప్పబోయాను.

"ఎన్నారయ్యా , అయితే ఏటంటావ్?"

"మా ఇంటి ముందు డ్రైనేజ్ గోతులు తవ్వేశారండి..మా కారు లోపల ఉండి పోయిందండి. బయటకి రావడానికి వీలు లేకుండా ఇలా తవ్వేయడం గురించి మేయర్ గారికి కంప్లైన్ చేద్దామని ఫోన్ చేస్తున్నానండి".

"మేయర్ గారు అమెరికా వెళ్ళారండి. అక్కడ పట్టణాలలో రోడ్ల గురించి ఫేక్ట్ ఫైండింగ్ మిషన్ అండి.

"అలాగా, అమెరికాలో ఏ ఊరు వెళ్ళారు. ఎప్పుడొస్తారు?"

"హూస్టనండి..ఎప్పుడొస్తారో తెల్దండి కానీ రెండు వారాలవుద్దండి. అప్పుడు పిలవండి" అని

ఠపీమని ఫోన్ పెట్టేశాడు మేయర్ గారి స్మార్ట్ పి,ఏ.

అది వినగానే నా గుండె గుభేలు మంది. అవును మరి. నేను స్మార్ట్ సిటీ కాకినాడలో ఉండేదీ రెండు వారాలే. తేడా అల్లా నేను హౌస్ అరెస్ట్ లో ఉండాలి.

సరిగ్గా అదే టైములో నా ఫోన్ మోగింది.

"ఏం చేస్తున్నావు. కాకినాడ సరిగ్గా చేరావా?" మా క్వీన్ విక్టోరియా పరామర్శ. ఏం చేస్తాం నేనూ, నా గోతుల కథా, మేయర్ గారి హ్యూస్టన్ పోకడా, నా గృహ నిర్బంధం వివరాలు చెప్పగానే ఆవిడ "ఓ పని చెయ్…ఈ నాడు పేపరుకీ, టీవీ నైన్ వాడికీ ఫోన్ చెయ్యి. మీడియాలో పడితే కానీ ఈ మధ్య  అక్కడ ఎవరూ పనిచెయ్యడం లేదు.అన్నట్టు టీవీలో ఎప్పుడు పడతావో చెప్పు. తెర మీద కూడా నీ మొహం అలాగే ఉంటుందా, కాస్త ఇంప్రూవ్ మెంట్ ఏమన్నా ఉంటుందో చూడాలని ఉంది." అని సలహా ఇచ్చింది మా క్వీన్ విక్టోరియా.

నా మొహం మీద ఆవిడ ఉవాచని నేను పట్టించుకో లేదు కానీ మీడియా వారు తలచుకుంటేనే కానీ నాకు ఈ జైలు నుంచి బైలు రాదు అనిపించి నేను వెంటనే ఈ నాడు వారిని పిలిచి నా అమెరికా నివాసం, స్మార్ట్ సిటీ లో నా పరిస్థితి వివరించాను.

“మాకు ప్రూఫ్ కావాలి సార్. ఫోటో తీసి వాట్సప్ లో పంపించండి. మీరు గోతులో పడుతున్న ఫోటో అయితే మరీ మంచిది.”

నాకు గొంతుకలో రెండు పచ్చి వెలక్కాయలు పడ్డాయి. ఒకటేమో మనకి ఈ వాట్సప్ యవ్వారం బొత్తిగా తెలీదు. రెండోది ఈ ఫోటో కోసం నేను కాస్త శ్రమపడి గోతులో పడడం ఈ నాడు వారికీ అది అంత మరీ మంచిది ఎందుకయిందో నాకు బొత్తిగా అర్థం అవలేదు.”

“అది కాదు ఈ నాడు గారూ...ఇప్పుడు నేను గోతిలో పడడం తప్పదంటారా?” అని అనుమానం వ్యక్తం చేశాను.

“అబ్బే, సుమారుగా పడితే చాలు. ఎందుకంటే “గోతిలో పడిన ఎన్నారై” అని గొప్ప పతాక శీర్షిక కి సరిపడా నటిస్తే చాలు” అన్నాడు రామోజీ రావు.

అది వినగానే నా బుర్రలో లైటు దేదీప్యమానంగా వెలిగి పోయింది.

“గోతిలో పడిన వరల్డ్ ఫేమస్ ఎన్నారై” అనే మకుటం ఇంకా బావుంటుంది కదాండీ?” అని రామోజీ రావుని రెచ్చగొట్టాను.

“ఏమిటి, మీరు తానా, ఆటాలకి ప్రెసిడెంట్ ఏమిటి కొంప తీసి?” రా.రా ఆవేశ పడిపోయాడు.

“అంత సీను లేదు కానండీ...నాకు ఎప్పటినుంచో వరల్డ్ ఫేమస్ అవ్వాలని ఉంది కానీ ఇంకా ఉత్తుత్తి ఎన్నారై గానే మిగిలిపోయాను. ఇప్పుడు మీరు వరల్డ్ ఫేమస్ అని తగిలించి పేపర్లో వేశారానుకోండి. మీకు గొప్ప పతాక శీర్షికా వస్తుంది. “ఈనాడు లో నన్ను వరల్డ్ ఫేమస్ గా గుర్తించారోచ్” అని మా క్వీన్ విక్టోరియా దగ్గర మార్కులు కొట్టెయ్య వచ్చును.” అని నేను నా బ్రిలియంట్  సలహా ఇస్తూ ఉండగా “ఏంటి సార్. మీరు గొప్ప స్మార్ట్ అనుకుంటున్నారా. లేక నేను ఉత్తి దద్దమ్మ అనుకుంటున్నారా?” అని ఫోన్ కట్ చేశాడు రామోజీ రావు. నేను తీసిన ఫోటోలు ఇక్కడా, ఫేస్ బుక్ లోనూ పెట్టుకోడం స్మార్ట్ పనేమో?

❖❖❖❖❖




కొంటె బొమ్మల మన బాపు

❖❖❖❖❖


Adyar Ananda Bhavan
SWEETS & SNACKS
SYDNEY
A2B VEG. RESTAURANT
Adyar Ananda Bhavan
OUR DELICIOUS FOOD AT YOUR CITY
Vegetarian Restaurant
Multi Cusine
Adyar Ananda Bhavan brings you exciting vegetarian food, making us a perfect place for dining with family or just a quick bite on the go. Food at our pure vegetarian restaurant is made using the fresh ingredients ensuring that we serve the healthiest food. For serving superior quality food at fair prices, Adyar Ananda Bhavan is reckoned among the best veg restaurants in Chennai and all over India and abroad.
Call Us At
(+02) 9633 2767
ORDER NOW
116 Wigram St
Harris Park
www.a2bsydney.com.au


❖❖❖❖❖



AMARAVATHI
DINE IN • RESTAURANT
Opening Hours
Mon-Sun: 11:00 am – 10:30 pm
Contact Details
AMARAVATHI Harris Park
42 Marion Street, Harris Park NSW 2150
02 8606 2279
AMARAVATHI Wentworthville
Shop 3 / 1-5 Dunmore Street, Wentworthville NSW 2145
02 8606 3333

## కందిపప్పు కావాలా బాబూ!

-శ్రీమతి కమల పరచ, కాలిఫోర్నియా

తీరికగా నవల చదువుకుంటున్న నాతో మా అమ్మాయి "ఇండియన్ స్టోర్స్ కు వెళుదాము రామ్మా" అని పిలిచింది. నవల పక్కన పెట్టి తన తో బయలుదేరాను. స్టోర్ లో ఏమేమి ఉన్నాయా అని చూస్తున్న నాకు, పక్క రాక్ దగ్గర నుంచి "ఇందులో కందిపప్పు ఏదిరా ? మనం ఏమి తీసుకోవాలి?" అని ఓ అబ్బాయి మాట వినిపించింది. తెలుగు మాట వినిపించగానే ఎవరో తెలుగువాళ్ళు ఉన్నారే అనుకుంటూ తొంగి చూసాను. ఇద్దరు కాలేజ్ స్టూడెంట్స్ లా ఉన్నారు. ఒక అబ్బాయి చేతిలో కందిపప్పు, సెనగపప్పు, పెసరపప్పు ఉన్న పొట్లాలు పట్టుకొని రెండో అబ్బాయిని అడుగుతున్నాడు.

"ఏమో రా మా అమ్మ వచ్చే ముందు చూపించి చెప్పింది కాని ఇప్పుడు గుర్తు పట్టలేకపోతున్నాను." అన్నాడు రెండో అబ్బాయి.

ఆ సంభాషణ వినగానే నా మనసు నా పెళ్ళైన కొత్తరోజుల్లోకి, పూనాకి వెళ్ళిపోయింది, అచ్చట్లు ముచ్చట్లు, చిటిపోటి అలుకలతో మా కొత్తకాపురం మొదలై అప్పటికి రెండు నెలలైంది. పూనాకు వచ్చే ముందు, వెళ్ళగానే సరుకులు ఏమి కొనుక్కుంటారు అని అమ్మ, అత్తయ్యగారు వంటకు కావాల్సిన పప్పులూ, బియ్యం తో సహా అన్నీ మూడు నెలలకు సరిపోను కట్టి ఇచ్చారు.ఇద్దరూ విడివిడిగానూ, కలిసీ ఏవి ఏవో, ఎట్లా వాడాలో చెప్పారు. సరే ఇహ కొత్తకాపురమూ, కొత్త మొగుడూ, కొత్తవంటా లో మూడునెలల సరుకులూ రెండు నెలలకే ఐపోయాయి. సరుకులన్నీ ఐపోతున్నప్పుడే ఏమండీ తో సామాన్లు తెచ్చుకోవాలీ అని చెపుతునే ఉన్నాను కాని ఏమండీకి, పరీక్షల మూలం గా టైం దొరకటం లేదు. పోనీ నేను కాలేజ్ నుంచి వచ్చేటప్పుడు తెచ్చుకుందామా అనుకుంటే, వచ్చీరాని హిందీ. దేనిని ఏమంటారో తెలీదు. పైగా హైదరాబాద్ లో ఉన్నప్పుడోసారి బజార్ కు వెళ్ళినప్పుడు అరటిపండ్లు బాగుంటే కొందామని ఎంతకిస్తావు బాబూ అని అడిగాను.

"సవా రూపియాకో డజన్" అన్నాడు. ఏది కొన్నా బేరం ఆడాలి కదా. వాళ్ళు చెప్పిన రేట్ కు కొంటామేమిటి అనుకొని "దేడ్ రూపియాకు దేదో" అన్నాను. అతను నా వైపు ఎగాదిగా చూసి ఇచ్చేసాడు. భలే బేరమాడాను అని సంతోషపడిపోతూ ఇంటికి వచ్చి అత్తయ్యగారితో చెప్పాను. ఆవిడ "ఓసి పిచ్చిపిల్లా సవ్వారూపియా అంటే రూపాయి పావలా. దేడ్ రూపియా అంటే రూపాయిన్నర. వాడు రూపాయి పావలాకి ఇస్తానంటే నువ్వు రూపాయన్నరకు తెచ్చావు" అన్నారు. నో అలా ఉండే నా హిందీ తో ఏమి కొంటాను?

ఇక ఆరోజు కాలేజ్ కు వెళ్ళే ముందు "ఏమండీ ఇంట్లో పెసలు తప్ప అన్నీ ఐపోయాయి. ఏమీ లేవు. ఈ రోజు సామాన్లు తెచ్చుకోకపోతే కష్టం" అన్నాను.

"పెసలు ఉన్నాయిగా, నీకు పెసరట్టు చేయటం బాగానే వచ్చిందిగా. ఈ రోజు కు పెసలు నానబోసి రాత్రి కి పెసరట్టు చేసేయి. ఈ రోజు ఎగ్జాం ఐపోయాక సాయంకాలం వెళ్ళి తెచ్చుకుందాము." అన్నారు ఏమండి.

కాలేజ్ నుంచి వచ్చాక సాయంకాలము షాప్ నుంచి వచ్చాక రుబ్బేందుకు ఓపిక ఉంటుందో ఉండదో అని పొద్దున నానబోసిన పెసలు రుబ్బి, తయారై ఏమండీ కోసం ఎదురుచూస్తున్నాను. ఏమండీ హడావిడి వచ్చి, "పదపద , ఎగ్జాంస్ ఐపోయాయని అందరమూ సినిమా ప్రోగ్రాం వేసుకున్నాము" అని హడావిడి చేసారు.

"సినిమాకా? సామాన్లు తెచ్చుకోవాలి కదా" అన్నాను.

"పరవాలేదు లే రాత్రికి, రేపు బ్రేక్ ఫాస్ట్ కూ పెసరట్టు, మాగాయి తినేద్దాము. అంతగా  ఐతే లంచ్ కూడా మెస్ లో తినవచ్చు. లంచ్ ఐనాక అటునుంచి అటే వెళ్ళి సామాన్లు తెచ్చుకుందాం. పద పద" అన్నారు.

సినిమా అయ్యాక అందరూ అక్కడే ఉన్న ఉడిపి హోటల్ లో కి నడిచారు. నేను అంత కష్టపడి రుబ్బిన పెసర పిండి పాడైపోతుంది అని గొణుగుతుంటే, ఏమండి మేము ఇంటికి వెళుతాము చెప్పి అని వచ్చేసాము. ఫ్రెషప్ ఐ అట్లు వేయటం మొదలు పెట్టాను. వేడివేడిగా అట్లు తిందామనుకుంటే వేసిన అట్టు వేసినట్లే పెనం కు అతుక్కుపోతోంది. దాని దుంపతెగ ఎంతకీ ఊడిరాదే! అట్లకాడ తో గీకీ గీకీ ఆ ముద్దను సింక్ లో పడేయటమూ, ఇంకోటి వేసి మళ్ళీ గీకటం. ఏమండీ కూడా ప్రయత్నం చేసారు. అబ్బే ఏమాత్రం లొంగలేదా పెసరట్టు. అదే పిండి, అదే పెనం, అదే స్టవ్. ఎప్పుడూ చేసేవే.మరి ఇప్పుడేమొచ్చింది వాటికి. రేపొద్దున బ్రేక్ ఫాస్ట్ కు కాదుకదా ఇప్పుడు డిన్నర్ కు కూడా లేకుండా పిండి మొత్తం అయిపోయి చేయి నొప్పి మాత్రం మిగిలింది. ఇద్దరమూ మొహామొహాలు చూసుకుంటూ కూర్చున్నాము. మొహాలు చూసుకుంటూ కూర్చుంటే కడుపు నిండదుగా! అప్పటికి రాత్రి పదకొండైంది. బయట కనీసం పండ్లేమైనా దొరుకుతాయేమో చూసొస్తానని ఏమండీ స్కూటరేసుకెళ్ళి చుట్టుపక్కలంతా వెతికారు. ఎక్కడా ఏమీ దొరకలేదు. ఇక చేసేదేమీ లేక రాత్రి కోసం తోడుబెట్టిన పెరుగు ఇద్దరమూ చెరో కప్పూ తిని, మరునాటి కాఫీ కోసం ఉంచిన పాలతో చేరో కప్ కాఫీ తాగి పడుకున్నాము. పెరుగూ, కాఫీ సూపర్ కాంబినేషన్ కదా!

మరునాడు బ్రేక్ ఫాస్ట్, లంచ్ మెస్ లో కానిచ్చేసాము. లంచ్ తరువాత మెస్ నుంచే కిరాణా దుకాణం వెళ్ళాము. దుకాణం లో ని పనిపిల్లవాడు "ఏమి కావాలి?" అని అడిగాడు. అవునూ ఏమేమి కావాలని చెప్పాలి? మళ్ళీ ఇద్దరి కీ అనుమానం. బియ్యం ను చావల్ అని, పిండిని ఆటా అని, పప్పును దాల్ అని అంటారని మాత్రమే తెలుసు. కానీ ఏవేవి ఎంతెంత కావాలని అడగాలి? కాస్త ఆలోచించి, "చావల్ అధా కిలో, దాల్ ఆధా కిలో" అని చెపుతుండగా ఆవాలని రాఈ అంటారనీ, జీలకర్రను జీరా అంటారనీ గుర్తొచ్చి, "రాఈ ఏక్ కిలో, జీరా ఏక్ కిలో, ఆటా ఏక్ కిలో" అని చెప్పాను. అతను "దాల్ కౌన్ సా దాల్?" అని అడిగాడు. అవునూ కంది పప్పు ను ఏమంటారు? అని ఇద్దరమూ ఆలోచించాము కాని తెలీలేదు. ఇంతలో దుకాణం పిల్లవాడు మిగితా సామాన్లు పొట్లు కట్టి తెచ్చాడు. ఇదేమిటి బియ్యం ఇంత తక్కువగా, ఆవాలూ జీలకర్ర ఇంత ఎక్కువగా ఉన్నాయి అని గడబిడ పడ్డాను. ఏమి దాల్ కావాలో చెప్పండి అన్నట్లు నిలబడ్డాడు.ఏమండీ "సాంబార్ చేసుకుంటామే ఆ దాల్" అన్నారు. అతను అది నాకు తెలీదు అన్నాడు అతను. ఇంతలో అక్కడే బల్ల ముందు కుర్చీలో కూర్చొని కునికిపాట్లు పడుతున్న దుకాణం ఓనర్ మా ఇబ్బంది చూసి లేచి వచ్చి "నయా సాదీ హువా క్యా? మదరాసీ హై క్యా?" అని అడిగాడు. ఏమండి అవును అన్నారు.

అప్పుడు ఆయన "ఇక్కడికి దగ్గరలో ఒక మదరాసీ వాళ్ళున్నారు. ఆ అమ్మ ఎప్పుడూ మా దగ్గరే సామానులు కొంటుంది. వెళ్ళి వాళ్ళ ను అడగండి. మీకు ఏమేమి కావాలో చెపుతారు." అని వాళ్ళ ఇంటి అడ్రస్ చెప్పాడు.

వాళ్ళ ఇల్లు తొందరగానే కనుక్కున్నాము. బెల్ కొట్టగానే ఒకాయన వచ్చి తలుపు తీసి, మమ్మలిని చూసి ఆశ్చర్యపోయి ఏమిటి అని అడిగారు. ఏమండి మమ్మలిని పరిచయము చేసుకొని, మాకు వచ్చిన ఇబ్బంది చెప్పి, దుకాణాదారు వాళ్ళ అడ్రెస్ ఇచ్చాడని చెప్పారు. ఆయన మమ్మలిని లోపలికి ఆహ్వానించి, మమ్మలిని కూర్చోమని "ప్రమీలా" అని పిలిచారు. లోపలి నుంచి ఒకావిడ వచ్చారు. ఇద్దరూ నడి వయసు దంపతులలా ఉన్నారు. ఆవిడను చూపిస్తూ, "నా భార్య ప్రమీల. నా పేరు రామారావు" అని మాకు పరిచయం చేసి "వీళ్ళు కొత్తగా పెళ్ళైన వాళ్ళుట. సరుకులు కొనుక్కోవటానికి దుకాణం కు వస్తే ఏమి కొనుక్కోవాలో తెలీలేదుట. శేర్ జీ మనింటికి పంపాడుట" అని ఆవిడకు చెప్పారు.

ఆవిడ మమ్మలిని మరీ ఏమీ తెలీని పిచ్చిమొహాలనుకుంటుందేమోనని, ఏమండీ ఏదో చెప్పబోయే లోపలే "అన్ని సరుకులూ కాదండీ. బియ్యం అర్ధకిలో, పిండి కిలో, ఆవాలూ జీలకర్రా కిలో కిలో చెప్పానండి. కానీ పప్పులను ఏమంటారో తెలీలేదు." అని గబగబా చెప్పేసాను.

రామారావుగారు "బియ్యం అర్ధకిలో, పిండి కిలో చెప్పావా? పిండి ఎక్కువెందుకు చెప్పావు ? ఆవాలు కిలో చెప్పావా? ఆవకాయ పెడతావా?" తమాషాగా అన్నారు.
ఏదో ఊపులో చెప్పానే కాని అసలుకే కొత్తవాళ్ళతో మాట్లాడాలంటే నే నాకు భయం. పైగా ఆయన అలా నవ్వుతూ అంటే ఇంకా భయం వేసింది. "ఏమండీ పొద్దునా సాయంకాలమూ ఫులకాలే తింటారండీ. అందుకని ఆటా కిలో చెప్పానండి. నాకు ఆవకాయ పెట్టటం రాదండి" అన్నాను బిక్క మొహం వేసుకొని భయం భయం గా.
"మీరూరుకోండి." అని ప్రమీలగారు ఆయనను మందలించి, "నువ్వూ రామ్మా. సరుకులు చూపిస్తాను" అని నా భుజం చుట్టూ ఆప్యాయంగా చేయి వేసి వంటింట్లోకి తీసుకెళ్ళారు. ఏమండి రామారావుగారిని అడిగి పెన్, పేపర్ తీసుకొని మా వెనుకే వచ్చి, "ఊరికే వినటం కాదు ఈ పేపర్ లో వాటి పేర్లు హిందీలో ఏమంటారో రాసుకో" అని నాకు ఇచ్చారు.
"కంది పప్పు ను తూర్ దాల్ అంటారు. మీకు నెలకు ఒక కిలో సరిపోతుంది. ఇది శెనగపప్పు. దీన్ని చన్నా దాల్ అంటారు. పోపులోకే కదా పావుకిలో చాలు." అని ఒక్కొక్క పప్పునూ చూపిస్తూ చెపుతున్న ఆవిడతో, "శెనగ పప్పు అంటే భక్షాలు చేస్తారు కదా. అదేగా ఐతే ఒక కిలో తీసుకుంటాను" అన్నాను.
"నీకు భక్షాలు చేయటం వచ్చా?" ప్రమీలగారు ఆశ్చర్యంగా అడిగారు.
"ఓ వచ్చండి. మా అత్తగారు చేస్తుంటే చూసాను" అన్నాను.
ఆవిడ ఇంకేమీ అనకుండా సరుకులన్నిటి పేర్లూ హిందీ లో చెప్పి, సుమారు మా కిద్దరికీ నెలకు ఎంత అవసరముంటాయో చెప్పారు. అన్నీ వివరంగా బుద్ధిగా రాసుకున్నాను. ఆ తరువాత కాసేపు  కబుర్లు చెప్పుకుంటూ కూర్చొని, ప్రమీలగారు పెట్టిన మైసూర్ పాక్, జంతికలూ తిని, చాయ్ తాగి ఆవిడకు థాంక్స్ చెప్పి లేచాము. అప్పుడప్పుడూ రమ్మని మమ్మలిని వాళ్ళు, వాళ్ళను కూడా మా ఇంటికి రమ్మని మేమూ ఆహ్వానించుకున్నాము. ఆ విధంగా నా వంటింటి మీద విజయం సాధించాను అని సంబరపడ్డాను.
మరునాడు ఆదివారం కావటం తో తీరికగా బ్రేక్ ఫాస్ట్ చేసి, పప్పు, పాలకూర కలిపి కుక్కర్ లో వేసి, స్టవ్ మీద పెట్టి, డైనింగ్ టేబుల్ దగ్గర కూర్చొని ఏదో రాసుకుంటున్న ఏమండీ పక్కన కూర్చొని దొండకాయలు కట్ చేస్తున్నాను. ఇంతలో "ఢాం" అని పది తుపాకులు ఒక్కసారే పేల్చినంత పెద్ద సౌండ్ వచ్చింది. ఇద్దరమూ ఉలిక్కి పడ్డాము. ఆ చప్పుడు ఎక్కడి నుంచి వచ్చిదో అర్ధం కాలేదు. ఇంతలో బయట నుంచి "కుమార్. . .  కుమార్ " అని గట్టిగట్టిగా పిలుస్తూ ఎవరో తలుపులు దబదబ బాదుతున్నారు. ఏమండీ గబగబా వెళ్ళి తలుపు తీసారు. పక్కింటి కాప్టెన్.బల్బీర్, ఆయన భార్య ఇంకా కిందింటి వాళ్ళు చాలా మంది అక్కడ ఉన్నారు. ఏమైందో మాకు అర్ధం కాలేదు.
బల్బీర్ "ఏమైంది?అంత పెద్ద చప్పుడు వచ్చింది. మీరిద్దరూ బాగానే ఉన్నారుగా?" అని కంగారుగా అడిగాడు.
"మాకేమయ్యింది? చప్పుడు మా ఇంట్లో నుంచి వచ్చిందా?" అన్నారు ఏమండి.
అందరూ ఇల్లంతా హడావిడిగా వెతుకుతున్నారు. ఇంతలో ఎవరో వంటింట్లో నుంచి "ఇక్కడ కుక్కర్ పేలింది"అని అరిచారు. అందరూ అటెళ్ళారు.
కుక్కర్ మూత ఊడి కిందపడిపోయి ఉంది. పప్పు పైన సీలింగ్ కూ, కిందా అంతా చల్లినట్లుగా పడి ఉంది. గాస్ స్టవ్ నొక్కుకుపోయింది.
"కుక్కర్ పేలి పైకి ఎగిరి, కిందకు స్టవ్ మీద పడి, కింద నేల మీద కు పడినట్లుంది" అన్నారు ఎవరో.
"ముందు గాస్ బంద్ చేయండి" అన్నారు ఎవరో. ఏమండి గబగబా లోపలికెళ్ళి గాస్ బంద్ చేసారు. అసలు కుక్కర్ ఎలా పేలింది అనుకోసాగారు అందరు.

బల్బీర్ వాళ్ళింటికి లంచ్ కు వచ్చిన కాప్టెన్ స్వామినాథన్ వాళ్ళ అమ్మగారు "కుక్కర్ లో నీళ్ళు తక్కువయ్యాయేమో, ప్రెషర్ ఎక్కువై పేలిపోయింది. సేఫ్టీ వాల్వ్ దగ్గర కడిగి నప్పుడు కొబ్బరి పీచో, మట్టో అడ్డంపడి మూసుకుపోయి ఉంటుంది. అందుకని సేఫ్టీ వాల్వ్ తెరుచుకోలేదు. ఇంకా నయం అమ్మాయి బయట ఉండబట్టి సరిపోయింది. వంటింట్లోనే ఉంటే ఏమయ్యేదో" అన్నది.

బిత్తరపోయి జరుగుతున్నదంతా అయోమయం గా చూస్తున్న నా దగ్గరకు వచ్చి ఏమండీ నా భుజం చుట్టూ చేయి వేసి దగ్గరకు తీసుకున్నారు. నన్ను కూర్చోబెట్టారు. అప్పటికి కాస్త తేరుకున్న నా దగ్గరకు ఆ పెద్దావిడ వచ్చి నా తల నిమురుతూ "భయం లేదులే. అదృష్టవంతురాలివి పెద్ద ప్రమాదం తప్పింది. కుక్కర్ లో ఏమి వేసావు ?" అని అడిగారు.

"పాలకూరా, పప్పు వేసాను పిన్నిగారు" అన్నాను.

అందరూ కాసేపు జరిగిన దాని గురించి మాట్లాడుకొని, మాకు జాగ్రత్తలు చెప్పి వెళ్ళారు. ఆ పిన్నిగారు ఏదో అనుమానం వచ్చినదానిలా "ఏ పప్పు వేసావు? ఎంత నీళ్ళుపోసావు?" అని అడిగారు. ఆవిడను లోపలికి తీసుకెళ్ళి నేను వేసిన పప్పు చూపించాను. "మీరు శెనగపప్పుతో వండుకుంటారా?" కాస్త అనుమానంగా అడిగారు.

"కాదండీ ఇది కంది పప్పే కదా?" అడిగాను నేను.

"కాదు శెనగపప్పు. దీనికి  ఎక్కువ నీళ్ళుపోయాలి. నువ్వు తక్కువ నీళ్ళుపోసావు. పైగా సేఫ్టీ వాల్వ్ మూసుకుపోయింది. అందుకే పేలింది." అని చెప్పి కందిపప్పుకూ, శెనగపప్పుకూ తేడా చూపించి, లేబుల్ మీద వాటి పేరు రాసి డబ్బా మీద అతికించుకో అని సలహా చెప్పి ఆవిడా వెళ్ళిపోయారు.

అప్పటికి స్టోర్ లో సామాన్లు కొనటం అయిపోయి, బిల్ కూడా పే చేసిన మా అమ్మాయి, "అమ్మా రా" అని పిలవటముతో కొత్తకాపురమూ, నా వంటిల్లు నుంచి బయట పడ్డాను.

ఇంకా "ఇంతకీ ఇందులో కందిపప్పు ఏదిరా?" అని తర్జనభర్జనలు పడుతున్న ఆ అబ్బాయిల దగ్గరకు వెళ్ళి "కందిపప్పు కావాలా బాబూ?" అని అడిగాను.

వాళ్ళిద్దరూ నా వైపు చూసి అవునాంటీ అన్నారు ఒక్కసారే. వాళ్ళకు కందిపప్పు చూపించి "దీని మీద తూర్ దాల్ అని రాసి ఉంటుంది. గుర్తుపెట్టుకోండి." అని చెప్పి మా అమ్మాయితో బయటకు నడిచాను.

❖❖❖❖❖



# సంగీత నాదామృతం __ కృతి

డా. పద్మ మల్లెల, సిడ్నీ



గత సంచికలో మనం కృతి దాని లక్షణాలు మరియు దాని లోని కొన్నిఅలంకారిక అంగాల గురించి తెలుసుకున్నాం. ఈ సంచికలో గత సంచికలోవి కాక మిగిలిన వాటిగురించి తెలుసుకుందాం. ముందుగా అసలు అలంకారిక అంగాలు ఏవంటే

1) చిట్టస్వరం
2) స్వర సాహిత్యం
3) సమిష్టి చరణం
4) మధ్యమకాల సాహిత్యం మొదలయినవి.

గత సంచికలో సమిష్టి చరణం, స్వరసాహిత్యం మరియు చిట్టస్వరం గురించి తెలుసుకున్నాం ఇక ఇప్పుడు సొల్లుకట్టు చిట్టస్వరం విషయం గురించి తెలుసుకుందాం. మనం ముందు ప్రస్తావించుకున్న చిట్టస్వరం అనే అంశం లో స్వరాలతో కలిసి మృదంగ జతులు స్వరం లో ఉంటే వాటిని సొల్లుకట్టు చిట్టస్వరం అనబడుతుంది. ఇవి ఎక్కువగా దీక్షితుల వారి కృతులలో కనపడతాయి. ఉదాహరణకి శ్రీ మహా గణపతిరవతుమాం అనే గౌళ రాగ కృతిలో మరియూ ఆనంద నటన ప్రకాశం అనే కేదార రాగ కృతిలో ఇటువంటి సొల్లుకట్టు చిట్టస్వరాలు కనపడతాయి. ఉదాహరణకి శ్రీ మహా గణపతిలోని సొల్లుకట్టు స్వరం ఈ క్రింది విధంగా ఉంది:

'పమ గమ రిగమ రిరిసపా'

పమ ధిమి రిగమ తణకు ఝుం. లాగా అన్నమాట.

ఇక మధ్యమ కాల సాహిత్యానికి మనకి తెలిసిన అతి ప్రసిద్ధ కృతి అయిన హంసధ్వని రాగంలోని వాతాపి గణపతిం అనే కీర్తనలో అనుపల్లవి తరవాత వచ్చే "వీతరాగిణం వినత యోగిణం" మరియు చరణం తరువాత వచ్చే 'కరాంబుజ పాశ బీజాపూరం' అనేవి ఈ మధ్యమకాల సాహిత్యం అనే అంశానికి చక్కని ఉదాహరణలు. త్యాగరాజ కీర్తనలలో తీసుకుంటే భజన సేయవే అనే కళ్యాణి రాగ కీర్తనలో పల్లవి , అనుపల్లవి ఒక కాలంలో 'నాదప్రణవ సప్తస్వర' అనే చరణం మరియూ ఈశ పాహిమాం అనే కీర్తనలోను 'సామాది నిగమ సంచర' అనే చరణం మధ్యమ కాల సాహిత్యాలుగానే ఉన్నాయి. ఇక కృతులలోని

తరువాతి అలంకార అంశం స్వరాక్షరం. స్వరాక్షరం అంటే 'సరిగమపదనీ' అనే సంగీత స్వరాలను ఆయా సాహిత్య భాగాలకు తగ్గట్టుగ సాహిత్య భావం ఇనుమడించేట్టు ఉపయోగించడం అన్నమాట. ఉదాహరణకి మనందరికీ చిరపరిచితమయిన సామజ వరగమన అనే కీర్తన అనుపల్లవిలో 'సామనిగమజ' అనే చోట 'సామనిగమ' అనే అక్షరాలు స్వరాక్షరం అన్నమాట.ఇంకా శ్రీ రామ 'పాదమా' అనే కృతిలో 'పాదమా' అనే చోట స్వరాక్షరం కనపడుతుంది. ఇంకా డా. బాల మురళీ కృష్ణ గారు మామానినీ అనే తోడి రాగ కృతిని ఆసాంతం స్వరాక్షరంలో రచించారు. ఇక త్యాగరాజ స్వామి వారి కీర్తనలలోని సాహిత్యాలంకారాలు సంగీతాలంకారలకు వన్నెలు దిద్దుతాయనటంలో ఎటువంటి సందేహము లేదు.

ఇక సంగీతరచనలలో తరువాతది పదం అనే అంశం. పదం అనేది మొదటగా అన్నమాచార్యుల వారి పద కవితలు మరియూ పురందరదాసు అంతకు పూర్వం తరువాత కల దాస సాహిత్యం అన్నీ పదాల కిందకే వస్తాయి. అలా చూస్తే భక్తి పారవశ్యం తో పాడే ఒక పాట లేక గేయాన్ని పదం కింద చెప్పుకోవచ్చు. అందు చేతనే అన్నమాచార్యుల వారిని పద కవితాపితామహుడని పిలవడం జరిగింది అని పుస్తకాలలో పేర్కొనటం జరిగింది. అయితే జాగ్రత్తగా పరిశీలిస్తే జయదేవుడి అష్టపదుల రూపంలో సాహిత్యం సంగీతరూపం లోకి వచ్చేముందు మనకి ఒక్క కవిత్వం మాత్రమే కన పడుతుంది. ఇటువంటి కవిత్వ పరమయిన కావ్యాలలో మరియూ ఇతిహాసాలలో పాట అనేది మొత్తం కావ్య రూపం లో ఒక పాత్ర పాడారు అని పేర్కొన్నట్టు  మాత్రమే కనపడుతుంది. ఉదాహరణకు రామాయణం లో లవకుశుల గానం అంతకు మునుపు నారద తుంబురు గానం అని పేర్కొన్నారే గాని వారు ఏం పాడారో మనకు ఆధారాలు లేవు. కేవలం వారు నారాయణ నామాన్ని పాడి ఉంటారని మనం ఊహించుకోవచ్చు. ఒక రకంగా నాట్యం గానం కేవలం దేవతలకు అమర సభలకు గంధర్వాదులకు మాత్రమే పరిమిత మయినప్రక్రియగా కనబడుతుంది.అటువంటి గానం అనే ప్రక్రియను మానవులకు అందించే ప్రయత్నంలో, కవిత్వం పండితులకు మాత్రమే అర్ధమయేది కనుక కవిత్వం పామరులకు అర్ధమయే ప్రక్రియను ఆరంభించటానికి పద కవిత్వం ఆరంభ మయిందని ఊహించవచ్చు. ఇంకొక ఊహించి గమనించ తగ్గ విషయం ఏమిటంటే రాజాస్థానాలలో నాట్యానికి ఆలంబనంగా జంత్ర గాత్రదులు ఉండేవని. ఇక జయదేవుల వారు మొదటగా పాటలో వ్యక్తులను(రాజులను) కాక శృంగార రచనలే అయినప్పటికీ భగవంతుని గురించి పాడటం నర్తించటం అనే విషయాలు మొదలయినాయని  తార్కాణాలు కనబడుతున్నాయి. కనుక ఈ పదం అనే సంగీత రచన గురించి ఇంకా కూలంకషంగా వచ్చే సంచికలో తెలుసుకుందాం.
ఇక ఈ మేనెలలో త్యాగరాజ స్వామి మరియు అన్నమాచార్యుల వారి జయంతులు వరుసగా వైశాఖ శుద్ధ సప్తమి మరియు పౌర్ణమి అంటే ఈ సంవత్సరం may 18 th and 26$^{th}$ వస్తున్నయ్యి కనుక వారిరువురకూ నమస్సుమాంజలులు సమర్పించుదాం. ఇక కీర్తనల పరంపర లో బిలహరి రాగంలోని త్యాగరాజ స్వామి వారి కీర్తన ఇంతకన్నానంద మేమి గురించి చూద్దాం. ముందుగా కీర్తన  సాహిత్యం:

పల్లవి:

ఇంత కన్నానంద మేమి ఓ రామ రామ ॥ఇంత॥

అను పల్లవి:

సంత జనుల కెల్ల సమ్మతమై యుండు కాని ॥ఇంత॥

చరణాలు:

1) ఆడుచు నాదమున పాడుచు ఎదుట రా
   వేడుచు మనసున గూడి యుండేది చాలు ॥ఇంత కన్న॥

2) శ్రీ హరి కీర్తనచే దేహాది ఇంద్రియ స

మూహములు మఱచి సోహమైనదే చాలు ॥ ఇంత కన్న ॥

3) నీ జపముల వేళ నీ జగములు నీపై

రాజిల్లునయ్య త్యాగరాజ వినుత చరిత ॥ఇంత కన్న ॥

ఈ కీర్తన లో తకార, డకార, హకార మరియు జకార ప్రాసలు కీర్తన ఆసాంతం కనపడతాయి. ఇక కీర్తనలలోని భావన పరంగా చూస్తే రామ నామ జప మాధుర్యాలు చక్కగా అవగతమవుతాయి. మొదటి చరణం లో దైవ కీర్తన మొదలు ఎలా చేయాలి వివరణ కనపడుతుంది. రెండవ చరణం లో 'సోహం హంస శ్శివః' అనే ఆత్మ తత్వం ఆవిష్కరించ బడింది. ఇక చివరి చరణంలో త్యాగరాజ ఆత్మ తత్వమైన రామతత్వం బహు చక్కగా ఎలా ఆయన నామ జపం తో జగాలన్నీ రామమై విలసిల్లుతాయో కళ్ళకు కట్టినట్టుగా వివరించారు కదా అయ్యవారు!

ఈ చక్కని కీర్తనను స్మరించుకుంటూ ఆయన జయంతిని మరియు అన్నమయ్య వారి నీ స్మరించుకుంటూ మళ్లీ వచ్చే సంచికలో కలుసుకుందాం.

సంగీత విద్వాంసురాలు శ్రీమతి ఎమ్. ఎల్. వసంతకుమారి గారి గళంలో ఈ కీర్తనను క్రింద లింకు ద్వారా విని ఆనందించండి.

https://www.youtube.com/watch?v=Mfu4p4ePRvI

❖❖❖❖❖




❖❖❖❖❖

# శిధిల నగరం – 2

(నెవిల్ షూట్ నవల "Ruined city" కి అనువాదం)

అనువాద కర్త: జి.వి.సోమనాధ శాస్త్రి (సోమసుధ), హైద్రాబాద్

(మోరీస్లే కార్పొరేషన్ సమావేశం ముగిసాక,భార్య తమ యింట్లో ఏర్పాటు చేసిన విందుకు హాజరవుతాడు వారన్. అక్కడ చెరిటాన్ కి బులంగో మైన్లను అంటగట్టాలని చూసే సర్ జాన్ కోహెన్ కు అడ్డుపడతాడతను. చెరిటాన్ కి వీడ్కోలు చెబుతూ తను యిలాంటి విందుకు హాజరు కాకుండా ఉండాల్సిందని అంటాడు. తరువాత.....)

అతను యువకుణ్ణి గుమ్మం దగ్గర దిగవిడిచి యింట్లోకి వచ్చాడు. అతని భార్య ఆఖరి అతిధి అయిన అరబ్బుతో మాట్లాడుతోంది. హాల్లో ఉన్న వాళ్ళ వద్దకు వారన్ రాగానే యిద్దరూ మాట్లాడుకోవటం ఆపేసారు.

"ప్రిన్స్ ఆలీ! ఈ సాయంత్రం మీరిక్కడకు వచ్చినందుకు చాలా ఆనందంగా ఉంది" వారన్ మర్యాదగా అతనితో అన్నాడు. "మీరు మళ్ళీ వస్తారనుకొంటున్నా!"

వారన్ మాటలకు అరబ్బు తెల్లబోయాడు. ఆలివ్ రంగు శరీర వర్చసు ఉన్న అతని ముఖం గద్ద ఆకారంలో ఉంటుంది.

"తప్పకుండా వస్తారు!"

అతని ఆలివ్ రంగు ముఖం గోధుమరంగు లోకి మారింది. "ఇంతకు ముందెప్పుడు యింతగా ఆనందించలేదు" ముఖప్రీతికి ప్రిన్స్ బదులిచ్చాడు. "అంతా మీ దయవల్లనే!" అంటూ వారి వద్ద సెలవు తీసుకొని వెళ్ళిపోయాడతను.

"నువ్వు ఆనందించావా?" వారన్ భార్యను చూసి అడిగాడు.

ఆమె నిర్లక్ష్యంగా ఆవులించింది. "ఏ మాత్రం లేదు. ఆ కుర్రాడు. . .చెరిటాన్ పెద్ద నస. వయొలెట్ కోరిందని తప్ప, మామూలుగా అతన్ని పిలిచే ఉద్దేశం నాకు లేదు. అంతేగాక ఆ ముసలాయన. . . .సర్ జాన్ ఏదో పని మీద యితనితో మాట్లాడుతానని అన్నాడు. జనాలు యిలాంటి చోట ఎందుకు సర్దుకొని పోలేరో. . ."

వారన్ ముక్కోపియైన భార్య ముఖకవళికలను గమనించాడు. అతను చిరు మందహాసం చేసి, "వచ్చిన వాళ్ళు ఏ విధమైన వినోదాన్ని కోరుకొంటారో, నువ్వు ఆ రకమైన దాన్నే ఏర్పాటుచేసి ఉండాల్సింది" అన్నాడతను.

వారిద్దరూ మాట్లాడుకొంటూ మేడ మీద కెళ్ళారు. వారన్ తన గదిలోకి వెళ్ళిపోయాడు. నిప్పుగూటిలోని మంట యొక్క కాంతి ఆ గది గోడల మీద, పైకప్పు మీద ప్రతిఫలిస్తోంది. దాని వెచ్చదనం తగిలేంత దగ్గరలో ఉన్న కుర్చీ మీద అతని పైజమాలు ఆరబెట్టబడ్డాయి. బాగా అలసిపోయిన అతను బూట్లు విప్పుకోవటానికి కూర్చున్నాడు. ఉన్నట్లుండి పెద్దగా చెవుల్లో హోరు మొదలై తగ్గటం లేదు.

"దేవుడా!" బాధగా గొణుక్కొన్నాడు. "ధూర్తుడైన నీగ్రోవాడు. . ." ఈ సమయంలో అతన్ని దూషించటం అన్యాయమేనని తనకు తెలుసు. తమ వంశంలో ఆరేడు తరాల్లో ఎక్కడా ప్రిన్స్ ఆలీగా మారిన నీగ్రో రక్తం లేదు.

అతని బుర్రలో చెలరేగే వ్యాపార బాధలు, బాధ్యతలు రక్తంపై ఒత్తిడిని పెంచి చెవుల్లో హోరుగా మారింది. అతను తప్పక నిద్రపోవాల్సిన స్థితి. డ్రెస్సింగ్ టేబిల్ వద్దకెళ్ళి, సొరుగులోనుంచి తెల్లగా ఉన్న చిన్న పెట్టెను తీసాడు. దానిలోనుంచి ఒక చిన్న సీసాను అందుకొన్నాడు. అది ఖాళీగా ఉండటంతో, దాన్ని కిటికీలోంచి బయటకు విసిరేసి, సొరుగులోంచి కొత్త పాకెట్టును తీసుకొన్నాడు. దానిలో నుంచి మూడు నిద్రమాత్రలను చేతిలో వేసుకొని మింగాడు. మందు ప్రభావంతో కొద్దిగా ఉపశమనం కలిగినట్లు అనిపించింది. ఎలాంటి బాధలు ప్రస్తుతం తనను యిబ్బంది పెట్టడం లేదు. అవి ఆ రోజు జరిగిన, అంతగా పట్టించుకోనవసరం లేని సంఘటనలుగా మారిపోయాయి. ప్రిన్స్ ఆలీ కూడా ఒక చిన్న సంఘటన - అంతే!

మరునాడు ఆఫీసుకెళ్ళే సమయానికి అతని భార్య కనపడలేదు. అలవాటు ప్రకారం తన డ్రైవర్ డొనాగ్ తో కారులో బయల్దేరాడు. అది వారాంతపు సెలవైన శనివారమే అయినా, ఆర్థికమాంద్య పరిస్థితుల్లో దాన్ని అంతగా లెక్క చేయదలచుకోలేదు.

ఆ వారంలో అతను రెండు రోజులు ఆఫీసుకి రాలేదు; మళ్ళీ బయటకెళ్ళే అవకాశం లేకపోలేదు. అందుకే మోర్గాన్, తన మహిళా కార్యదర్శి, హెడ్ అక్కౌంటెంట్, ముగ్గురు గుమాస్తాలతో కలిసి పేరుకొని పోయిన పనిని పూర్తి చేయాలని కూర్చున్నాడు. మధ్యాహ్నం ఒక శాండ్ విచ్, సోడా కలిపిన విస్కీ తీసుకొని తిరిగి పనిలో పడ్డాడు. కొన్ని గంటల తరువాత కార్యదర్శికి ఉత్తరాన్ని చెబుతున్న అతను ఒక వాక్యం మధ్యలో ఆపాడు. అతనిలో ఉన్నట్లుండి చిరాకు చోటు చేసుకొంది.

"ఇవ్వాల్టికి చాలు. ఇక ఇంటికెళ్దాం" అంటూ తన కార్యదర్శికి చెప్పాడు.

"మీ యిష్టం" అందామె. "చెక్ రిపబ్లిక్ కి చెల్లింపులు బదిలీ చేయటం ఒక్కటే మిగిలింది సార్! వాటిని సోమవారం చూసుకోవచ్చు."

"ఎప్పటిలోగా చెల్లించాలి?" అడిగాడతను.

"పధ్నాలుగు దాటాక."

"వాటిని బుధవారం ఉదయం నా ముందు పెట్టు. సోమవారం నేను రావటం లేదు. రేపు రాత్రి కాలిన్స్ తో కలిసి తూర్పు యార్క్ షైర్ లోని హల్ పట్టణానికి వెడుతున్నాను. పారగాన్ నుంచి సోమవారం ఉదయం నాకు ఫోను చేసి, ఆ తరువాత పోస్టు పంపించు."

"మంచిదండి."

వారన్ తన చేతిగడియారాన్ని చూసుకొన్నాడు. శీతాకాలం కావటాన ఎప్పుడో చీకటి పడింది. సమయం ఏడున్నర అవుతోంది. "ఇంత ఆలశ్యమైందని గమనించలేదు" అన్నాడతను.

తను వెళ్ళేటప్పుడు ఆఫీసంతా ఒకసారి చుట్టి వచ్చాడు. ముగ్గురు గుమాస్తాలు, ఆడ కార్యదర్శి తమ కోటులను వేసుకొన్నారు. చివరగా అతను ఆగి వాళ్ళతో మాట్లాడాడు.

"క్షమించండి.  చాలా ఆలశ్యమైంది" అని మర్యాదగా వాళ్ళకు చెప్పాడు.  "అదీ శనివారం వచ్చారు.  నాతో ఉన్నందుకు ధన్యవాదాలు" అని చెప్పి స్వింగ్ డోర్ల మధ్య నుంచి నిర్మానుష్యమైన నగర వీధిలోకి వెళ్ళిపోయాడు అతను.

"సాగినంత కాలం మంచిదే!" ఒక గుమాస్తా సణిగాడు.  "సమయ మెంతయిందో చూసావా?  ఏడున్నర!"

"ఎక్కువ గంటలు, ఎక్కువ డబ్బు" మరొకడన్నాడు.  పెళ్ళయిన అతనికి వారన్ ఓవర్ టైం చెల్లిస్తాడు.

యువతి తలపై టోపీని పెట్టుకొంది.  "ఆయన బాగా అలిసిపోయినట్లున్నారు" అందామె.  "ఆయన భార్య గురించి బయట చెప్పుకొనేదంతా నిజమేనా?" కుతూహలంగా మిగిలిన వాళ్ళను అడిగింది.

వారన్ యింటికెళ్ళి ఒంటరిగా భోజనం ముగించాడు.  అతని భార్య భోజనం చేసేసిందని, ఎవరితో అన్నది తనకు తెలియదని బట్లర్ చెప్పాడు.

మరునాడు ఆదివారం మధ్యాహ్న భోజనం ముగించి వారన్ హల్ పట్టణానికి బయల్దేరాడు.  ఉత్తర దిక్కుగా పోయే రైల్లో మత్తుగా జోగుతూ, మధ్యలో ఉలికిపడి లేస్తూ  బోగీలో ఒంటరిగా ప్రయాణించాడతను.  సాయంత్రానికి హల్ పట్టణం చేరి హోటల్లో ఒంటరిగా భోజనం ముగించాడు.  ఆ ఊరి తీరుతెన్నుల గురించి ఒక అభిప్రాయానికి రావటానికి, అతని వ్యాపార సహచరులకు తన రాక గురించి తెలియపరచలేదు.  ఆ రాత్రంతా ఒంటరిగా గడపాలని నిర్ణయించుకొన్నాడు.

రాత్రి భోజనమయ్యాక విసురుగా గాలి వీస్తున్న ఖాళీ వీధుల్లో నడక సాగించాడు.   అతనికి ఆ ప్రాంతంపై సరియైన నమ్మకం కుదరక, అక్కడ వ్యాపారం చేయాలంటే జాగ్రత్తగా ఉండాలని తీర్మానించుకొన్నాడు.

అతను మంచంపై పడుకొన్నాడే గాని తెల్లవారుఝాము వరకూ మెలకువగానే ఉన్నాడు.  చివరికి లేచి నిద్రమాత్రలు వేసుకొన్నాడు.

మరునాడు హల్ పట్టణంలో సమావేశానికి హాజరయ్యాడు.  కానీ రోజంతా అసంతృప్తిగా గడిచిపోయింది.  ఇక్కడ వ్యాపారం అతనికి సంతృప్తికరంగా అనిపించలేదు.  ఆ సాయంత్రం సమావేశం చివరలో, ఆరు నెలల్లోగా పురోగతిని చూపించాలని షరతు పెట్టి, రాత్రి రైలుకి లండన్ బయల్దేరాడు.

శీతాకాలపు తొలిసంజెలో కింగ్స్ క్రాస్ వద్దకు అతని కారు వచ్చింది.  దానిలో యింటికి చేరుకొని స్నానం చేసి, ముస్తాబై ఒక కప్పు కాఫీ తాగాడు.  తరువాత అతను ఆఫీసుకి వెళ్ళాడు.

సాయంత్రం ప్లంబర్గ్ ని పంపేసి స్టేట్ ఫర్ ఇండియా కార్యదర్శితో క్లబ్ లో భోజనం చేసాడు.  వాళ్ళిద్దరూ రాత్రి చాలాసేపు మాట్లాడుకొన్నారు.

బుధవారంలో చాలా భాగం హైన్రాత్ తో ప్రశాంతంగా గడిచిపోయింది.  ఫిన్నిష్ వ్యాపార విషయం ఆరోగ్యకరమైన ముగింపుకి వచ్చింది.  గత వారం తాను వెళ్ళటం వల్ల ఒక మంచి పని సాకారమైనట్లు అతనికి అనిపించింది.

సాయంత్రం యింటికి ఫోను చేసి, ఆ రాత్రి తనతో భోంచేస్తానని, తరువాత సినిమాకు తీసుకెడతానని భార్య ఎలిస్ కి చెప్పమన్నాడు. బట్లర్ ఇవాన్స్ అతని భార్య లేడీ కొహెన్ తో కలిసి పారిస్ వెళ్ళిందని చెప్పాడు. దానితో రాత్రి ఒంటరిగానే వారన్ భోజనం కానిచ్చాడు.

మరునాడు ఉదయాన్నే విమానంలో పారిస్ వెళ్ళి, టాక్సీలో పది గంటలకు ముందే సమావేశం జరిగే చోటికి అతను చేరుకొన్నాడు. ఒక గంట పాటు ఫిన్నిష్ అధికారులతో మాట్లాడి, హైన్రాత్ బంధువుతో మధ్యాహ్న భోజనం ముగించాడు. ఒక గంట ఊరిలో తిరిగాడు. నాలుగు గంటలకు హోటల్ స్ప్లెండీడ్ లో సమావేశానికి హాజరై, ఎనిమిది గంటలకు ఆనాటి వ్యాపార లావాదేవీలకు స్వస్తి పలికాడు.

"మిత్రమా!" ప్రముఖ ఫిన్లాండ్ వ్యక్తి అతన్ని స్నేహపూర్వకంగా పిలిచాడు. "పగలంతా కష్టపడ్డాం. రాత్రి కలిసి భోజనం చేద్దాం" అంటూ ఆహ్వానించాడు.

హెడ్ వెయిటర్ వారికి అతి మర్యాదగా వంగి నమస్కరించి, తోట విభాగంలో వారికి కేటాయించిన సీట్ల వద్దకు తీసుకెళ్ళాడు. అక్కడ వారు మధ్యలో ఎలాంటి అంతరాయం కలగకుండా మాట్లాడుకోవచ్చు. వాళ్ళిద్దరూ భోజనం చేస్తూ అప్పుడప్పుడు నాట్యం చేస్తున్న వారి గురించి వ్యాఖ్యానించుకొన్నారు.

ఉన్నట్లుండి వారన్ హెడ్ వెయిటర్ ని పిలిచాడు. "అటు వైపు బల్ల దగ్గర రంగు సూటు వేసుకొన్న పెద్దమనిషి ప్రిన్స్ ఆలీ సయ్యద్ కదూ?" అడిగాడతను.

"అవునండీ!" హెడ్ వెయిటర్ బదులిచ్చాడు. "ఆయన దొరగారికి స్నేహితుడా?"

"పరిచయస్తుడు" నిర్లక్ష్యంగా బదులిచ్చాడు వారన్. "అతను ఈ హోటల్లోనే ఉంటున్నాడా?"

"అవునండీ!"

"మరి అతని పక్కనున్న స్త్రీ?"

"అయ్యా. . ." అంటూ అర్ధోక్తిలో నవ్వాడతను.

"నేనామెను ఇంగ్లాండ్ లో కలిసినట్లు అనిపిస్తోంది" శాంతస్వరంతో చెప్పాడు వారన్. "ఆమె పేరేమిటో తెలుసుకొని చెప్పగలవా?"

"తప్పకుండా!"

అతను జనాల్లో కలిసిపోయాడు. కొన్ని నిమిషాల తరువాత తిరిగొచ్చాడు. "అయ్యా! ఆవిడ పేరు మిస్ నాటన్. ఆంగ్లేయురాలని రిజిస్టర్ లో వ్రాసి ఉంది."

"అవును" వారన్ నిర్లక్ష్యంగా తలూపాడు. "ఆమె కూడా అతని గదిలోనే ఉంటోందా?"

"అంతేకదండీ!" వెకిలిగా నవ్వాడతను.

"విషయం చెప్పినందుకు సదా కృతజ్ఞుణ్ణి" అన్నాడు వారన్.

అతను వంగి నమస్కరించి వెళ్ళిపోయాక, వారన్ తన తోటివారి వైపు తిరిగాడు. "ఒకే వ్యక్తి చాలామందిని కలుస్తూ ఉంటాడు కద!" క్షమాపణాపూర్వకంగా వారితో అన్నాడతను.

వారితో భోజనశాలలో చాలాసేపు గడిపాడతను. చివరలో వారికి క్షమాపణలు చెప్పాడు. "లండన్ వెళ్ళటానికి రేపు ఉదయం విమానాన్ని పట్టుకోవాలి. ఈలోగా కాసేపు నిద్రపోవాలి. ఇరవయ్యవ తారీఖున మనమంతా లండన్లో మరొకసారి కలుద్దాం. ఆ సమావేశం కోసం ఆనందంగా ఎదురుచూస్తాను" అంటూ వారికి వీడ్కోలు చెప్పాడు.

వాళ్ళు వెళ్ళిపోయాక విశ్రాంతి మందిరం వైపు నడిచాడు.

"ప్రిన్స్ ఆలీ సయ్యద్. అతను తన గదిలో ఉన్నాడా?"

అతని ప్రశ్నకు కౌంటర్లో మనిషి వివరాలను తెలుసుకొందుకు ఫోనెత్తాడు. ఈలోపున వారన్ అక్కడ ఉన్న విమాన, పొగ ఓడల పోస్టర్లను చూడసాగాడు. 'ఇంక ఊరుకొనేది లేదు. ఇదే ఆఖరు' అని మనసులో అనుకున్నాడు.

"మీ పేరు?"

"హెన్రీ వారన్ని కలుస్తారేమో అడుగు."

ఆ మనిషి ఫోనులో మాట్లాడాడు.

"పైకి రమ్మంటున్నారు."

వారన్ వేగంగా లిఫ్ట్ లో పైకెళ్ళాడు.

(సశేషం)

❖❖❖❖❖



## తెలుగువాణి

### *Radio 2TripleO FM 98.5MHz*

*8 -10AM on Saturday – Sydney Time*
*2.30 -4.30 AM on Saturday - India Time*
*(Please check for equivalent Local time@ your place)*

*Listen to Teluguvani on Radio 2Triple O FM 98.5MHz or DAB 985 or Listen audio by dialing: +61 2 8080 5650 Or Tunein App on Android / iPhone*

*Mrs Raja Tallapragada – Convener*

*Mr Chandrasekhar Raghavaraju -Coordinator*

*Mr Sai Gollapudi - Coordinator*

*For sponsorship and other details contact : Convener on 0422 953 668 or*

*Email: vani@sydneytelugu.org*

*Follow the links below :*

*https://Radio2tripleo.com.au*
*http://s7.viastreaming.net/8500/m*
*https://www.facebook.com/telugu.vani.52*

ఈవారం ప్రశ్న సమాధానం: *Please click the link below:*
*https://www.sydneytelugu.org/resources/evaram-prasna*

❖❖❖❖❖




# ఓ అమ్మ కథ

శ్రీమతి పెయ్యేటి శ్రీదేవి

అయిదేళ్ళ కూతురు స్నిగ్ధకి అన్నం తినిపించి, కథలూ అవీ చెప్పి నిద్ర పుచ్చింది సుజాత. సడన్‌గా నిద్రలేచి "అమ్మా! అన్నయ్య ఎప్పుడొస్తాడు?' అనడిగింది. కానీ నిద్ర నుంచి లేవలేదు. నిద్రలో కలవరిస్తోంది. స్నిగ్ధని మెల్లగా జోకొట్టి తను కూడా పక్కన వాటేసుకుని పడుకుంది. సుజాతకి నిద్ర పట్టటం లేదు. ఏవో ఆలోచనలు, తీరని బాధ, ఆవేదన. ఎంత వద్దనుకున్నా వచ్చే కన్నీరు ఆపుకోలేక పోయింది. ఎవరికీ చెప్పుకోలేని తన బాధ మరచిపోవడానికి ప్రయత్నిస్తూ, చిగురంత చిన్ని ఆశతో మనసుని జోకొట్టుకుంది. కాని బతుకుమీద నిరాశ. అయినా బతకాలి. చిన్నారి స్నిగ్ధ కోసమైనా బతకాలి, తప్పదు.

'ఏ తల్లి అయినా పిల్లల కోసమే బతకాలను కుంటుంది. వాళ్ళు జీవితంలో స్థిరపడ్డాక భర్త చేతుల మీదుగా పోవాలనుకుంటుంది. మన పురాణకాలం నుండి వస్తున్న భారత స్త్రీ మనోగతం అదే!

స్నిగ్ధ పూర్తిగా పడుకున్నాక మెల్లగా లేచి, ఇంటర్నెట్ ఆన్ చేసింది సుజాత. ఫేస్ బుక్ ఓపెన్ అయింది.

'ఓ తండ్రి మహానుభావుడు ల్యాప్ టాప్ చూసు కుంటున్నాడు. ఎనిమిది నెలలు ఉన్న పిల్లవాణ్ణి గోడకి స్టిక్కర్లువేసి, వేలాడదీసి, తన పని తను చూసుకుంటున్నాడు. అందరూ లైకులు, కామెంట్లు ఇస్తున్నారు. అది నచ్చక విమర్శించిన వాళ్ళని దుర్భాషలాడుతున్నారు. రానురాను ఇరుగుపొరుగు గొడవలా తయారయ్యేలా ఉందని విమర్శించిన వారు ఊరుకున్నారు. పూర్వం పక్కపక్క ఇళ్ళ వాళ్ళు పడకపోతే, గోడ అవతల నుంచి వాళ్ళు, ఇవతల నుంచి వీళ్ళు గట్టిగా పోట్లాడుకునేవారు. ఇప్పటి రోజుల్లో ఇంటర్నెట్ వచ్చాక ఫేస్ బుక్ లో పోట్లాడుకుంటున్నారు.

ఇప్పుడు ప్రపంచమంతా కంప్యూటర్లో ఒదిగి పోయింది. భూలోకం, ఫేస్బుక్ లోకం అయిపోయింది. అందుకే ఎక్కడ, ఏ మారుమూల ఏం జరుగుతున్నా అన్ని విషయాలు, తెలియకూడనివి కూడా అందరికీ తెలుస్తున్నాయి.

ఆలోచిస్తూ మరో క్లిప్పింగ్ చూస్తోంది. ఓ ఏడాది బాబేమో, బోర్లా పడుకుని నోట్లో మూడు వేళ్ళూ వేసుకుని టెన్షన్ తో హిందీ పేపరు చూస్తున్నాడు. దేనికో తెలుసా? ఎల్.కె.జి. రిజల్ట్స్ కోసం! అంత వేదనలోనూ సుజాతకి ఫక్కున నవ్వొచ్చింది. బుజ్జిబాబు, ఎంత బాగున్నాడో అనుకుంది. మళ్ళీ అంతలోనే బాధ. తన బాబు అచ్చం ఇలాగే ఉండేవాడు.

మరో క్లిప్పింగ్, ఇంకో బుజ్జిగాడు. వాడూ ఓ మూల నిల్చుంటాడు. ఎల్.కె.జి. అయిపోయింది. స్కూలుకెళ్ళనంటున్నావ్, వెళ్ళకుండా ఏం చేస్తావురా?' అని తండ్రి అడుగుతాడు. 'జాబ్ చేస్తా' అంటాడు. 'ఏం జాబ్ చేస్తావురా?' ఎల్.కె.జి. వాళ్ళకి ట్యూషన్ చెబుతా'. ఆ చిన్నబాబుని చూసి పగలబడి నవ్వింది సుజాత. మళ్ళీ తన బాబు గుర్తొచ్చాడు. మనసు కలుక్కుమంది.

సుజాత నవ్విన నవ్వుకి ఉలికిపాటుతో లేచింది. అత్తగారు. 'ఏమే, ఇంకా పడుకోలేదా? త్వరగా పడుకో' అంటూ

నిద్రలోకి జారుకుంది ఆవిడ. -

సుజాత మళ్ళీ మౌస్ ముందుకి జరిపింది. ఈసారి వీడియో క్లిప్పింగ్ మీద క్లిక్ చేసింది.

'ఒక గట్టుమీద బుద్ధిగా పడుకున్న కుక్కని ఒక కోతి కవ్విస్తోంది. తోక లాగి, కాలు లాగి ఏడి పిస్తోంది. కుక్క మొరగ్గానే, గట్టుదిగి పారిపో తోంది. మళ్ళీ గట్టెక్కి కుక్కని తన కాలుతో దాని తోక లాగడం, మళ్ళీ కుక్క అరవగానే అందకుండా పారిపోవడం... అందుకే కామోసు కోతి చేష్టలంటారు. అంత బాధలోనూ ఆ కోతి చేష్టలకి నవ్వుకుంది సుజాత.

మళ్ళీ మౌస్ జరుపుతూ ఇంకో వీడియో క్లిప్ నొక్కింది. ఇదీ కోతి చేష్ట. కానీ విచిత్రమేమంటే ఈసారి దాని అల్లరి రెండు పెద్ద పులుల మీద. ఆ పెద్దపులులు తోక లాగడం, అవి దానిమీద కొచ్చేలోగా మెరుపుతీగలా చెట్టుమీదకెళ్ళిపోవడం, మళ్ళీ ఒక చేత్తో చెట్టు ఊడ పట్టుకుని మరో చేత్తో పెద్దపులిని కవ్వించడం, మళ్ళీ చెట్టుమీదకెళ్ళడం... అంత పెద్ద పులి కూడా పాపం కోతి చేష్టలకి లోకువే.

మరో వీడియో క్లిప్పింగ్ మీద ఆగింది మౌస్.

ఒక వయసు మళ్ళినావిడ 'అహ నా పెళ్ళంట' పాటకి డాన్స్ చేస్తోంది. మరో క్లిప్పింగ్ లో ఇంకా పెద్దా విడ మ్యూజిక్ కి డాన్సు చేస్తోంది. నవ్వుకుంది సుజాత. ఒకప్పటి రోజుల్లో టీవీలు లేవు. సెల్ఫోన్ కాదు కదా, మామూలు ఫోన్ కూడా లేదు. ఇంట ర్నెట్ లేదు. చెత్త సినిమాలు లేవు. అప్పటి వాళ్ళ జీవితాలు ఎంత సంప్రదాయ బద్ధంగా , సంస్కారవంతంగా, పద్ధతిగా, నీతి నియమాలతో ఉండేవి? ఇన్నేళ్ళుగా బందిఖానాల్లో ఉన్నట్టు అనిపించిందేమో వాళ్ళకి, పెద్ద మనుషులుగా చెలామణి అయ్యే ఈ వృద్ధమానవులు కూడా ఇప్పుడు విచ్చలవిడిగా డాన్సులు చేసి తెగరెచ్చిపోతున్నారు, ఇన్నేళ్ళూ వాళ్ళు కోరికలు అణిచిపెట్టుకుని బ్రతికినట్టు!

కంటిమీదకి నిద్ర ముంచుకొస్తోంది. కునికి పాట్లు పడుతోంది. అయినా అలాగే నిద్ర ఆపు కుంటూ అనుకోకుండానే ఇంకో వీడియో క్లిప్పింగ్ చూసింది. అది చూస్తూ, 'బాబూ! బాబూ!' అంటూ స్పృహ తప్పి పడిపోయింది.

'రాత్రంతా మేలుకుని ఆ ఫేస్ బుక్కు చూడద్దే, అంటే నా మాట వినవేం? కళ్ళకీ ఇబ్బంది, నీ ఆరోగ్యమూ పాడవుతోంది. ఆ ఫేస్ బుక్కులో అవీ ఇవీ చూస్తావు. ఎవరన్నా ఆరేళ్ళ పిల్లలు కనిపిస్తే చాలు, బాబూ బాబూ అంటూ పడిపోతావు. ఎలాగమ్మా సుజాతా? గుండె దిటవుచేసుకో. పోయిన పిల్లాడు తిరిగొస్తాడా చెప్పు? నాకు మాత్రం బాధ లేదూ? ఇహ అబ్బాయి శ్రీధరం క్యాంపుల్లో తిరుగుతుంటాడు. నువ్విలా ఉంటే వాడు ఉద్యోగం ఎలా చెయ్యగలడు? సిగ్ధ కోసమైనా సంతోషంగా ఉండమ్మా. జీవితం అంటే ఇంతే. అంతా మనమనుకున్నట్లుగా జరుగుతుందా చెప్పు రుణం తీరిపోయింది. ఆరేళ్ళకే వాడికి, ఆయువు తీరిపోయింది. వెళ్ళిపోయాడు." ఊరుకో ఈ మంచి నీళ్ళు తాగు. ఇప్పుడు అర్ధరాత్రి రెండుగంటలైంది. ఆ ఇంటర్నెట్ కట్టేసి పడుకో మళ్ళీ పొద్దున్నే లేవాలి. స్ధిగ్ధని స్కూలికి పంపించాలి. ఎన్ని బాధలున్న ఆడవాళ్ళకి తెల్లారి లేస్తే బోలెడు పనులు. ఎవరూ చేయరు. మనమే చేసుకోవాలి.' అంటూ సుజాత అత్తగారు, సుజాత మొహం మీద నీళ్ళు చల్లి, మంచినీళ్ళు తాగించింది.

'అది కాదత్తయ్యా. నిజంగానే నా బాబు ఒక కల్లై ఇంట్లో కనిపించాడు. బర్త్ డే ఫంక్షను గ్రాండ్ గా చేస్తున్నారు. వాడు వాళ్ళ బాబు కాదు నా బాబే! నా బాబు చనిపోలేదు. ఇంకోళ్ళ పిల్లాడ్ని తీసుకొచ్చి ఇదుగో, మీ బాబు చనిపోయాడంటూ చూపించారు. ఆ పిల్లాడికే దహన సంస్కారాలు చేశారు. పిల్లలందరూ యూనిఫాంలో ఉన్నమూలానా గుర్తుపట్టడం కుదరలేదు. పైగా మొహమంతా బ్యాండేజీలు వేశారు. నేనిచ్చిన టిఫిన్ బాక్స్ ఆ పిల్లాడి సంచిలో ఉందని, టిఫిన్ బాక్సుని బట్టి ఆ పిల్లాడే నా బాబు అనుకున్నారు. బాక్సులు మారివుండొచ్చు అనుకుంటున్నాను. ఉండండి. మళ్ళీ ఆ క్లిప్పింగ్ చూపిస్తా' అంటూ వీడియో క్లిప్పింగ్ ఆన్ చేసింది. బర్త్ డే కేక్ కట్ కూడా చేస్తున్నాడు. బంధువులు, ఇంకా ఫ్రెండ్స్ అనేక మంది ఉన్నారు. తల్లి, తండ్రిగా చెలామణి అయ్యే బాబు సంరక్షకులు బాబుని ఎత్తుకుని ముద్దాడున్నారు.

'అత్తయ్యా, చూడండి, మన బాబే కదా? ఖచ్చితంగా నా బాబు చనిపోలేదు. ప్రతిరోజు నాకు కలలు కూడా వస్తున్నాయి బాబు ఉన్నట్టుగా. ఏమైనాసరే, మన బాబుని తెచ్చుకోవాలి'.

***************

సరిగ్గా ఏడాది క్రితం జరిగిన సంఘటన.

సుజాత ఆ రోజు కొంచెం అటూఇటూగా లేచింది. స్నానం చేసి హడావిడిగా బాబు సతీష్ ని కాన్వెంటుకు రెడీ చేసింది. టిఫిన్ తినిపించింది. కడుపునొప్పిగా ఉంది, తినలేనన్నాడు. ఆకలి నొప్పేమో అని కూరీ కూరి పెట్టింది. లంచ్ బాక్స్ ఇచ్చింది. ఈలోగా స్కూల్ వ్యాన్ వచ్చి

'మమ్మీ! ఇవాళ స్కూలుకి వెళ్లను. పొట్టలో బాగా లేదు' అన్నాడు. ఏదో నచ్చచెప్పి, వ్యానులోకి ఎక్కించింది. తరువాత భర్తకి టిఫిని పెట్టి, లంచ్ బాక్స్ ఇచ్చింది. కూతురు స్నిగ్ధని తయారుచేసి దగ్గరలో ఉన్న ప్లేస్కూలుకి తీసుకెళ్ళింది.

అత్తగారు టీ.వీ. చూస్తోంది. ఒక స్కూలు బస్సు రైల్వే ట్రాక్ దగ్గర పడిపోయి, తునాతునకలై ఉంది. స్కూలు పిల్లలు పడిపోయి ఉన్నారు. టిఫిన్ బాక్సులు చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. పిల్లల ఆర్తనాదాలతో చాలా హృదయవిదారకమైన వాతావరణం నెలకొంది. పిల్లల తాలూకు తల్లిదండ్రులు అక్కడికి చేరుకొని కన్నీరు, మున్నీరై ఏడుస్తున్నారు.

ఇంతలో సుజాత స్నిగ్ధని ప్లే స్కూల్లో దింపి ఇంటికి వచ్చాక, టీవీలో అత్తగారు చూస్తున్న దృశ్యాలు చూసి స్థాణువైపోయింది. 'అత్తాయ్యా, అది మన పిల్లాడు వెళ్ళే స్కూలు బస్సు.

ఇంతలో ఫోను వచ్చింది. 'రైల్వేట్రాకు వద్ద స్కూలు బస్సుకు యాక్సిటెంట్ అయ్యింది. త్వరగా రండి' అని.

భర్త శ్రీధర్ ఆఫీసుకెళ్లిపోయాడు. అతనికి కూడా ఫోను చేసి వెంటనే రమ్మని, సుజాత ఆటోలో వెళ్లింది ఆ ప్రదేశానికి. పిల్లల్ని ఆస్పత్రికి తరలిస్తున్నారు. అంబులెన్స్ లో కొంతమంది కూర్చున్నారు. ఆటోల్లో,స్కూటర్ల మీద పిల్లల తాలూకు తల్లిదండ్రులు ఆ కార్పోరేట్ ఆస్పత్రికి చేరుకుంటున్నారు. తలిదండ్రులందరూ తమ పిల్లలకి ఏమీ జరగకూడదని మనసులో ముక్కోటి దేవతలకు మొక్కుకుంటున్నారు. అలాగని పక్కవాళ్ళ పిల్లలకి ఏం జరిగినా పరవాలేదని కాదు. ఆ సమయంలో వాళ్ళ బాధ అలాంటిది ఆస్పత్రిలో పిల్లలకి వెంటనే డాక్టర్లు చికిత్స చేస్తున్నారు. కొంతమంది పిల్లలు వెంటనే చనిపోయారు. కొంతమంది పిల్లలు తీవ్ర గాయాలతో బాధపడుతున్నారు. అభం శుభం తెలియని ఆ పసిపిల్లలకిన్ని కష్టాలా? ఇలా ఎన్ని యాక్సిడెంట్లు అవుతున్నాయి? ప్రభుత్వాలు, పాఠశాలల యాజమాన్యాలు పట్టించుకోవు. డ్రైవర్ల నిర్లక్ష్య వైఖరి మారదు.

సుజాత భర్త శ్రీధర్ స్కూటరు మీద వచ్చాడు. తీవ్ర గాయాలు, ముఖాలకి కట్టు కారణంగా ఏ తల్లిదండ్రులు పిల్లల్ని గుర్తు పట్టలేని స్థితిలో ఉన్నారు. పిల్లలకి గాయాలు తగ్గేవరకూ తల్లిదండ్రులు వాళ్ళ వద్దనే ఉన్నారు. తరువాత ఏ ఆధారాల వల్ల నిర్ధారించారో మరి, సుజాత కొడుకు సతీష్ చనిపోయినట్లు సమాచారం అందించారు. సుజాత స్పృహ తప్పి పడిపోయింది. తండ్రి శ్రీధర్ అంతిమ సంస్కారం చేశాడు.

*****************

కొడుకు పోయాడనుకున్న సుజాతకి ఫేస్ బుక్ లో సడన్ గా బాబు కనబడేసరికి, ఆమె ఆనందానికి అవధులు లేవు.

'అత్తయ్యా బాబు... బాబు... నా బాబు బతికేఉన్నాడు. అత్తయ్యా. ఏమండీ, మన బాబు,న్చూడండి. వాడు మనబాబే చూడండి' అంటూ ఫేస్ బుక్ లో వీడియో క్లిప్పింగ్ చూపించింది.

నీ పిచ్చిగానీ సుజాతా, వాడు పోయాడని అంతిమ సంస్కారాలు కూడా చేశారు. అప్పుడు నువ్వు స్పృహలోలేవు. నీకు ఎవర్ని చూసినా నీ కొడుకు పోలికలే కనిపించవచ్చు.

'లేదత్తయ్యా వాడు ఖచ్చితంగా నా బాబే!' అంటూ ఫేస్బుక్ లో సారథి అనే పేరుతో ఆ క్లిప్పింగ్ పెట్టినవాళ్ళ ప్రొఫైల్ ఓపెన్ చేసి చూసింది. వాళ్ళకి మెసేజ్ పెట్టింది. కాని వాళ్ళ ఫ్రెండింట్లో ఫంక్షన్ కి వెళ్ళినప్పుడు సెల్ఫోన్లో రికార్డు చేశాడట. వాళ్ళ ఫ్రెండ్ వివరాలు కనుక్కుంది సుజాత.

****************

కరుణాకర్, భవానీల కొడుకు ప్రదీప్. ఎప్పటి లాగే స్కూల్ బస్కెక్కి వెళ్ళాడు. కరుణాకర్,భవానీ వేరే ఊళ్ళో చిన్న ఉద్యోగాలు చేసుకుంటున్నారు. ఆ కారణంగా అమ్మమ్మ, తాతయ్య ఇంట్లో ఉండి చదువుకుంటున్నాడు ప్రదీప్. అతను వెళ్ళే స్కూలు బస్సుకి యాక్సిడెంట్ అయ్యిందని తెలియగానే కరుణాకర్ ఆస్పత్రికి వెళ్ళాడు. జ్వరంవల్ల భవానీని వెంట తీసుకువెళ్ళలేదు. ఎక్కడ కంగారు పడుతుందోనని యాక్సిడెంటైన విషయం ఆమెకు చెప్పలేదు. పిల్లాడు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. బాగా కోలుకున్నాక ప్రదీప్ ని ఇంటికి పంపించారు. కాని ప్రదీప్ మీద బెంగ పట్టుకున్న అమ్మమ్మ మరణించింది.

తరువాత కరుణాకర్ ప్రదీప్ ని చూసి, ఈ పిల్లవాడు మా పిల్లవాడు కాదన్నాడు. స్కూలు యాజమాన్యం మాత్రం కాదు, మీ పిల్లవాడే అని వాదించింది. ఆసలే యాక్సిడెంట్ విషయం భార్య భవానీకి తెలియదు, ఇన్నాళ్ళకు మళ్ళీ ఇప్పుడు కొడుకు పోయాడని చెబితే భవాని తట్టుకోగలదా? ఏం తంటాలొస్తాయో అని ప్రదీప్ ని ఆస్పత్రి నించి కరుణాకర్ ఇంటికి తీసుకొచ్చాడు కరుణాకర్, ఇది జరిగిన ఏడాదికి ప్రదీప్ బర్త్ డే ఫంక్షన్ చేశారు. కరుణాకర్ ఆఫీసు వాళ్ళు, భవాని పరిచయస్థులు, తెలిసిన వాళ్ళందరూ వచ్చారు. కరుణాకర్ స్నేహితుడు సారథి తన సెల్ ఫోన్లో వీడియో తీసి, ఆ వీడియోను ఫేస్ బుక్ లో పెట్టాడు. సుజాత ఇప్పుడు చూసింది ఆ వీడియోనే. బాబు బతికే ఉన్నాడని, ఏదో పొరబాటు జరిగి ఉంటుందనీ, అందుకే మీ అబ్బాయి పోయాడంటూ ఆ బాబును తెచ్చిచ్చారనీ అనుకుంది.

సారథి ద్వారా కరుణాకర్ తో మాట్లాడి, వాడు మా బాబే, దయచేసి మా బాబుని నాకివ్వండి అంటూ వేడుకుంది. ఏడాది గడిచిన తర్వాత ఈ అనుకోని సంఘటనకి కరుణాకర్ ఏం చెయ్యాలో తెలియని అయోమయస్థితిలో ఇరుక్కుపోయాడు.

ఇది ఇద్దరు తల్లుల మధ్య జరిగే పోరాటం. ఇప్పుడు ఆలోచిస్తే అర్థమైంది. యాక్సిడెంట్లో చనిపోయింది తన బాబు ప్రదీపేననీ, తన దగ్గరున్నది సుజాత కొడుకు సతీష్ అని గ్రహించాడు కరుణాకర్.

సుజాత రోజూ ఫోన్ చేసి వేధిస్తోంది. తన బాబుని తనకివ్వమని. ఒక విధంగా చెప్పాలంటే అది వేధించడం కాదు. కన్నకొడుకు కోసం ఒక తల్లి ఆవేదన. ఒకపక్క సుజాత కన్నీటితో అర్థిస్తుంటే, మరోపక్క తన భార్య భవానికి ఎలా సర్దిచెప్పాలో కరుణాకర్ కి తెలియట్లేదు.

బాబుని ఫలానా రోజు తీసుకువస్తానని, దిగులు పడొద్దని సుజాతకి చెప్పాడు కరుణాకర్.

ఇక సుజాత ఆనందానికి అవధులు లేవు. తన బాబు వచ్చేరోజున పెద్ద ఫంక్షన్ ఏర్పాటు చేసింది. బంధువులందరినీ పిలిచింది. మంగళతోరణాలు కట్టింది. నా బాబు బతికే ఉన్నాడు, చనిపోలేదంటూ అందరికీ సంతోషంగా చాటిచెప్పుకుంది.

అందరూ ఫంక్షన్ కి వచ్చారు. కానీ కరుణాకర్ ఇంకా బాబుని తీసుకురాలేదు. ఫోను చేసింది. కాని ఫోను రింగ్ అవ్వడంలేదు. ఫంక్షన్ కి వచ్చిన వాళ్ళందరూ ఎదురు చూస్తున్నారు. బాబు ఏడి? అని అడుగుతున్నారు.

సుజాత, ఆమె భర్త బాబుకోసమే ఎదురు చూస్తున్నారు. కాలం వృథాగా గడిచిపోతోంది.

స్నిగ్ధ 'అమ్మా! అన్నయ్య ఎప్పుడు వస్తాడు?' అని అడుగుతోంది. సమాధానం చెప్పలేక సుజాత కళ్ళు మూసుకుంది. 'ఏమిటో దీని పిచ్చిగాని, పోయిన పిల్లాడు ఎలా తిరిగి వస్తాడు? స్కూలు యాజమాన్యం, ఆస్పత్రి వాళ్ళు సాక్ష్యాధారాలన్నీ చూసి మీ పిల్లాడు పోయాడని నిర్ధారించే కదా, శవాన్ని అప్పగించారు? ఫేస్బుక్ లో వీడియో చూసి తన పిల్లాడనే అనుకుంది. ఆ పిల్లాడి తాలూకు వాళ్ళతో మాట్లాడి తన బాబుని తీసుకురమ్మంది. ఉదయం నుంచి వచ్చి మంచినీళ్ళు కూడా తాగకుండా ఎదురు చూస్తోంది. బెంగతో ఆరోగ్యం పాడు చేసుకుంటోంది. మరోపక్క వాళ్ళింకా బాబును తీసుకురాలేదు. ఏమన్నా అంటే నా బాబు కలలో కనిపించాడు, బతికే ఉన్నాడంటూ, ఫంక్షన్ కి అందర్నీ పిలిచింది. అందరూ ఎదురు చూస్తున్నారు.' భర్తతో అంటోంది అత్తగారు.

"ఏమండీ, మీ బాబు ఏడీ?' వచ్చిన అతిథులు అడుగుతున్నారు.

'అమ్మా, అన్నయ్యేడి? ఇంకా రాలేదేం? రాలేదేం?" అని స్నిగ్ధ తల్లిని కుదుపుతూ అడుగుతోంది. ఆ కుదుపుతో సుజాత తల వాలిపోయింది.

అప్పుడే మళ్ళీ 'అన్నయ్యొచ్చాడమ్మా! అన్నయ్యొచ్చాడు' అంటోంది స్నిగ్ధ. బాబుని లోపలికి తీసుకొచ్చాడు కరుణాకర్.

'సుజాతా! నిన్ను అపార్థం చేసుకున్నాను. ఇదుగో నీ బాబు వచ్చాడు.'

'ఇదుగోమ్మా మీ బాబు' కరుణాకర్ పిలుస్తున్నాడు. ఆమె వినిపించుకోవట్లేదు. ఎవరి మాటలుఆమె చెవులకు సోకడం లేదు. బాబుని వాటేసుకుందామంటే కాళ్ళు కదలనంటున్నాయి. గొంతు పెగలడంలేదు. ఆ ఇంట కట్టిన పచ్చిమామిడాకుల తోరణాల సువాసనలు ఆమె ముక్కుపుటాలకి సోకట్లేదు. డాక్టర్ ని పిలిచారు. 'ఈ జీవితం శాశ్వతం కాదు. ఎప్పుడో ఒకప్పుడు అందరం పోయే వాళ్ళమే చెప్పాలంటే.' అంటూ వైరాగ్యంగా పెదవి విరిచాడు డాక్టర్.

ఇక్కడ ఓ అమ్మకథ విషాదంగా ముగిసిం

ఇక అక్కడ ఇంకో అమ్మను కాపాడుకోవాలి. మరి చిన్నారి స్నిగకి అన్నయ్య ప్రేమ కావాలి. తల్లి ప్రేమా కావాలి. అందుకే స్నిగ్ధనూ, ప్రదీప్ అని పిలిచే సుజాత కొడుకు సతీష్ ను తన వెంటే తీసుకువెళ్ళాడు కరుణాకర్.

ఆ అమ్మ పిల్లలిద్దర్నీ ప్రేమగా అక్కున చేర్చుకుంది.

❖❖❖❖❖

ఎన్టీఆర్ ను భగవత్స్వరూపంగా భావించే ఆయన అభిమానులను అలరించడానికి ఆయన 17 సినిమాలలో శ్రీ కృష్ణుడి వేషం కట్టారు.
ఎన్టీఆర్ ఒకసారి న్యూ యార్క్ వెళ్లినప్పుడు అక్కడి స్టాట్యూ అఫ్ లిబర్టీని చూసి మైమరచిపోయారంట. అలాంటి విగ్రహం హైదరాబాద్‌లో కుడా ఉండాలని ట్యాంక్ బండ్ దగ్గర ఉన్న బుద్ధుడి విగ్రహాన్ని చెక్కించడం మొదలుపెట్టారు.

❖❖❖❖❖

WESTMEAD
DOCTORS



**GENERAL PRACTICE**

Telugu and
Hindi speaking
Female GPs
Male GPs

**ALLIED HEALTH**

Psychologist
Physiotherapist
Podiatrist
Dietitian

**SPECIALISTS**

Paediatricians
Adult Physician
Geriatrician
Cardiologist


**ONSITE PATHOLOGY**


**Shop 6, Coles Complex**
**29-33 Darcy Road**
**WESTMEAD**

PH: 9687 4000
WESTMEADDOCTORS.COM.AU

Open 7 days

BULK BILLING AVAILABLE


Dr. Murali Thiruvengadam
MBBS, FRACGP
Principal GP, Conjoint Lecturer
Western Sydney University
Fluent in:
Hindi, Tamil, Telugu, Malayalam
RRMC
RAILWAY ROAD
MEDICAL CENTRE
QUALITY COMMUNITY CARE
P: (02)88891383 | F: (02)86254326
Bulk
Billing
OPEN 7 DAYS
New Medical Centre at
Quakers Hill
Mon - Fri: 8.00am - 8.30pm
Sat: 8.00am - 6.00pm
Sun: 8.00am - 12.00pm
G02 / 25 Railway Road
Quakers Hill, NSW-2763
88891383
Fax: 86254326
www.railwayroadmedical.com.au



# Kameswari



Computed according to Druk Siddhantham with Chitra Paksha Ayanamsa. Tidhi and Nakshtra are finishing times and Varjyam is start and finish times - Standard or Daylight Savings Time (AEST/AEDT) as applicable in Australia.

## మే 2021

ప్లవ చైత్ర బ చవితి నుండి వైశాఖ బ పంచమి

శు – శుద్ధ; బ – బహుళ; వ – వర్జ్యం; పూ – పూర్వ; ఉ – ఉత్తర; రా - రాహు కాలం; పూర్తి అనగా తిధి/నక్షత్రం 00:00 నుండి మరుసటి రోజు 00:00 గంటల వరకు - 24 గంటల వ్యాప్తి. ఆస్ట్రేలియా లోని సిడ్నీ మెల్బోర్న్ కాల మానాలకు వర్తిస్తుంది.

**Panchanga Kartas: Neti Sivaramakrishna Sastry (Sydney) & Karra Bhaskara Sarma (Melbourne)**

| | | | | | |
|---|---|---|---|---|---|
| ఆది<br>R - 16:30 to 18:30 | **30**<br>బ చవితి 8:33<br>ఉత్తరాషాఢ 21:15<br>వర్జ్యం 6:11 వ 7:41 | **2**<br>బ షష్ఠి 19:17<br>పూర్వాషాఢ 13:33<br>వర్జ్యం 21:19 వ 22:53 | **9**<br>బ త్రయోదశి 23:53<br>రేవతి22:0<br>వర్జ్యం 8:40 వ 10:27 | **16**<br>శు చవితి 14:24<br>ఆరుద్ర 15:46<br>వర్జ్యం లేదు | **23**<br>శు ఏకాదశి 11:4<br>హస్త 16:37<br>వర్జ్యం 2:17 వ 3:45<br>వర్జ్యం 23:51 వ 1:18 |
| సోమ<br>R - 7:30 to 9:30 | **31**<br>బ పంచమి 6:40<br>శ్రవణం 20:32<br>వర్జ్యం 1:7 వ 2:41 | **3**<br>బ సప్తమి 18:7<br>ఉత్తరాషాఢ 12:53<br>వర్జ్యం 16:53 వ 18:29 | **10**<br>బ చతుర్దశి పూర్తి<br>అశ్విని పూర్తి<br>వర్జ్యం 20:25 వ 22:13 | **17**<br>శు పంచమి 16:2<br>పునర్వసు 17:52<br>వర్జ్యం 4:49 వ 6:33 | **24**<br>శు ద్వాదశి 7:57<br>చిత్ర 14:18<br>వర్జ్యం 19:16 వ 20:41 |
| మంగళ<br>R - 15:00 to 16:30 | సిడ్నీ<br>సూర్య ఉ అ<br>1 6:29 17:14<br>8 6:34 17:08<br>15 6:40 17:02<br>22 6:45 16:58<br>29 6:49 16:55 | **4**<br>బ అష్టమి 17:37<br>శ్రవణం12:54<br>వర్జ్యం 17:2 వ 18:42 | **11**<br>బ చతుర్దశి 2:17<br>అశ్విని 0:54<br>వర్జ్యం 11:46 వ 13:35 | **18**<br>శు షష్ఠి 17:1<br>పుష్యమి 19:31<br>వర్జ్యం 2:25 వ 4:8 | **25**<br>శు త్రయోదశి 4:35<br>స్వాతి 11:33 వ 16:28<br>వర్జ్యం 17:52 |
| బుధ<br>R - 12:00 to 13:30 | మెల్బోర్న్<br>సూర్య ఉ అ<br>1 6:30 17:33<br>8 7:07 17:25<br>15 7:13 17:19<br>22 7:19 17:14<br>29 7:24 17:10 | **5**<br>బ నవమి 17:43<br>ధనిష్ఠ 13:43<br>వర్జ్యం 21:19 వ 23:0 | **12** ●<br>బ అమావాస్య 4:50<br>భరణి 4:5<br>వర్జ్యం 17:38 వ 19:27 | **19**<br>శు సప్తమి 17:15<br>ఆశ్లేష 20:21<br>వర్జ్యం 8:46 వ 10:25 | **26** ●<br>శు చతుర్దశి 0:54<br>శు పూర్ణిమ 21:11<br>విశాఖ 8:37<br>వర్జ్యం 12:9 వ 13:34 |
| లక్ష్మి<br>R - 13:30 to 15:00 | సెలవు దినాలు<br>17 - శంకర జయంతి<br>26 – చంద్ర గ్రహణం 13:45 t నుండి 17:04 వరకు | **6**<br>బ దశమి 18:32<br>శతభిషం15:3<br>వర్జ్యం 21:56 వ 23:40 | **13** వైశాఖం<br>శు పాడ్యమి 7:34<br>కృత్తిక 7:11<br>వర్జ్యం లేదు | **20**<br>శు అష్టమి 16:53<br>మఖ 20:27<br>వర్జ్యం 8:24 వ 10:1 | **27**<br>బ పాడ్యమి 17:32<br>అనురాధ 5:48<br>వర్జ్యం 10:45 వ 12:10 |
| శుక్ర<br>R - 10:30 to 12:00 | బడి సెలవులు<br>విక్టోరియా - 26 జూన్ నుండి 11 జూలై | **7**<br>బ ఏకాదశి 19:58<br>పూర్వాభాద్ర 16:54<br>వర్జ్యం లేదు | **14**<br>శు విదియ 10:6<br>రోహిణి 10:14<br>వర్జ్యం 1:13 వ 3:1<br>వర్జ్యం 16:32 వ 18:20 | **21**<br>శు నవమి 15:35<br>పుబ్బ 19:54<br>వర్జ్యం 4:16 వ 5:50 | **28**<br>బ విదియ 14:6<br>జ్యేష్ఠ 3:1<br>వర్జ్యం 23:7 వ 0:33 |
| శని<br>R - 09:00 to 10:30 | **1** చైత్రం<br>బ పంచమి 21:12<br>మూల 14:46<br>వర్జ్యం 13:18 వ 14:46<br>వర్జ్యం 23:53 వ 1:24 | **8**<br>బ ద్వాదశి 21:50<br>ఉత్తరాభాద్ర 19:20<br>వర్జ్యం 3:28 వ 5:14 | **15**<br>శు తదియ 12:28<br>మృగశిర 13:13<br>వర్జ్యం 22:30 వ 0:16 | **22**<br>శు దశమి 13:37<br>ఉత్తర 18:34<br>వర్జ్యం 2:42 వ 4:13 | **29**<br>బ తదియ 11:1<br>మూల 0:33<br>పూర్వాషాఢ 22:39<br>వర్జ్యం 9:24 వ 10:52 |

sruthi smruthi purananam aalayam karunalayam |
namami bhagavadpada sankaram loka sankaram ||

❖❖❖❖❖


SRI LAKSHMI SUPERMARKET
SLS
WEEKEND DEALS
Friday
Saturday &
Sunday Only
FRUIT & VEG
SPICES & LENTILS
FROZEN FOODS
UTENSILS
SNACK
FLAVOURS
RICE
Visit our store for
Weekly specials
WIDE RANGE OF GROCERIES,
INDIAN, SRILANKAN, NEPALESE,
PAKISTAN & BANGLADESH
86 Station Street,
Wentworthville NSW 2145

-శ్రీమతి డి. కామేశ్వరి, హైద్రాబాద్



"భలే ఐడియా తట్టింది నీకు. ఇన్నాళ్ల వినోద్‌గారిని తప్పుకు తిరిగాం. అతని దృష్టిలో పడకూడదని. రాఖీ కట్టిన చేతిని పట్టుకునేటంత నీచానికి దిగజారడని ఆశిద్దాం" ఎవరో అమ్మాయి అంది.

"పాపం వినోద్ సార్‌ని చూస్తే నాకెందుకో జాలిగా అనిపించింది. మగాళ్లంతా ఎన్నో తప్పు పనులు చేసి హాయిగా ఎస్కేప్ అవుతారు గడుసుగా. ఇతని ఖర్మకాలి బతుకు బట్టబయలైంది. అందరిచేత ఛీ అనిపించుకున్నాడు. పాపం ఏడాదిగా అతను మొహం ఎత్తుకు తిరగడం మానేశాడు" సీమ సానుభూతిగా అంది.

మహిల తల ఊపి ... "అతన్ని చూస్తే అంత నీచుడు అనిపించడు. అతనున్న పరిస్థితుల్లో కక్కుర్తో, ప్రేమకు మొహం వాచో, ఏదో చిక్కుకున్నాడు. దానికి పర్యవసానం ఇంత కఠినంగా ఉంటుందని ఊహించి ఉండడు. ఏమయినా మనం మరీ అతన్ని విలన్‌లా చూడకూడదు" అంతా తలలు ఊపి పనిలో పడ్డారు.

※ ※ ※

రాత్రి డిన్నర్ చేస్తున్నప్పుడు వినోద్ "డాడీ, ఇవాళ నాకు ముప్పై మంది చెల్లెళ్లు దొరికారు తెలుసా" ! అన్నాడు.

"ఏమిటి" ? విశాల్ ఆశ్చర్యంగా అడిగాడు.

"అంతమంది చెల్లెళ్లు ఎక్కడనుంచి వచ్చారు ? మీ అమ్మ ఈ మాట వింటే, 'నాకు తెలియకుండా ఇంతమందిని ఎందరితో కన్నావు' ? అని నిలేసి, చెవులు మెలేస్తుంది" అవినాష్ జైన్ చిలిపిగా భార్యవంక చూస్తూ అన్నాడు. అనసూయ నవ్వుతూ "ఏమో బాబూ, ఏం చేసినా చేస్తారు తెరచాటున ఈ మగాళ్లు. నిజానిజాలు మీ డాడీకే తెలియాలి" అంది ఆవిడ హాస్యంగా. ఆ రోజు సుస్మిత అన్నగారికి రాఖీ కట్టడానికి పుట్టింటికి వెళ్లిన సందర్భంలో డైనింగ్

టేబుల్ దగ్గర మనసు విప్పి నవ్వుతూ మాట్లాడాడు వినోద్. చాలా రోజుల తర్వాత ఫ్రీగా అందరూ నవ్వుతూ మాట్లాడుకుంటున్నారు. "చెప్పన్నయ్యా ... ఎవరా చెల్లెళ్లు ? నేనూ ఉన్నాగా ఒక అన్నయ్యని, నా దగ్గరికి ఎవరూ రాలేదే" ? అన్నాడు విశాల్.

"ముప్పైమంది మన ఆఫీసు అమ్మాయిలు మహిమ ఆధ్వర్యంలో వచ్చి నాకు రాఖీ కట్టారు. నిజంగా నాకు చాలా సంతోషం అనిపించింది. ఎంతో రిలీఫ్‌గా అనిపించింది".

"నిజమా ! బాగుంది ఆలోచన. మహిమ ఐడియా అన్నమాట. అంటే నీకు ముందరికాళ్ల బంధం ! 'ఇకపై పిచ్చివేషాలు వద్దు - మమ్మల్ని అందరినీ చెల్లెళ్లలా చూడు' అని చెప్పకనే చెప్పడం అన్నమాట. అర్థమైందా ? 'బి ఎ గుడ్‌బాయ్' అని రాఖీతో బంధించారు" జైన్ చలాకీగా అన్నాడు. ఒక్క సెకను వినోద్ మొహం మలినమైంది. కాని తండ్రి మాటని స్పోర్టివ్‌గా తీసుకుని "కరెక్ట్ డాడీ. నా గురించి, నా లీలలు విని భయపడి అమ్మాయిలంతా కలిసి ప్లాన్ వేశారులా ఉంది. మహిమ డైరెక్షన్‌లో ..."

"నే చెప్పలే. ఆ అమ్మాయిలో డైరెక్టర్ పొటెన్సీ ఉందని. మరి నా దగ్గరికి ఎవరూ రాలేదే ..." విశాల్ ఆశ్చర్యంగా అన్నాడు.

"మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్‌వి కదా నువ్వు. అమ్మాయిలు లైన్ వేయడానికి అన్ని అర్హతలున్నవాడివి. అన్నయ్య ముద్ర ఎలా వేస్తారు ..." వినోద్ హాస్యంగా అన్నాడు.

"అలా అయితే పరవాలేదు. నేనో చేతకాని దద్దమ్మనని, వీడివల్ల ప్రమాదం లేదని భావించి వదిలేశారేమోనని భయపడ్డా ..." తనూ హాస్యంగా అన్నాడు విశాల్.

"వీడో ముసలాడులే అని నన్ను వదిలేసినట్టున్నారు" అవినాష్ కూడా హాస్యంగా అన్నాడు. "అంటే అమ్మాయిల కళ్ళు విశాల్ మీద ఉన్నట్టు ప్రూఫ్

అయింది. విశాల్ ... ఇంక నీదే ఆలస్యం ... నీ మనసులో ఎవరైనా ఉంటే చెప్పు. నీ పెళ్ళి కూడా చేసేస్తే నా బాధ్యత తీరిపోతుంది" అవినాష్ అన్నాడు.

"చాలా రోజులయింది ఇంట్లో పెళ్ళిసందడి జరిగి. విశాల్ పెళ్ళి బాగా చెయ్యాలి డాడీ కిందటి సారిలా కాకుండా ..." అంటూ ఆగిపోయాడు వినోద్.

అందరు నిశ్శబ్దం అయ్యారు. ఒక్కసారిగా నవ్వుల వాతావరణం గంభీరమైంది. వినోద్ వంక సానుభూతిగా చూసి దోషిలా తలదించుకున్నాడు అవినాష్. 'గతిలేని అప్పటి పరిస్థితి ఇప్పుడు లేదు. మంచి అయినింటి అమ్మాయి. చదువు, సంస్కారం, మంచితనం ఉంటే చాలు ...' మనసులో అనుకున్నాడు.

"ఓకే విశాల్ ! మంచి అమ్మాయిని నేను చూడనా ? అమ్మాయిలో ఏం ఉండాలో నాకు బాగా తెలుసు. ఎక్స్‌పీరియెన్స్‌డ్ హజ్బెండ్‌వి కదా ..." వినోద్ వాతావరణం తేలికపరుస్తూ అన్నాడు. "ఓకే అన్నయ్యా ... డన్" అన్నాడు విశాల్ అన్నగారి భుజం తట్టి.

※ ※ ※

ఆ రోజు ఒక బాడీలోషన్ షూట్ ప్రోగ్రాం ఉంది. డైరెక్టర్ ప్రమోద్ కారు కిందటి రాత్రి యాక్సిడెంట్‌కి గురైంది. ప్రమోద్‌కి పెద్ద దెబ్బలు తగలకపోయినా, కుడిచెయ్యి విరిగి ఆస్పత్రికి వెళ్లిన పరిస్థితి ఎదురయింది. షూటింగ్ సెట్, నటులు అందరూ బుక్ అయ్యారు. కాన్సిల్ చేస్తే షెడ్యూల్ తేదీ మారిపోవడం, నష్టం జరుగుతుంది. ఇంకెవరికన్నా ఈ పని అప్పగించాలి. షూటింగ్ ఆగడానికి వీలులేదు. విశాల్‌కి హఠాత్తుగా మహిమ గుర్తుకు వచ్చింది. ఒక ఛాన్స్ ఇచ్చి ప్రయత్నించు అన్న తండ్రి మాటలు గుర్తుకు వచ్చాయి.

"మహిమా, ఈ ప్రాజెక్ట్‌ని డైరెక్ట్ చేసే ఛాన్సు నీకిద్దామనుకుంటున్నాను. కెన్ యు హేండిల్ ఇట్ ..." పరిస్థితి వివరించి, ప్రొడక్షన్ గురించి చెప్పాడు.

అది మహిమ రాసిన సబ్జెక్ట్ గనుక, అప్పటికే ఆమెకు దాని వివరాలు తెలుసు గనుక తను సులువుగా హాండిల్ చెయ్యగలదని అతని నమ్మకం.

మహిమ 'నేనా' ? అంటూ గాభరాపడలేదు. తడబడలేదు. "ఐ విల్ ట్రై మై బెస్ట్ సార్ ..." ఆత్మవిశ్వాసంతో ఆమె చెప్పిన జవాబుతో అతనికి ఆమెపట్ల భరోసా చిక్కింది. సెట్, యాక్టర్స్ అంతా రెడీగా ఉంది కనుక ఒక్కసారి వెళ్లి చూసుకుని ప్రొసీడ్ అవుతా" అంది మహిమ నిబ్బరంగా. "దెన్ గో ఎహెడ్ ! ఏదన్నా సాయం కావాలంటే కిశోర్ అనే అసిస్టెంట్ డైరెక్టరుని అడగండి" అన్నాడు.

మహిమ డైరక్షన్‌లో తయారయిన యాడ్‌ని ఫైనల్ చేసేముందు ... అవినాష్, వినోద్, విశాల్ ముగ్గురూ ఆ యాడ్ సి.డి. చూశారు. అందమైన అమ్మాయి తెల్లటి పల్చటి నైట్‌డ్రస్‌లో, అలా పక్కమీద నుంచి ఒళ్ళు విరుచుకుంటూ లేచి, చుట్టూ పరుచుకున్న పరిమళం ఎక్కడిదన్నట్టు ఆఘ్రాణిస్తూ, అలా ట్రాన్స్‌లో ఉన్నట్టు, గాలిలో తేలిపోతున్నట్టు దేవకన్యలా నడుస్తూ, ఓ పూలతోటలోకి వెళ్లిపోతుంది. అక్కడ జలజల చెట్ల నించి రాలుతున్న పూలన్నీ కుప్పగా పోగయి, ఆ కుప్పలో పూవులన్నీ వరుసగా చక్కటి అందమైన సీసాలోకి జారిపోతాయి. ఆ సువాసన అక్కడిది అన్నట్టు ఆ బాడీలోషన్ పేరు గల సీసా అమ్మాయి చేతిలోకి వస్తుంది. ఆ అమ్మాయి ఆ సువాసనను ఆఘ్రాణించి, అలా ట్రాన్స్‌లోంచి బయటికి వచ్చి ఆనందంగా సీసాను చూస్తుంది. అంటే ఆ బాడీలోషన్ చక్కటి, సున్నితమైన, సువాసనగల పూలతో చేసిందని, అలాంటి సౌకుమార్యమైన చర్మసౌందర్యాన్ని అందిస్తుందన్న భావంతో తీశారు. అవుట్ డోర్ షూటింగ్‌తో పనిలేకుండానే, ఇండోర్ షూటింగ్‌లోనే ఆ యాడ్‌ని తయారుచేశారు. బెడ్‌రూమ్ సీన్‌ని, గార్డెన్ సీన్‌ని రీ మిక్సింగ్ చేశారు. అనేక కొత్తకొత్త టెక్నిక్‌లు జతచేసి, మిక్స్‌చేసే మెళుకువలున్న ఈ రోజుల్లో అలాంటి సీన్లు యూనిట్, యాక్టర్లు వెళ్లనక్కర లేకుండానే, కంప్యూటర్ ముందు కూర్చుని తయారుచేస్తారు. మహిమ ఆ సీన్లలో చూపిన

టెక్నిక్, హీరోయిన్ భావప్రకటనలు ... సీను మొత్తం కనులవిందుగా, అందంగా తయారయిన ఆ యాడ్ చూసి "గ్రేట్" అన్నాడు అందరికంటే ముందు విశాల్.

"గుడ్ వర్క్ ... ఈ అమ్మాయిలో టాలెంట్ ఉంది. తనను తాను మరోసారి ప్రూఫ్ చేసుకుంది" అవినాష్ అన్నాడు.

"ఐ థింక్ ... ఈ అమ్మాయిని ప్రొడక్షన్ సైడ్, యాడ్ డైరెక్టర్‌గా తీసుకో వచ్చనిపిస్తోంది" వినోద్ అన్నాడు.

"లెటజ్ వెయిట్ ఫర్ సమ్ మోర్ టైమ్ ! అసలు తన అభిప్రాయం తెలుసు కోవాలి గదా ..." అవినాష్ జైన్ అన్నాడు.

⁕ ⁕ ⁕

రెండో యాడ్‌లో నటించే అవకాశం ఆరతికి రావడంతో, అదీ మహిమ డైరెక్షన్‌లో ప్రెజెంట్ చేయడంతో, మహిమ పట్ల అందరికి గౌరవం, అభిమానం పెరిగింది. ఆమె తమందరిలో ప్రత్యేకత ఉన్న వ్యక్తిగా గుర్తించి మహిమకి ఓ ప్రత్యేక స్థానం తెలీకుండానే ఇచ్చేశారు అమ్మాయిలు. తన ఆనందాన్ని, అభిమానాన్ని, కృతజ్ఞతలు తెలియపరుచుకోడానికి ఆరతి, అందరికి హోటల్లో ట్రీట్ ఇచ్చింది.

"ఇంకేం ... మన ఆరతి గొప్ప నటి, మన మహిమ గొప్ప దర్శకురాలు అయిపోయారు. ఉయ్ ఆర్ ప్రౌడ్ ఆఫ్ యూ బోత్" అంతా అభినందించారు.

"ఏయ్ మహిమా ! నీకింత అందమైన ఆలోచనలు. ఆలోచనలకి సరిపోయే మాటలు ఎలా తడతాయి ..." సీమ మెచ్చుకోలుగా అడిగింది.

"ఏమిటో మరి ... అదేనేమో క్రియేటివిటీ అంటే ! నాకు తెలియకుండానే, ఒక ప్రోడక్ట్ గురించి ఆలోచించగానే ఫ్లాష్‌లా కళ్ళముందు కొన్ని దృశ్యాలు కనిపిస్తాయి. అలా ఏకాగ్రతతో దాని గురించే ఆలోచిస్తుంటే ఇంకా కొన్నికొన్ని దృశ్యాలు సినిమాలా కదలాడతాయి. అవన్నీ గుదిగుచ్చితే కొన్ని సీన్లు కలిపి 'నే

చెప్పాల్సిందిదే' అనిపిస్తుంది. ఆ దృశ్యాన్ని మాటల్లోకి అనువదించడమే స్క్రీన్‌ప్లే! తెరపై ఎలా చూపాలి, పేపర్‌లో ప్రకటన ద్వారా ఎలా చెప్పాలి అనుకున్నప్పుడు మంచి మాటలు పది రకాలుగా ఆలోచిస్తా. అన్నింటిలోకి మంచివి ఏరుకోవడమే. అంటే నే చెప్పదలచిందానికి సరి అయిన మాట పడిందా, సరి అయిన రూపు వచ్చిందా ? అన్నదానికి కంప్యూటర్ ముందు కూర్చుని పర్ముటేషన్స్, కాంబినేషన్స్ సెట్ చేసుకుంటూ పోతే ... ఆఖరికి ఓ రూపు తయారై నాకు తృప్తినిచ్చాక ఫైనల్ వెర్షన్ తయారుచేస్తా ..." తాను ప్రెజెంట్ చేసే పద్ధతి వివరించింది.

"గ్రేట్ !" అన్నారంతా చప్పట్లు కొట్టి.

"నా యాక్షన్ ఎలా ఉందో చెప్పలేదు మీరెవరూ. నన్ను పొగడలేదు" అలిగినట్టు అంది ఆరతి.

"మొదటి యాడ్ కంటే ఇందులో ఎక్కువ కాన్ఫిడెన్స్ కనిపించింది. అన్ని యాంగిల్స్‌లో అందంగా కనిపించావు" మహిమ నిజాయితీగా అంది.

"ఎగైన్ దట్ క్రెడిట్ గోస్ టు యూ" బుంగమూతి పెట్టింది.

"ఇది సక్సెస్ మీట్ అనే గదా అందరం పార్టీ చేసుకుంటున్నాం. మహిమ కొంగు వదలకు" మంగళ నవ్వుతూ అంది.

"నాదేముంది ... ప్రోడక్ట్ అవసరాన్ని బట్టి యాక్టర్స్‌ని వాళ్లే చూసుకుంటారు. రాయడం వరకే నావంతు".

"ఏమో ! రేపు డైరెక్టర్ ఛాన్స్ ఇస్తారేమో ఈ వర్క్ సక్సెస్ అయిందని" ! అంది సీమ.

సీమ అన్నట్టే, మర్నాడు విశాల్ రూముకి పిలిచాడు. "కంగ్రాట్స్ మహిమ! మీరు డైరెక్ట్ చేసిన ప్రోడక్ట్ సక్సెస్ అయింది. డాడీ కూడా మెచ్చుకున్నారు. మీకు డైరెక్షన్ సైడ్ ఇంత పట్టు ఉందని మాకు తెలియలేదు. ఎనీహౌ ఉయ్ ఆర్ ఆల్ హ్యాపీ అండ్ ప్రౌడాఫ్ యూ ! మీకు డైరెక్షన్ సైడ్ ఇంటరెస్ట్ ఉందంటే, డాడీ మిమ్మల్ని విజువల్స్ సెక్షన్‌కి ప్రమోట్ చేయమన్నారు. ఈజిట్ ఓకే విత్

యూ"! విశాల్ మర్యాదగా అడిగాడు. ఒక్కక్షణం మహిమకి ఏం జవాబివ్వాలో తెలియలేదు.

'జాయిన్ అయిన రెండు నెలలకే డైరెక్షన్ వైపు అంటే ... ఇంతకంటే జీతం బాగుంటుంది. తొందరగా పేరు తెచ్చుకునే అవకాశం. క్రియేటివ్ సెక్షన్‌లో పేరు బయటికి తెలియదు. వెనకాల పేపర్ వర్క్ అంతా తమదే అయినా, డైరెక్ట్ చేసినవారికి వచ్చిన పేరు రాదు. ప్రకటనల యాడ్‌లో కూడా తయారుచేసిన వారి పేరు ఉండదు. ఇది తనకు దొరికిన గొప్ప అదృష్టం. కాని, విజువల్స్ అంటే ప్రలోభాలు, అవకాశాలు అందిపుచ్చుకోడానికి, బాస్‌లను ఇంప్రెస్ చేసేందుకు తంటాలుపడే నటీనటులు, డైరెక్టర్లు ... ఈ వాతావరణంలో తను ఇమడగలదా'?

"ఏమిటి ఆలోచిస్తున్నారు ? మీ క్రియేటివిటీని, మీ ఆలోచనని మీరే డైరెక్ట్ చేసుకుని ప్రజెంట్ చేయడం ... ఇటీజ్ ఏన్ గోల్డెన్ ఆపర్చునిటీ ఫర్‌యూ"!

"ఎస్ ! కాని, ఎక్స్‌పీరియన్స్ అంతగా లేదు గదా అని భయపడుతున్నాను" ఏదో ఒక జవాబివ్వాలి గదా అని అంది మహిమ.

"ఐ నో, యూ ఆర్ కాన్ఫిడెంట్ ? ఒకటి రెండుసార్లు చేస్తే అదే అలవాటవుతుంది. మీకు హెల్ప్ చేయడానికి మిగతా స్టాఫ్ ఉంటారు".

"థాంక్స్ సార్ ! మీ నమ్మకాన్ని నిలబెట్టే ప్రయత్నం చేస్తాను. నాకింత ప్రాముఖ్యం ఇచ్చినందుకు ఈ కంపెనీకి నా చేతనైనంత సపోర్ట్ ఇస్తాను".

ఆ రోజు ఆఫీసులో మహిమ అదృష్టానికి ఆనందించినవారూ, తమకన్నా జూనియర్‌కి మంచి పోస్టు వచ్చిందని లోలోన అసూయపడ్డవారూ ఉన్నారు.

ఇంటికి వెడుతూ స్వీట్స్, పకోడీలు ప్యాక్ చేయించి తీసుకెళ్లింది మహిమ. అమ్మాయిలంతా ఆటలు, పాటలతో సందడి చేస్తూ అభినందనలు అందించారు మహిమకి.

✳ ✳ ✳

**(సశేషం)**

## పాట నేర్చుకుందామా/పాడుకుందామా

**చిత్రం: అన్నమయ్య**

**సంగీతం: కీరవాణి**

**రచన: శ్రీ వేటూరి సుందరరామమూర్తి**

**పాడినవారు: యస్.పి.బాలు, సుజాత మోహన్**

తెలుగు పదానికి జన్మదినం
ఇది జానపదానికి జ్ఞానపదం
ఏడు స్వరాలే ఏడుకొండలై
వెలసిన కలియుగ విష్ణుపదం
అన్నమయ్య జననం
ఇది అన్నమయ్య జననం

అరిషడ్వర్గము తెగనరికే హరి ఖడ్గమ్మిది నందకము
బ్రహ్మలోకమున బ్రహ్మభారతి నాదాశీస్సులు పొందినదై
శివలోకమ్మున చిద్విలాసమున ఢమరుధ్వనిలో గమకితమై
దివ్యసభలలో నవ్యలాస్యముల పూబంతుల చేబంతిగ ఎగసి
నీరద మండల నారద తుంబుర మహతీగానపు మహిమలు తెలిసి
శితహిమకందర యతిరాట్సభలో తపఃఫలమ్ముగ తళుకుమని
తల్లితనముకై తల్లడిల్లు ఆ లక్కమాంబ గర్భాలయమ్ములో
ప్రవేశించే ఆ నందకము,
నందనానందకారకము
అన్నమయ్య జననం
ఇది అన్నమయ్య జననం
ఇది అన్నమయ్య జననం

పద్మావతియే పురుడుపోయగా
పద్మాసనుడే ఉసురుపోయగా
విష్ణుతేజమై నాదబీజమై ఆంధ్రసాహితీ అమరకోశమై
అవతరించెను అన్నమయ్య
అసతోమా సద్గమయా
అవతరించెను అన్నమయ్య
అసతోమా సద్గమయా

https://www.youtube.com/watch?v=SbYkkovgTmo

# నల్లచీర

శ్రీమతి విజయ గొల్లపూడి, సిడ్నీ

వసంత అంటే నిజంగా ఆ ఇంటికి మహాలక్ష్మి. ఆమె పట్టిందల్లా బంగారమే.
ఆ ముగ్ధను చూసిన ఎవరికైనా "ఆహా! నాకు ఇలాంటి కూతురు ఉంటే ఎంత బాగుంటుంది" అనే భావన కలగక మానదు.
వసంత ఎక్కడుంటే అక్కడ ఇల్లంతా సందడే సందడి. ఆమె మాటల గలగలలతో ఇంటి వాతావరణం ఆనందమయంగా ఉంటుంది. దీనికంతటికీ కారణం చిన్నతనంలోనే బామ్మ పెంపకంలో తెలుగింటి సంస్కృతి, సంప్రదాయాలు మరోపక్క తాతగారి శిక్షణలో వేదగణితం, షేక్స్పియర్ ఇంగ్లీష్ అభ్యసించి అన్ని విషయాలపై ఒక అవగాహన కలిగి ఉండటం. అటువంటి సద్గుణరాశి వసంత అంటే ఇష్టపడనివారెవరూ ఉండరు. తల్లి కామాక్షి వసంతకు చిన్నప్పటినుంచి రంగురంగుల పట్టు పరికిణీలు, గౌనులు ఎన్నో వెరైటీ దుస్తులు ప్రతి పండుగకి టైలర్ చేత కుట్టించేది. నిజంగా ఆడపిల్ల అంటే నిండుగా వేసుకునే డ్రస్సులు, చేతికి గాజులు, చెవి రింగులు, నుదుటన బొట్టు, జడ వేసుకుని కనిపిస్తే ఆ ఇంటికి ముచ్చటపడి లక్ష్మీదేవి వచ్చేయకుండా ఉంటుందా? వసంత కి తను వేసుకునే వస్త్రాలపై ప్రత్యేక శ్రద్ధ వయస్సుతో పాటు పెరుగుతూ వచ్చింది. యుక్తవయస్సు వచ్చి పెద్దమనిషి అవ్వగానే ఇంట్లో బంధువులు మామయ్య, పిన్ని, పెద్దమ్మ ఇలా అందరినుంచి లంగా, ఓణీలు అందుకుంది. కాలేజీ లో తను సంప్రదాయబద్ధంగా ధరించే అర్ధచీర, లంగా, జాకెట్ లకు ఒక ప్రతినిధి ఈమేనా? అనిపించేది. తరతరాల సాంప్రదాయం ఈమెవల్ల నిలబడుతుంది అనే నమ్మకం కలుగుతుంది కొంతమందికి. ఎందుకంటే వసంతను చూడగానే కాలేజీలో కొంటె కోణంగిలు కూడా ఆరాధనా భావంతో అడ్మైరింగ్ గా చూస్తే ,మిగతా ఆడపిల్లలకు కూడా లంగా ఓణీలు వేసుకోవాలనే కోరిక కలిగేది. కాలేజీ చదువు అవ్వగానే వసంత తనకి ఇష్టమైన ఇంటీరియర్ డెకరేషన్ అండ్ డిజైనింగ్ కోర్స్ లో డిగ్రీ పూర్తి చేసింది. తను ఏ కాన్ఫరెన్స్ లకు హాజరైనా వసంత కట్టు, బొట్టు లను వదులుకోలేదు. అనుకోకుండా ఆమె బంధువుల ఇంట పెళ్ళికి వెళ్ళినపుడు వసంతను చూసి ఏరికోరి వారి ఇంటికి కోడలిని చేసుకుంటామని పెళ్ళి సంబంధం వచ్చింది.
అబ్బాయి మంచి స్ఫురద్రూపి, స్థితిమంతుడు, కెనడాలో పెద్ద ఉద్యోగం. అన్ని వివరాలు తెలుసుకుని
పెద్దలు ఇరువైపులా మాట్లాడుకుని తాంబూలాలు పుచ్చుకున్నారు. ఒక్కగానొక్క కూతురు వసంత పెళ్ళి ఘనంగా చేయాలనుకుని పెళ్ళి సన్నాహాలు ప్రారంభించారు. పెళ్ళి బట్టలు కొనడానికి పెద్దవాళ్ళతో వసంత కూడా వెళ్ళింది. పెళ్ళికూతురు చేసినపుడు ఉప్పాడ పట్టుచీర, పెళ్ళి పీటలమీద కంచి పట్టుచీర, రిసెప్షన్ లో పోచంపల్లి పట్టు సందర్భానికో పట్టుచీర. ఇంకా పెట్టుపోతలకు వచ్చినవాళ్ళకోసం అన్ని వెరైటీలు
చూస్తూ వసంత ఇష్టంగా చీరలు సెలెక్ట్ చేసింది. మధ్యమధ్యలో సేల్స్ మెన్ కొన్ని చీరలు నలుపు రంగు డిజైన్స్ ఉన్నవి చూపించబోతుంటే కామాక్షి ఖచ్చితంగా చెప్పేసింది నలుపు రంగు చీరలు వద్దు అని. వసంతకు కూడా చెప్పింది నలుపు అశుభసూచకం. ఎవరికైనా బట్టలు పెట్టేడపుడు అవతలి వారు బాగుండాలి అని కోరుకుంటూ మంచి రంగు, డిజైన్ చూసి, రవికె గుడ్డ తో పసుపు, కుంకుమ, పండు తాంబూలం ఇవ్వడం మన సంప్రదాయం.నలుపు లేదా తెలుపు రంగు బట్టలు పెట్టకూడదు. రేపు పెళ్ళయి అత్తారింటికి వెళ్ళేదానివి, ఇవన్నీ తెలుసుకోవాలి నువ్వు అని మెల్లిగా కూతురి చెవిలో చెప్పింది కామాక్షి. సమయం, సందర్భం వచ్చినప్పుడల్లా కూతురికి మంచి-చెడు చెప్పడం, మారు మాట్లాడకుండా వసంత విని మనసులో పెట్టుకోవడం వారి మధ్య పెనవేసుకున్న తల్లి-కూతుళ్ళ అనుబంధం అది.
పెళ్ళి కాగానే వసంత భర్త ఆనంద్ తో కెనడా ఇరవై రోజులలో వెళ్ళిపోయి అక్కడ కొత్త వాతావరణంలో ఇమిడిపోయే ప్రయత్నం చేయసాగింది. వీకెండ్ అనగానే పార్టీలు, తెలుగువాళ్ళు ఇళ్ళలో జరిగే పూజలకు వెడుతూ అక్కడ పెద్ద, చిన్న వయసులో ఉన్న ఆడవాళ్ళందరికీ ఆప్తురాలైపోయింది. వసంత కు ఇంటిమీద బెంగ లేకుండా ఏడాది కాలం గడిచిపోయింది. మధ్యలో

ఇండియా వెళ్ళినపుడు కొత్తచీరలు కొని తెచ్చుకుంది. ప్రత్యేకంగా వాళ్ళ గృహప్రవేశానికి అందరికీ చీరలు పెట్టాలని తన స్నేహితులు, ఆంటీలను ఊహించుకుంటూ ఎవరికి ఏ రంగు నప్పుతుందో చూసి తీసుకుంది. గృహప్రవేశానికి వచ్చిన వాళ్ళంతా చాలా బాగా చేసారు అని వసంతను, ఆనంద్ ని ప్రశంసలతో మెచ్చుకున్నారు. వచ్చిన వారు కొంతమంది బట్టలు పెడితే, కొందరు వేరే కానుకలు, ఇంకా కొందరు గిఫ్ట్ ఓచర్స్ ఇచ్చారు. తను ఎంతగానో అభిమానించే కామేశ్వరి ఆంటీ బొట్టు పెట్టి "ఈ చీర కట్టుకోమ్మా. నీకు చాలా బాగా నప్పుతుంది" అని ఇస్తే నవ్వుతూ తీసుకుంది. వసంతకు ఎవరు ఏ కానుక ఇచ్చినా చిన్నప్పటినుంచి తనని ఆశీర్వదించి ఇచ్చారు అని అవి ఎవరికీ ఇవ్వకుండా తనే వాడుకునేది. హడావిడి అయ్యాక మరుసటి రోజు వసంత, ఆనంద్ వారికి వచ్చిన గిఫ్ట్ ప్యాక్స్ తీసి చూడసాగారు. తనకి ఇష్టమైన ఆంటీ గురించి భర్తతో మాట్లాడుతూ ఇలా అంది.

'కామేశ్వరి ఆంటీకి నేనంటే చాలా అభిమానం. నన్ను ఆశీర్వదిస్తూ ఈ రంగు నీకు నప్పుతుంది. తప్పకుండా కట్టుకోమ్మా అన్నారు'.

"పిచ్చి వసంతా! నువ్వు మరీ అంత అమాయకంగా ఉంటే ఎలా? వచ్చిన గిఫ్ట్ లలో కొన్ని రీసైకిల్ అయ్యి రొటేట్ అవుతూ ఉంటాయి. ముఖ్యంగా ఈ పింగాణి పాత్రలు ప్యాక్ లు, కొన్ని చీరలు లేదా జాకెట్ పీస్ లు ఒక ఇంటినుంచి మరొకరికీ తిరుగుతూ ఉంటాయి. సిన్సియర్ గా కొద్దిమంది మాత్రమే ఉంటారు అకేషన్ కు తగ్గ కానుక కొని ఇవ్వాలి అని. "

"సరే ఊహాగానాలు ఎందుకు. నన్ను ఆశీర్వదించి ఇచ్చిన చీర ఏదైనా ఆనందంగా కట్టుకుంటాను, ధరతో నాకు పని లేదు" కవర్ ఆతృతగా తీసి చూసింది. నల్ల డోరియా చారలు చీర అంతా. ఒక్కసారిగా వసంత మొహం ముడుచుకుపోయింది. భర్తతో ఏమీ అనకుండా కుర్చీలో ఆలోచిస్తూ ఉండిపోయింది. "నేను మంచి మనస్సుతో ముత్తయిదువులు అని అందరికీ ఖరీదైన సిల్క్ చీరలు ఇస్తే, ఏమిటి సాంప్రదాయాలు తెల్సిన ఆంటీ శుభకార్యానికి నాకు నల్లచీర పెట్టారు. ఎపుడో ఎకడో చదివిన గుర్తు, వాళ్ళ కష్టాలు తీరడానికి నలుపుతో వేరొకరికి ఇలా అంటగట్టడం ఎంత తప్పు. ఒక్కోసారి దిష్టి తీసి నిమ్మకాయలు రోడ్డుకి అడ్డంగా పడేస్తారు. అభం,శుభం తెలియని చిన్నపిల్లలు తొక్కితే మంత్రించిన వాటినుంచి ఏదో ఆపద వాటిల్లదా? వాళ్ళ అమ్మాయి పెళ్ళి, పెటాకులు లేకుండా ఆవిడ బాధ పడుతోంది అని తనతో చనువుగా ఉండే మాలతి చెప్పింది."

"ఇపుడు దేముడిముందు బొట్టు పెట్టి నాకు ఇచ్చిన చీర నేను ఏం చేయాలి?"

గృహప్రవేశం చేసుకున్న ఆనందం తేలిపోయినట్లుగా అనిపించింది వసంతకు. చీరను పక్కన పెట్టేసి ధ్యాస మరల్చుకోవడానికి ప్రయత్నిస్తూ తనకు ఇష్టమైన చిట్టిబాబు వీణ సిడి పెట్టుకుని ఇల్లు శుభ్రం చేసుకుంది. భర్తతో ఈ విషయం గురించి పెద్దగా చర్చించలేదు. తిరిగి నిద్రకు ఉపక్రమిస్తూ "ఆ చీర ఏం చేయాలి. తను మళ్ళీ ఎవరికైనా రొటేషన్ లో పెట్టేయాలా? ఇండియా వెళ్ళినపుడు పనిమనిషి రత్తాలు కి ఇచ్చేయాలా. ఎలాగూ పండుగకి కొత్త చీర పెట్టాలి గా?"

"ఛ ఏమిటి, ఇన్నేళ్ళ నా సంస్కారం నాకు నేర్పినది ఇదా? ఈ పిచ్చి ఆలోచన నాకెందుకు వచ్చింది. పోనీ నేనే కట్టుకుంటేనో, లేదు అసలు ఇంట్లో చిన్నప్పటినుంఛి నలుపు రంగు బట్టలు కట్టలేదు." చీర ను అలమారలో ఒక మూల ఉంచేసింది.

ఒక రోజు అనుకోకుండా కామేశ్వరి ఆంటీ ఇంటినుంచి ఫోన్. కాని ఫోన్ లో ఆంటీ కాదు, వాళ్ళ అమ్మాయి ఏడుస్తూ "వసంతా! అమ్మ కి నిన్న వస్తుంటే కారు ఆక్సిడెంట్ అయి అక్కడికక్కడే ప్రాణాలు వదిలింది. ఈ శనివారం ఫ్యునరల్ అని వివరాలు చెప్తోంది."

ఒక్కసారిగా వసంత మెదడు మొద్దుబారిపోయింది. శనివారం నాడు అప్రయత్నంగా అలమారలో పెట్టిన నల్ల చీర కట్టుకుని చివరిసారిగా కామేశ్వరి ఆంటీకి వీడ్కోలు చెబుతూ అనుకుంది "ఆంటీ మీరు పెట్టిన చీర కట్టుకున్నాను అని దుఖిస్తూ……"

❖❖❖❖❖

**INDAUS Celebrating 15 years of excellence**

We Provide Services Related To:

- General Skilled Migration Visas
- Family Visas
- Employer Based - Skilled Visas
- Long Term Business Visas
- Visitor Visas
- Student Services and Visas
- MRT - Migration Review Tribunal

# INDAUS IMMIGRATION

Home to all your migration needs...

**You enroll for professional year through us and we do 485 Visa for FREE**

**Good Scholarships & discounts for professional year program**

**Want to Know More Call Sree on 0416 799 306**

## What we do for Students

**Student Visa Extensions**

**University & Course Change**

**Temporary Visas ( Post Study Work)**

***Sydney (Branch Office)***

Strathfield Plaza
Suite 7, Level 7, 11 The Boulevard
Strathfield NSW - 2135

***Melbourne (HQ)***


Suite 14, Level 11
401 Docklands Drive
Docklands VIC 3008

***Hyderabad, India***

Office
F.No. 303, Star G.B.R P.R.K. Enclave,
Dharam Karam Road, Ameerpet,
Hyderabad 500016 INDIA

Phone: +91 72070 44933

www.indausimmigration.com **Call 1300 699 306** info@indausimmigration.com





SYDNEY TELUGU ASSOCIATION



# బాలవాహిని

డా॥ మీగడ రామలింగస్వామి ——— కళాదిత్యులు

## 37. నందమూరి తారక రామారావు



*నట సార్వభౌమునిగా*
*విశ్వమంత ఖ్యాతినిగాంచి*
*ఏ పాత్రను ధరించినా,*
*రాజకీయ రంగమైన*
*నందమూరి! మీకు మీరె సాటి!*
*అభివందన చందనం!*

★ జననం :- 1923 మే 28, నిమ్మకూరు, ఆంధ్రప్రదేశ్.
★ అతి సాధారణ కుటుంబం.
★ పౌరాణిక, జానపద, సాంఘికాల్లో 300 సినిమాలలో నటించిన మహానటులు.
★ 'విశ్వ విఖ్యాత నట సార్వభౌమ' అనేది వారి బిరుదు.
★ సామాన్య రైతు కుటుంబంలో పుట్టి, అసాధారణ ప్రజ్ఞా ధురంధరుడిగా గుర్తింపు.
★ 1982 తెలుగుదేశం పార్టీ స్థాపించి 9 మాసాల్లో సి.ఎం. కాగలిగిన మహావ్యక్తి, శక్తి.
★ ప్రజాహిత కార్యక్రమాల రూప కల్పనా ప్రతిభాశాలి.
★ చాలా సంస్కరణలు చేశారు. (2 రూపాయలకు కేజీ బియ్యం నుండీ...)
★ స్త్రీలకు ఆస్తిలో వాటా ఇవ్వాలని వీరే చట్టం తెచ్చారు.
★ తెలుగు భాషా దీప్తితో, స్ఫురద్మూర్తి ఎన్.టి.ఆర్.
★ సినిమాలోనూ, రాజకీయ రంగంలోను చరిత్ర సృష్టించిన ధీశాలి.
★ గంభీర వదో విలాస ధురీణుడు, పేదల పాలిట మధుర సుస్మిత హృదయుడు.
★ నటరత్న బిరుదు.
★ పద్మశ్రీ 1968 లో పద్మశ్రీ.
★ 1949 లో మనదేశం, 1950 లో పల్లెటూరి పిల్ల, 1951లో పాతాళభైరవి, 1957 లో మాయాబజార్ వీరి తొలి దశ సినిమాలు.
★ నిర్యాణం :- 1996 జనవరి 18, హైదరాబాద్.

 సూక్తి :- మాతృభాషను కొలుచుటే మనకు శక్తి!


Swagath
Biryani House
(02) 8810 6690
http://www.swagath.com.au
46 Station Street
Wentworthville
NSW 2145

❖❖❖❖❖


Venkat Kantipudi, B.Com, MPA, FIPA, FTIA
HOME LOANS
INVESTMENT & SMSF LOANS
TAX RETURNS & ACCOUNTING
Mortagage Broker & Tax Agent
Suite 11/55 Phillip St, Parramatta, NSW
Phone: 02 9633 2536 Mob: 0421 374 365
Email: venkat@associatedaccounting.com.au

❖❖❖❖❖

# మన'సు' కవి ఆత్రేయ శతజయంతి

ఆచార్య ఆత్రేయ గా సినీరంగ ప్రవేశం చేసిన కిళాంబి వెంకట నరసింహాచార్యులు (1921 - 1989) తెలుగులో సుప్రసిద్ధ నాటక, సినిమా పాటల, మాటల రచయిత, నిర్మాత మరియు దర్శకులు. 1921 మే 7 న శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని సూళ్ళూరుపేట మండలంలో గల మంగళంపాడు గ్రామంలో జన్మించాడు. తండ్రి కృష్ణమాచార్యులు. తల్లి సీతమ్మ. చిన్నప్పటినుండి నాటకంలోని పద్యాలను రాగయుక్తంగా చదివేవారు. సమాజంలో మధ్య తరగతి కుటుంబ సమస్యలను తీసుకుని మనోహరమైన నాటకాలుగా మలిచారు. వీరి 'ప్రవర్తన', 'ఎన్.జి.వో' నాటకాలు ఆంధ్ర నాటక కళా పరిషత్ అవార్డులను గెలుచుకున్నారు. విశేషంగా రాష్ట్రవ్యాప్తంగా వందల సంఖ్యలో ప్రదర్శనలు జరిగాయి. అలాగే 'కప్పలు' బాగా ప్రాచుర్యమ్ పొందిన నాటకం. రాయలసీమ క్షామ పరిస్థితులను వివరించే 'మాయ' నాటకం, స్వాతంత్ర్యానంతరం దేశంలో చెలరేగిన హిందూ ముస్లిం హింసాకండను 'ఈనాడు' అనే మూడంకాల నాటకం మరియు విశ్వశాంతిని కాంక్షించే 'విశ్వశాంతి' నాటకాన్ని రచించారు. విశ్వశాంతి నాటకానికి కూడా రాష్ట్ర స్థాయి బహుమతి లభించింది. 'సామ్రాట్ అశోక','గౌతమ బుద్ధ' మరియు 'భయం' నాటకాలు కూడా వ్రాసారు. ఆత్రేయ పలు చలన చిత్రాలకు సంభాషణలు, పాటలు రాశారు. వీరి పాటలలో ఎక్కువగా మనసుకు సంబందించిన ప్రస్తావన ఉండటం వలన ఆయన మనసు కవి, మన సుకవి అయ్యారు. దీక్ష (1950) చిత్రానికి తొలిసారి గీత రచన, అదే సంవత్సరంలో విడుదలైన సంసారం చిత్రానికి తొలిసారి కథా రచన చేసారు. వాగ్దానం (1961) చిత్రాన్ని నిర్మించి, దర్శకత్వం కూడా చేసాడు. రచనలు చేయడానికి చాలా సమయం తీసుకునేవారు ఆత్రేయ. నిర్మాతలను తిప్పుకునేవారు. రాయక నిర్మాతలనూ రాసి ప్రేక్షకులనూ ఏడిపిస్తాడని ఆయనపై ఓ ఛలోక్తి. కానీ ఆత్రేయ ఏమనే వారంటే రాస్తూ నేనెంత ఏడుస్తానో ఎందరికి తెలుసు అనేవారు. ఆచార్య ఆత్రేయశతజయంతి సందర్భంగా తెలుగు వాహిని నీరాజనాలు సమర్పిస్తోంది.



ఆత్రేయ చమత్కారాలు :

* నేను కొన్ని మంచి సినీ గేయాలు రాశాను. కొన్ని మనీ గేయాలు రాశాను.

* నిర్మాత గురించి " వాళ్ళ సినిమా పూర్తయిందట. అమ్మ లేదట. అందుకే వాళ్ళను నిర్
మాత అన్నారు.

* మీరు పాటలెలా రాస్తారని అడిగితే ఆత్రేయ గారి సమాధానం " నేనసలు పాటలుగానీ,
మాటలుగానీ రాయను.................
రాయిస్తాను " అన్నారు. ఆయనకు డిక్టేట్ చెయ్యడం అలవాటు.

* ఒకసారి చక్రవర్తి గారి సంగీత దర్శకత్వంలో ఆత్రేయ గారు రాస్తున్న పాటకు పల్లవి పూర్తయింది.
" అను పల్లవి చెప్పండి " అన్నారు చక్రవర్తి
" ముందు నువ్వు పల్లవి ' అను ' - నేను అనుపల్లవి అంటాను " అన్నారు ఆత్రేయ
అదికూడా పూర్తయింది. " ఇక చరణాలు " అన్నారు చక్రవర్తి
" అదే ! ఎవరి చరణాలు పట్టుకోవాలా అని ఆలోచిస్తున్నాను " అన్నారట ఆత్రేయ.

....... ఇవీ ఆత్రేయగారి గురించిన కొన్ని కమ్మని జ్ఞాపకాలు .


Apex
Dental Centre
Gentle, caring, quality dentistry
FREE Initial Consultation*
✓ General & preventative care
✓ Complete family care
✓ Cosmetic dentistry
✓ Gum disease and bad breath
✓ Crowns & Bridges
✓ Implants
✓ Full and partial dentures
* For non health fund members and no gap for health fund members.
We have Hindi, Telugu, Kannada, Marathi, Gujrati speaking dentists
FOUR CONVENIENT LOCATIONS
BAULKHAM HILLS
Suite 110, 10 Century Cct
Tel: 8850 4525
LIVERPOOL
Suite 4,61 Moore St
Tel: 9602 7815
QUAKERS HILL
206 Farnham Rd
Tel: 9626 5553
WENTWORTHVILLE
31/15-17 Lane St
Tel: 98964949
CALL TODAY FOR AN APPOINTMENT 1300 APEX DENTAL
www.apexdentalcentre.com.au